సాక్షి 24|7
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 31-8-2017


ఐటీడీఏ ప్రాంగణంలోని డీటీడీఓ కార్యాలయం

అంతా అక్రమమే..!

- గిరిజన సంక్షేమ శాఖలో పాలన అస్తవ్యస్తం
- అడ్డగోలు డిప్యూటేషన్‌లతో అవినీతిమయం
- కార్యాలయంలో 'అదృశ్య శక్తి' ఆగడాలు
- గుండాల వార్డెన్ డిప్యూటేషన్‌పై ఇల్లెందు ఎమ్మెల్యే ఫైర్
- అధికారుల తీరుపై ఉపాధ్యాయ సంఘాల ఆగ్రహం

భద్రాచలం: గిరిజన సంక్షేమ విద్యాశాఖ పాలన అంతా అస్తవ్యస్తంగా ఉంది. ఐటీడీఏ కేంద్రంగా ఉన్న జిల్లా గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో కొందరు అధికారులు, ఉద్యోగుల వ్యవహారశైలి ఆ శాఖకు మచ్చ తెస్తోంది. ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదేశాలతో డీటీడీఓ రామ్మూర్తి ప్రత్యేక దృష్టి సారిస్తూ, తరచూ క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నప్పటికీ, కార్యాలయంలోని ఓ అధికారి నిర్వాకం ఆయనకు పాలనా పరంగా తలనొప్పులు తెచ్చిపెడుతోంది. ఇటీవల జరిగిన డిప్యూటేషన్‌ల వ్యవహారంపై అసంతృప్తితో ఉన్న ఉపాధ్యాయ సంఘాలు ఏకంగా ధర్నాకు సైతం సిద్ధం కావడం ఇక్కడి పరిస్థితికి అద్దం పడుతోంది. జిల్లా విభజన, గతంలో డీడీగా పనిచేసిన అబ్రహం ఉద్యోగ విరమణ, అనంతరం కొంతకాలం ఖమ్మం డీడీ సైదా మాలోతు ఇన్‌చార్జిగా వ్యవహరించిన తర్వాత.. ప్రస్తుతం పూర్తిస్థాయి జిల్లా గిరిజనాభివృద్ధి అధికారిగా రామ్మూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఇలా ఈ ఏడాది కాలంలో జరిగిన పరిణామాలు ఇక్కడి ఓ అధికారికి కాసుల వర్షం కురిపించిందనే విమర్శలు ఉన్నాయి. సంబంధిత ఫైళ్లపై డీటీడీఓలు అవగాహనకు వచ్చే లోపే వారి మార్పు అనివార్యం కావడంతో తాజా సమస్యలు ఉత్పన్నమయ్యాయని ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయి. దేవుడు వరమిచ్చినా, పూజారి కరుణించని చందంగా, డీటీడీఓ కార్యాలయంలోని ఓ అధికారి వ్యవహరిస్తున్నారని ఆగ్రహంతో రగిలిపోతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు,

మిగతా 2వ పేజీలో ▶


బీటలు వారిన కట్ట

చెరువు ఆయకట్టు పరిధి : 2300 ఎకరాలు
అదనంగా పెంచనున్నది : 750 ఎకరాలు
మరమ్మతులకు మంజూరైన నిధులు : రూ.24.45 కోట్లు
నీటి సామర్థ్య లక్ష్యం : 475 మిలియన్ ఘనపుటడుగులు

కట్టకు ముప్పు

- నాసిరకంగా సింగభూపాలెం చెరువు పనులు
- భారీ వర్షం పడితే కట్ట తెగే ప్రమాదం
- ఇప్పటికే బీటలు వారి.. మట్టి కొట్టుకుపోయిన వైనం
- ఆయకట్టు రైతుల ఆందోళన

...వివరాలు 2లో

జిల్లాలోని పెద్ద చెరువుల్లో కీలకమైనది సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువు. దీని పరిధిలో గతంలో 2300 ఎకరాల ఆయకట్టు ఉండగా.. మరో 750 ఎకరాలు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు చెరువు మరమ్మతు చేసేందుకు రూ.24.45 కోట్లు కేటాయించింది. అయితే చెరువు పనుల్లో నాణ్యత పాటించడం లేదని రైతులు అంటున్నారు. ఇలా నిర్మిస్తే కట్ట ఎప్పుడు తెగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. –సాక్షి, కొత్తగూడెం

కాంట్రాక్ట్ కార్మికులకు మరో అవకాశం

- రెండో జాబితా విడుదల చేసిన యాజమాన్యం
- రాష్ట్ర వ్యాప్తంగా 788 మంది, కేటీపీఎస్‌లో 367 మంది 'విలీనం'
- హర్షం వ్యక్తం చేస్తున్న కార్మికులు, కార్మిక సంఘాలు

–పాల్వంచ

16లో



8లో మినీ FOCUS

కట్టకు ముప్పు..

సాక్షి, కొత్తగూడెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ పథకం కింద చేపట్టిన సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువు పనులు నాసిరకంగా సాగుతున్నాయి. గతంలో 2,300 ఎకరాల ఆయకట్టు ఉన్న ఈ చెరువు కింద మరో 750 ఎకరాలు పెంచాలని నిర్ణయించిన ప్రభుత్వం.. చెరువు మరమ్మతుకు విడతల వారీగా రూ.24.45 కోట్లు కేటాయించింది. మొదటి విడత పనుల కోసం రూ.9.18 కోట్లు, రెండో విడతలో రూ.15.27 కోట్లు మంజూరు చేసింది. ఈ చెరువు నీటి సామర్థ్యం 345 మిలియన్ ఘనపుటడుగులు కాగా, మరో 130 మిలియన్ ఘనపుటడుగుల సామర్థ్యం పెంచాలనేది ప్రధాన లక్ష్యం. దీంతో అనుకున్న విధంగా ఆయకట్టు పెంచేందుకు ప్రణాళికలు తయారుచేశారు. అలాగే గత ఏడాది 3.30 లక్షల చేప పిల్లలను పెంచగా, ఈ సంవత్సరం 5 లక్షలు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించారు.



కట్టకు సక్రమంగా ఏర్పాటు చేయని రాళ్లు

పనుల్లో కొరవడిన నాణ్యత..

2016లో ప్రారంభమైన ఈ చెరువు పనులు 2018 జూలై నాటికి పూర్తి చేయాల్సి ఉంది. కేటాయించిన నిధులతో చెరువు పూడికతీత, కుడి, ఎడమ కాలువల మరమ్మతు పనులు చేపట్టాల్సి ఉంది. చెరువు కట్ట వెడల్పును 2 మీటర్ల నుంచి 5 మీటర్లకు పెంచడం, ఎత్తు 11 మీటర్లకు పెంచాల్సి ఉంది. అదేవిధంగా 8 కిలోమీటర్ల కుడికాలువ పూడిక తీసి, 1100 మీటర్ల గైడ్‌వాల్‌ను, 8.3 కిలోమీటర్ల ఎడమ కాలువను పూడిక తీసి 1500 మీటర్ల గైడ్‌వాల్ నిర్మించాల్సి ఉంది. కాలువల మరమ్మతులు, పూడిక తీత ద్వారా కొత్త అంజనాపురం, పాత అంజనాపురం, వేపలగడ్డ, గొల్లగూడెం తదితర గ్రామాలకు చెందిన 750 ఎకరాల భూములకు అదనంగా సాగునీరు అందే అవకాశం ఉంది. అయితే చెరువు కట్ట, గైడ్‌వాల్ పనులు నాసిరకంగా చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కాల్వల పనుల్లో నాణ్యత లేకపోవడంతో అవి ఇప్పటికే బీటలు వారాయి. ఇక చెరువు కట్ట పనుల్లో ఏమాత్రం నాణ్యత లేకపోవడంతో పనులు పూర్తి కాకముందే బీటలు వారి, మట్టి కుంగిపోతోంది. కట్ట గైడ్‌వాల్ పనులు సైతం నాణ్యత లేకుండా చేస్తుండడంతో గట్టి వర్షం వచ్చి చెరువు నిండితే కట్ట తెగే ప్రమాదం ఉందని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. గైడ్‌వాల్ కట్టకు వాడిన రాళ్లు సైతం సక్రమంగా ఏర్పాటు చేయలేదని రైతులు అంటున్నారు. ఇప్పటికే కట్ట ఒకచోట కుంగింది. అది తెగితే పెద్ద ప్రమాదం ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఇరిగేషన్ డీఈ తిరుపతిని 'సాక్షి' వివరణ కోరగా ప్రస్తుతం చేపడుతున్న పనులు నాణ్యంగానే ఉన్నాయని చెప్పారు. గురువారం మరోసారి పనులను పరిశీలిస్తామన్నారు.

అంతా అక్రమమే..!

▶మొదటి పేజీ తరువాయి

ఇదే విషయాన్ని డీటీడీఓ రామ్మూర్తి దృష్టికి తీసుకెళ్లారు.

అడ్డగోలుగా డిప్యూటేషన్‌లు...

ఆశ్రమ పాఠశాలల్లో అవసరమైన చోట్ల ఉపాధ్యాయులను ప్రతీ ఏటా డిప్యూటేషన్‌పై సర్దుబాటు చేస్తుంటారు. ఇవన్నీ విద్యా సంవత్సరం చివరలో రద్దవుతాయి. ఈ క్రమంలో గత మార్చి 31న ఆర్ నంబర్ ఏ1/డీడీ(డబ్ల్యూ)/841/2015 పేరిట ఐటీడీఏ ఇన్‌చార్జి పీఓ రాజీవ్ గాంధీ హన్మంతు ఉత్తర్వులు ఇచ్చారు. దాని ప్రకారం ఆశ్రమాలు, కన్వర్టెడ్ పాఠశాలల్లో అన్ని రకాల డిప్యూటేషన్‌లు రద్దు చేశారు. కానీ ఇక్కడి అధికారులు జిల్లా విభజన సాకుతో కొంత మంది డిప్యూటేషన్‌లను కొనసాగించారు. గేట్ కారేపల్లి ఆశ్రమ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులో పనిచేయాల్సిన బి.జ్యోతి(ఫిజికల్ డైరక్టర్) ఖమ్మంలోని ముస్తాఫానగర్‌లో గల కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో పీడీగా డిప్యూటేషన్‌పై పనిచేస్తున్నారు. మూలపోచారం ఫిజికల్ డైరక్టర్ వి.ప్రసాద్ ఖమ్మం 'ఎ' ఆశ్రమ పాఠశాలలో, ఇదే పాఠశాలలోని పీఈటీ శంకర్‌రావును ఖమ్మం 'బి' ఆశ్రమ పాఠశాలలో, ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం హోదా గల ఎ.రాములును గుండాల మండలం ఎల్లాపురం నుంచి తీసుకెళ్లి ఖమ్మంలో గల పీఎంహెచ్, ఎస్ఎంహెచ్‌లకు వార్డెన్‌గా డిప్యూటేషన్‌పై నియమించారు. అయితే వీరంతా గత విద్యా సంవత్సరం చివరలో తమ మాతృ స్థానానికి చేరాల్సి ఉండగా, ఇప్పటికీ అదే చోట పనిచేస్తున్నట్లు సమాచారం. వీటిపై నిరసనలు వ్యక్తమవుతుండగా, ఇటీవల ఎల్చిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాలలోని ఉపాధ్యాయులను వేరే చోటకు డిప్యూటేషన్‌పై నియమించటంతో ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్త చేస్తూ ధర్నాకు నోటీసు సైతం ఇచ్చారు.

నిబంధనలకు నీళ్లు..

ప్రస్తుతం డిప్యూటేషన్‌లపై నిషేధం కొనసాగుతోంది. ఏదైనా అత్యవసరమైతేనే తప్ప ఎలాంటి డిప్యూటేషన్‌లకు వీల్లేదని నిబంధనలు చెబుతున్నాయి. కానీ గుండాలలో వసతి గృహ వార్డెన్‌గా పనిచేస్తున్న కబీర్‌దాస్‌ను అక్కడ విద్యార్థులు లేరనే సాకుతో ఇటీవల టేకులపల్లి పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌కు డిప్యూటేషన్‌పై పంపించారు. నిబంధనలను తుంగలో తొక్కి సదరు ఉద్యోగికి డిప్యూటేషన్ వేయటం తీవ్ర చర్చనీయాంశంగా మారిం ది. దీనికి సంబంధించిన ఫైల్ ఏ ఆటంకం లేకుండా ముందుకు సాగినందుకు డీటీడీఓ కార్యాలయంలోని ఓ అధికారికి బాగానే ముట్టజెప్పినట్లు తెలుస్తోంది. దీనిపై ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఐటీడీఏ గిరిజన సంక్షేమ విద్యాశాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు. పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తే, దీని వెనుక చక్రం తిప్పిన అధికారి ఎవరనేది తేటతెల్లమవుతుం దని ఉపాధ్యాయ సంఘాలు బాహాటంగానే అంటున్నాయి.

పైసలిస్తేనే ఫైలు కదిలేది...

ఆశ్రమాలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు, పాలు, గుడ్ల సరఫరాకు ఐటీడీఏ ద్వారా టెండర్లను నిర్వహించి కాంట్రాక్టర్‌కు అప్పగిస్తారు. వారు సరఫరా చేసిన వస్తువులకు ప్రతీ నెల బిల్లులు చెల్లిస్తారు. కానీ ప్రస్తుతం డీటీడీఓ కార్యాలయంలో కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లుల చెల్లించకుండా సంబంధిత సెక్షన్ల ఉద్యోగులు ఇబ్బంది పెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అవసరమైన బడ్జెట్ అందుబాటులో ఉన్నప్పటికీ, వారికి కమీషన్ ఇవ్వకుంటే ఫైల్ ముందుకెళ్లడం లేదని తెలుస్తోంది. ప్రస్తుతం ఆశ్రమాలకు టెట్రా పాలు సరఫరా చేస్తుండగా, సదరు కాంట్రాక్టర్‌కు ఇప్పటివరకు ఒక్క బిల్లు కూడా ఇవ్వలేదు. జూలై 3న కాంట్రాక్టర్‌కు అగ్రిమెంట్ ఇవ్వగా ఆగస్టు మొదటి వారంలో తనకు రావాల్సిన మొత్తానికి బిల్లులు అందజేశారు. అయినా నేటికీ డబ్బు చెల్లించలేదు. దీంతో ఆ కాంట్రాక్టర్ డీటీడీవో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. కోడి గుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్లకైతే ఇక్కడి అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. ఇల్లెందు ఏరియాలో కోడి గుడ్లు సరఫరా చేసిన ఓ కాంట్రాక్టర్‌కు రూ.4.43 లక్షల డీడీ సిద్ధమైనప్పటికీ, సంబంధిత సెక్షన్ ఉద్యోగి తన వద్దనే ఉంచుకోవటంతో అది కాస్తా గడువు మీరిపోయినట్లు తెలిసింది. దీనిపై సదరు కాం ట్రాక్టర్ ఉన్నతాధికారులకు మొర పెట్టుకున్నారు. కా ర్యాలయంలోని మామూళ్ల మత్తును గమనించిన మరో కాంట్రాక్టర్ ప్రస్తుత ఏడాదితోపాటు, గతేడాదికి సంబంధించిన బిల్లులు కూడా అందజేయకుండా తన వద్దనే ఉంచుకున్నారు. ఇటువంటి వ్యవహారాలపై డీడీటీఓ రామ్మూర్తి తీవ్రంగానే పరిగణిస్తూ, సంబంధిత సెక్షన్ ఉద్యోగులను మందలిస్తున్నప్పటికీ, లొసుగులకు ముసుగులేసే అధికారి అండదండలతో కొంతమంది ఉద్యోగులు పేట్రేగిపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

గాడిలో పెడతా

హాస్టళ్ల నిర్వహణకు ఆటంకం లేకుండా ఉండేందుకే అవసరమైన చోట డిప్యూటేషన్‌లు వేస్తున్నాం. ఇందులో ఎటువంటి అవకతవకలకు తావులేదు. కార్యాలయంలోని వ్యవహారంపై ఉపాధ్యాయ సంఘాలు, కాంట్రాక్టర్‌లు తన దృష్టికి తీసుకొచ్చారు. కొంత లోపమైతే ఉంది. దీనిని త్వరలోనే సరిదిద్దుతా. దీన్ని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు దృష్టికి కూడా తీసుకెళ్లాం. కలెక్టర్ ఆదేశాలతో ఆశ్రమాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.

– సీహెచ్ రామ్మూర్తి,
జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి

ఆర్టీసీ బస్సు ఢీ : ఇద్దరి మృతి



ప్రమాద స్థలంలో మృతదేహాలు

చర్ల(భద్రాచలం):

ఎదిర గుట్టలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. జయశంకర్ జిల్లా వెంకటాపురం మండలం సూరవీడు గ్రామానికి చెందిన కొట్టెం శివ (26), బుధవారం ఉదయం తన ద్విచక్ర వాహనంపై చర్లలోని బ్యాంకుకు వచ్చాడు. పని పూర్తయిన తరువాత మధ్యాహ్నం వేళ తిరుగు ప్రయాణమయ్యాడు. చర్లలోని గాంధీ సెంటర్‌లో అతడికి తన గ్రామానికే చెందిన ముక్కెర లక్ష్మణరావు(46) కనిపించాడు. అనారోగ్యంతో బాధపడుతున్న అతడు ఆస్పత్రిలో వైద్యం చేయించుకుని, ఇంటికి వెళ్లేందుకని బస్సు కోసం ఎదురుచూస్తున్నాడు. కొట్టెం శివ కనిపించడంతో అతడి వాహనం ఎక్కాడు. అక్కడి నుంచి వారు సూరవీడు బయల్దేరారు. మార్గమధ్యలోగల ఎదిర గుట్టల్లోని సమ్మక్క సారలమ్మ దేవాలయం దాటిన తరువాత ఉన్న మండల సరిహద్దు మలుపు వద్దకు చేరుకున్నారు. అక్కడ, వెంకటాపురం నుంచి భద్రాచలం వెళ్తున్న ఆర్టీసీ అద్దె బస్సు (ఆరెంజ్ ఫాస్ట్ సర్వీస్) ఆ ద్విచక్ర వాహనాన్ని ఢీకొని, సుమారు 15 మీటర్ల దూరం నెట్టుకెళ్లింది. తీవ్ర గాయాలతో కొట్టెం శివ, ముక్కెర లక్ష్మణరావు అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాద విషయం తెలుసుకున్న సూరవీడు, ఎదిర, సుబ్బంపేట గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. మృతుల కుటుంబీకులు, బంధువుల రోదనలతో ఆ ప్రాంతం విషాదమయమైంది. ప్రమాద స్థలాన్ని చర్ల ఎస్సై తాళ్లపల్లి సత్యనారాయణ పరిశీలించారు. కేసు నమోదు చేసి మృతదేహాలను పంచనామా కోసం చర్లకు తరలించారు. కొట్టెం శివకు భార్య, కుమారుడు ఉన్నారు. ముక్కెర లక్ష్మణరావుకు భార్య ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

కూలిన గోడ.. కూలీకి గాయాలు

టేకులపల్లి(ఇల్లెందు): గోడ కూలిన ప్రమాదంలో కూలీకి తీవ్ర గాయాలయ్యాయి. బేతంపూడి గ్రామానికి చెందిన పేరం వెంకన్న బుధవారం టేకులపల్లిలోని జీసీసీ డిపో వద్ద నిర్మాణ పనికి కూలీగా వచ్చాడు. మధ్యాహ్న భోజనం చేసేందుకు నిర్మాణం జరుగుతున్న షాపు వెనక్కి వెళ్లాడు. చేతులు కడుక్కుంటుండగా, నిర్మాణంలోగల షాపు గోడ కూలి వెంకన్నపై పడింది. అక్కడున్న కాలువలో పడిపోయాడు. ఆయన పై మట్టి, ఇటుకలు పడ్డాయి. స్థానికులు వెంటనే అతడిని బయటకు తీసేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు.
ఏఎస్‌ఐ అజీజ్ తన సిబ్బందితో వచ్చారు. జేసీబీ తెప్పించారు, చుట్టు పక్కల మట్టిని, రాళ్ళను తొలగించారు. వెంకన్నను బయటకు తీశారు. రక్తపు మరకలతో స్పృహ కోల్పోయిన అతడికి వెంటనే ప్రథమ చికిత్స చేయించి, కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం తరలించారు.



అలా పడిపోయాడు, ఇలా బయటకు తీశారు

కూటి కోసం.. కూలి కోసం..

మహారాష్ట్ర వెళ్లాడు.. శవమై వచ్చాడు

కూటి కోసం.. కూలి కోసం..

కన్నవాళ్లకు చెప్పకుండా..

అంత దూరం వెళ్లాడు..

అనంత లోకాలకు చేరాడు.

ములకలపల్లి(అశ్వారావుపేట): అతడి పేరు సతీష్(25), ములకలపల్లిలోని చర్చి ఏరియాకు చెందిన నిరుపేద దినసరి కూలీల దంపతులైన సంఘం జానకమ్మ, పాపారావు కుమారుడు. తల్లిదండ్రులతోపాటు కూలి పనులకు వెళ్తున్నాడు. ఈ నెల 7న తన తల్లిదండ్రులకు చెప్పకుండా ఎటో వెళ్లాడు. మూడు రోజులైనా ఇంటికి రాలేదు. కొడుకు జాడ కోసం అందరినీ ఆరా తీశారు. ఇతడు గతంలో మహారాష్ట్రలో కూలీ పనులకు పలుమార్లు వెళ్లాడు. అతడిని అప్పుడు కూలీకి పంపించిన కూలీల కాంట్రాక్టర్, రాజపేట కాలనీకి చెందిన బండారు తిరుపతయ్య వద్దకు వెళ్లారు. సతీష్‌ను కూలి పనుల కోసం గతంలోలాగానే మహారాష్ట్ర పంపించామని, పది రోజుల తరువాత వస్తాడని చెప్పారు. ఆ తల్లిదండ్రులు వెనుదిరిగారు. పది రోజులు గడిచింది. బిడ్డడు రాలేదు. వెళ్లినప్పటి నుంచి ఇప్పటివరకు కనీసంగా ఫోన్ కూడా చేయలేదు. వారిలో ఆందోళన మళ్లీ మొదలైంది. తిరుపతయ్య వద్దకు వెళ్లారు. అతడు కోపంతో.. ''మీ కొడుకు సంగతి నాకు తెల్వదు. అక్కడ కూలీ పనులు చేయకుండా, ఎవరికీ చెప్పకుండా ఎటో వెళ్లిపోయాడట. నాకేం సంబంధం లేదు'' అని గట్టిగా చెప్పాడు. ఆ తల్లిదండ్రులకు ఒక్కసారిగా గుండె ఆగినంత పనైంది. ఈ నెల 24న స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రాస్తారోకో

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన నాలుగు రోజుల తరువాత కూడా తమ కొడుకు ఆచూకీ తెలియకపోవడంతో ఆ తల్లిదండ్రులు, వారి బంధువులు కలిసి ఈ నెల 28న ములకలపల్లి బస్టాండ్ సెంటర్ వద్ద సుమారు రెండు గంటలపాటు రాస్తారోకోకు దిగారు. రెండు రోజుల్లో సతీష్ ఆచూకీ తెలుసుకుని చెబుతామని పోలీసులు చెప్పడంతో శాంతించారు.

శవమయ్యాడు

మహారాష్ట్రలోని షోలాపూర్ నుంచి కనిపించకుండా పోయిన సతీష్, ఈ నెల 22న ఆ రాష్ట్రంలోని మర్తాండే బస్టాండ్‌లో శవంగా అక్కడి స్థానికులకు కనిపించాడు. గుర్తు తెలియని మృతదేహంగా అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సమాచారమందుకున్న పోలీసులు.. సతీష్ తల్లిదండ్రులకు ఎస్సై రవీందర్ తెలిపారు. ఆ తల్లిదండ్రులు భోరున విలపించారు. ఇక్కడి పోలీసుల చొరవ చూపారు. బుధవారం ఉదయానికి అంబులెన్స్‌లో ములకలపల్లికి మృతదేహాన్ని రప్పించారు.

ధర్నా

సతీష్ మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతదేహంతో రోడ్డుపై ధర్నాకు దిగారు. తమ కొడుకు చావుకు కారణమైన వారిని అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మూడు గంటలపాటు ధర్నా కొనసాగింది. పరిహారం ఇచ్చేందుకు సంబంధిత కాంట్రాక్టర్ అంగీకరించడంతో ఆందోళనకారులు శాంతించినట్టు తెలిసింది.



ఆందోళన చేస్తున్న కుటుంబీకులు, బంధువులు, (ఇన్‌సెట్) సతీష్ (ఫైల్)

భార్యాభర్తలపై కేసు

జూలూరుపాడు(వైరా): కాకర్ల గ్రామానికి చెందిన దంపతులు ఉదారి నరేష్, కల్పనపై పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ ఇళ్ల రాజేష్ తెలిపిన వివరాలు... కాకర్ల గ్రామానికి చెందిన నాగేళ్ల నాగేశ్వరరావు, జామాయిల్ తోటలో ఈ నెల 23న అదే గ్రామానికి చెందిన ఉదారి నరేష్, కల్పన తమ గేదెలను మేపుతున్నారు. దీనికి నాగేశ్వరరావు భార్య పద్మావతి అభ్యంతరం తెలిపింది. చెట్లు విరిగిపోతాయని చెప్పి, ఆ గేదెలను తోట నుంచి గ్రామంలోకి తోలుకెళుతోంది. ఆమెను నరేష్, కల్పన దంపతులు అడ్డుకుని, దుర్భాషలాడి దాడికి దిగారు. పద్మావతి గాయపడింది. ఆమె భర్త నాగేశ్వరరావు ఫిర్యాదుతో నరేష్, కల్పన దంపతులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

బెల్ట్ షాపుల నిర్వాహకుల బైండోవర్

బూర్గంపాడు(పినపాక): గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పోలీసుశాఖ గట్టి చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా బుధవారం మండలంలో పలుచోట్ల బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 29 మందిపై ఎస్‌ఐ ఉదయ్‌కిరణ్ బైండోవర్ కేసులు నమోదు చేశారు. వీరిని తహసీల్దార్ శ్రీనివాసరావు ఎదుట హాజరుపరిచారు.

ఠాణా ఎదుట ఆత్మహత్యాయత్నం

కామేపల్లి: తనపై లైంగిక దాడికి యత్నించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, తనకు న్యాయం చేయాలని కోరుతూ ఓ వివాహిత ఒంటిపై కిరోసిన్ పోసుకుని కామేపల్లి పోలీస్‌స్టేషన్ ఎదుట బుధవారం రాస్తారోకో చేసింది. జాస్తిపల్లి గ్రామానికి చెందిన నంద్రు సురేష్ మూడు రోజుల క్రితం తనపై లైంగిక దాడికి యత్నించాడని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ నిందితుడిని అదుపులోకి తీసుకోలేదని బాధితురాలు తెలిపింది. పైగా తమ కుటుంబ సభ్యులపై నిందితుడి తరపున వారు దాడి చేశారని, దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారని వాపోయింది. తనకు న్యాయం చేయకుండా కుటుంబ సభ్యులపై కేసు ఎలా కేసు నమోదు చేస్తామని ఆమె ప్రశ్నించింది. దీనికి స్పందించిన ఎస్‌ఐ జి.రంజిత్‌కుమార్.. బాధితురాలికి న్యాయం చేస్తామని, ఇప్పటికే నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. దాడి కేసుపై దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. అనంతరం బాధితురాలికి పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు.

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

ఖమ్మంరూరల్: మండలంలోని సాయిగణేష్ నగర్‌లో తాపీ పనిచేస్తున్న శ్రీను(35), విద్యుదాఘాతంతో బుధవారం మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. ముదిగొండకు చెందిన తాపీ కార్మికుడు శ్రీను, మండలంలోని సాయిగణేష్ నగర్‌లో భవన నిర్మాణ తాపీ పని చేస్తున్నాడు. అడ్డుగా ఉన్న ఇనుప రాడ్‌ను పక్కకు తీసే క్రమంలో విద్యుత్ షాక్ తగిలింది. అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి పోలీసులు తరలించారు. ఇతడికి భార్య ఉంది. ఎస్‌ఐ ఎం.చిరంజీవి కేసు నమోదు చేశారు.

మెరుగు పేరుతో గొలుసు చోరీ

తిరుమలాయపాలెం(పాలేరు): బంగారానికి మెరుగు పెడతామని నమ్మబలికి, రూ.75వేల విలువైన మూడు తులాల బంగారు గొలుసును దొంగలు కాజేశారు. మండలంలోని ఎర్రగడ్డ గ్రామంలో బుధవారం మధ్యాహ్నం ఇది జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు... ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు మోటార్ సైకిల్‌పై ఎర్రగడ్డ గ్రామంలోని పోలెపొంగు పున్నయ్య ఇంటి వద్ద ఆగారు. గిన్నెలు తళతళలాడేలా ఉండే పౌడర్‌ను తమ కంపెనీ వారు ఆఫర్ కింద ఇస్తున్నారని చెప్పారు. బంగారపు నగలు కూడా కొత్తగా తళతళలాడేలా ఈ పౌడర్ పనితనం ఉంటుందని నమ్మబలికారు. వారిని పున్నయ్య భార్య దరగమ్మ ఇంట్లోకి పిలిచింది. ఆమె తన మెడలోని మూడు తులాల బంగారపు గొలుసును వారికి ఇచ్చి మెరుగు పెట్టాలని చెప్పింది. ఆ ఆగంతకులు స్టౌ వెలిగించి ఓ గిన్నెలో పౌడర్ వేశారు. నీళ్లు పోశారు. అందులో ఆమె బంగారపు గొలుసుని వేసినట్టుగా నటించి, ఆమె ఏమరుపాటుగా ఉన్న సమయంలో మాయం చేశారు. పది నిమిషాల వరకు వేడి చేసిన తర్వాత, గొలుసును తీసి చల్లటి నీటితో కడిగితే తళతళా మెరుస్తుందని చెప్పారు. ఈలోపు గ్రామంలోకి వెళ్లొస్తామని చెప్పి వెళ్లిపోయారు. వారు వెళ్లిన కొద్దిసేపటికి స్టౌపై ఉన్న గిన్నెలో చేయి పెడితే బంగారపు గొలుసు కనిపించలేదు. లబోదిబోమంటూ కేకలు వేసింది. దరగమ్మ భర్త పున్నయ్య ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రజాప్రతినిధి మృతి

నేలకొండపల్లి(పాలేరు): స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యురాలు రాజపుత్ర సరోజినిబాయి(65) తీవ్ర అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. ఆమెకు భర్త, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆమె మృతదేహాన్ని సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ రాజపుత్ర శ్రీనివాస్‌సింగ్, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ వర్గీస్, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, టీఆర్ఎస్ జిల్లా నాయకులు కాసాని నాగేశ్వరరావు, మానుకొండ దుర్గారావు, మాజీ ఉప సర్పంచ్ కందిమళ్ల హరిబాబు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో సౌరాష్ట్ర, కచ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర పశ్చిమ బెంగాల్, పశ్చిమ తీర ప్రాంతాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో మిగిలిన ప్రాంతాల్లో, జార్ఖండ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ పర్వతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయి.

ఖమ్మం జిల్లా వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
33.8°/24.0°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	35.5	27.6
కోల్‌కతా	35.2	26.0
బెంగళూరు	28.5	31.1
ముంబై	30.5	23.1
చెన్నై	36.1	25.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
నెల్లూరు	36.8/27.0	కాకినాడ	33.8/24.0
ఒంగోలు	36.6/26.0	ఖమ్మం	33.0/20.0
చిత్తూరు	36.5/26.0	విశాఖపట్నం	32.7/24.6
తిరుపతి	36.5/26.0	శ్రీకాకుళం	32.6/26.5
అనంతపురం	35.0/25.0	విజయనగరం	32.6/26.5
విజయవాడ	35.0/24.6	నల్లగొండ	32.6/24.0
కడప	34.8/26.0	ఆదిలాబాద్	32.6/21.0
గుంటూరు	34.8/24.0	హైదరాబాద్	32.0/22.3
కర్నూలు	34.6/25.0	రంగారెడ్డి	32.0/22.3
కరీంనగర్	34.2/25.2	నిజామాబాద్	31.9/24.0
ఏలూరు	34.0/25.6	మెదక్	31.7/21.6
రాజమండ్రి	34.0/25.6	వరంగల్	31.6/24.5
తాడేపల్లిగూడెం	34.0/25.6	మహబూబ్‌నగర్	31.4/23.0

బుల్లితెర


www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతీ వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు




మూవీస్ నౌ
ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ




హెచ్‌బీవో
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐరన్ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్



సోనీ పిక్స్
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



మా మూవీస్
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



జీ సినిమా
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు, రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



భద్రాద్రి సమాచారం

తెల్లవారుఝామున 4.30 దేవాలయం తెరచుట
5.30 నుంచి 7.00 వరకు దర్శనం ఉండదు
7.00 నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభం
7.00 నుంచి 8.00 వరకు అభిషేకం(భద్రుని మండపంలో)
9.00 నుంచి 11.30 వరకు కళ్యాణ సహస్ర నామార్చన
మధ్యాహ్నం 1.00 నుంచి 3.00 వరకు ఆలయం మూసివేత
3.00 నుంచి 9.00 వరకు దైవదర్శనం
రాత్రి 7.00 నుంచి 8.00 వరకు దర్బారు సేవ
9.00 గం.లకు ఆలయం మూసివేత

మార్కెట్ ధరలు

క్వింటాల్‌కి రూ.లలో

ఖమ్మం వ్యవసాయమార్కెట్‌లో బుధవారం పంట ఉత్పత్తుల ధరలు

	గరిష్ఠ	కనిష్ఠ
మొక్కజొన్న	--	--
పెసలు	4,625	3,100
కందులు	4,255	3,900
మినుములు	--	--
బొబ్బర్లు	--	--
వేరుశనగ	--	--
ఎండుమిర్చి	4,800	2,800
మిర్చి తాలు	1,500	1,000
పత్తి	5,050	3,700

–ఖమ్మం, వ్యవసాయం



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	144	168

పాడి-పంట

టేకుసాగుతో లాభాలు



టేకు తోట

వేంసూరు:

టేకు మొక్కలు, లేదా పిలకలు (స్టంప్స్) సాగుతో మంచి ఆదాయం పొందొచ్చు. ఈమొక్కలను ఇంటి ఆవరణలోనే కాకుండా పొలం గట్లపైనా పెంచుకోవచ్చు. వీటిని నాటడానికి అనుమతి అవసరం లేదు. గతంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా అటవీశాఖ ఏర్పాటు చేసిన నర్సరీల ద్వారానే ఈ మొక్కలు రైతులకు అందుబాటులో ఉండేవి. ప్రస్తుతం హరితహారంలో భాగంగా మొక్కలు, స్టంపులను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తోంది. గ్రామాల్లో చాలామంది రైతులు సద్వినియోగం చేసుకుని, నాటారు. చిన్న, సన్నకారు రైతులు కందకాలు తీసుకునేందుకు ఈజీఎస్ ద్వారా కూలి డబ్బులను చెల్లిస్తోంది. సాగు జాగ్రత్తలను వేంసూరు మండల వ్యవసాయ శాఖాధికారి వై.శ్రీనివాసరావు సూచించారు.

ఆ వివరాలు ఇలా..

యాజమాన్య పద్ధతులు

- మొక్కలను రెండు మీటర్ల దూరం ఉండేలా నాటుకోవాలి.
- తేమ ఎక్కువగా ఉండే భూమిలో నాటుకుంటే మంచిది.
- మొక్కకు రోజుకు రెండు సార్లు నీరు పెట్టాలి. ఎంత నీటిని అందిస్తే అంత బలంగా పెరుగుతుంది.
- మొక్క పెరుగుతున్న కొద్దీ కాండానికి చుట్టూ వచ్చే రెమ్మలను తుంచి వేస్తే, నిటారుగా పెరుగుతుంది.
- మొక్కలను నాటిన ప్రదేశంలో నీళ్లు నిల్వ ఉండకుండా గుంతను తవ్వాలి.
- చెట్టు బలంగా ఉండడానికి సేంద్రియ ఎరువులను మాత్రమే వాడాలి.
- బాగా ఎండిన పశువుల పేడ, వానపాములు వేస్తే మొక్క త్వరగా ఎదుగుతుంది.
- 30 సంవత్సరాల్లో టేకుచెట్టు 8 నుంచి 10 ఘనపు ఫీట్ల వరకు పెరుగుతుంది.
- మొక్కల కన్నా స్టంప్స్ ద్వారా సాగు చేసుకుంటే.. దిగుబడి బాగా ఉంటుంది.

కోతకు అనుమతి తప్పనిసరి..

ఇరవై ఏళ్ల నుంచి 30 సంవత్సరాల పాటు సాగు చేసిన టేకు చెట్టును నరకడానికి అటవీశాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. డివిజనల్ అటవీ శాఖ అధికారి కార్యాలయంలో సంప్రదిస్తే అనుమతి పత్రం ఇస్తారు. దానిని పూర్తి చేసి మొక్కలు నాటిన భూమి సర్వే నంబర్ నమోదు చేయాలి. తర్వాత వీఆర్వో ధ్రువీకరించి తహసీల్దార్‌కు అందజేస్తే ఆయన పరిశీలించి నరికేందుకు ఎన్ని చెట్లు ఉన్నాయనే వివరాలను ధ్రువీకరిస్తారు. ఆ తర్వాత అనుమతి వస్తుంది.


ఆదాయం ఎక్కువ..

ఎకరం స్థలంలో సుమారు 800 మొక్కల వరకు నాటుకోవచ్చు. నాటిన20నుంచి 30ఏళ్లలో చెట్లు కోతకు వస్తాయి. ఒక్కో చెట్టు 8 నుంచి 10 ఘనపు ఫీట్ల పొడవు పెరుగుతుంది. మార్కెట్‌లో ఒక్కో ఘనపు ఫీటు రూ.2వేల నుంచి రూ.4 వేలు ధర పలుకుతుంది. అంటే చెట్టు పొడవు 10 ఘనపు అడుగులు వచ్చినా రూ.30 వేల విలువ గల కలప వస్తుంది. ఎకరంలో వేసిన 800 చెట్ల ద్వారా రూ.2.40 కోట్ల ఆదాయం పొందొచ్చన్న మాట.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



మిథునం: చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవదర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు





పాల్వంచ: ప్రభుత్వాస్పత్రి ఆవరణలో పందులు స్వైర విహారం ఎక్కువగా ఉంది. డ్రెయినేజీ నీటితో దుర్వాసన వెదజల్లుతుంది. చికిత్స కొరకు వచ్చే రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా ప్రయోజనం లేకుండా ఉంది. ఉన్నతాధికారులు దృష్టి సారించి పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలి.

పంపినవారు: రాజారావు, పాల్వంచ

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9949702944

చేయాల్సింది చాలా ఉంది

కమిషనర్ ఒంటెద్దు పోకడతో అభివృద్ధికి ఆటంకం • సమస్యల పరిష్కారానికి కృషి • 'సాక్షి'తో మున్సిపల్ చైర్‌పర్సన్ పులి గీత

కొత్తగూడెంఅర్బన్: అభివృద్ధి చేయాలనే ఆరాటం ఉన్నా.. అధికారుల తీరు.. బయటి వ్యక్తుల జోక్యంతో కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధి కుంటుపడుతోందని మున్సిపల్ చైర్‌పర్సన్ పులి గీత అన్నారు. తన మూడేళ్ల పదవీ కాలంలో కొంతవరకు అభివృద్ధి చేసినా, అవి తనకు సంతృప్తిని ఇవ్వలేకపోయాయని, ఒక మహిళా ప్రజా ప్రతినిధికి మున్సిపాలిటీలో సరైన గౌరవం లభించడంలేదని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. మూడేళ్ల పాలనపై 'సాక్షి'తో ఆమె ముచ్చటించారు. వివరాలు ఆమె మాటల్లో..

2014లో చైర్‌పర్సన్‌గా ఎన్నికై మున్సిపల్ అభివృద్ధి కోరుతూ అధికార పార్టీలో చేరాను. అప్పటినుంచి నిరంతరం అభివృద్ధినే కాంక్షిస్తున్నా. ఇప్పటివరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పటికీ అవి సంతృప్తిని ఇవ్వలేకపోయాయి. ఏ గ్రేడ్‌గా ఉన్న మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని ఉందన్నారు. పంక్షన్ హాల్స్, బస్టాండ్ సెంటర్‌లో మరుగుదొడ్లు, రామవరంలో శ్మశాన వాటికలను ఈ రెండేళ్ల కాలంలో పూర్తిచేస్తాం. మున్సిపల్ కమిషనర్ ప్రజా ప్రతినిధులకు సరైన గౌరవం ఇవ్వడంలేదు. ఒంటెద్దు పోకడలతో నిర్ణయాలు తీసుకుంటున్నారు. చైర్‌పర్సన్‌గా ఉన్న తనను సైతం లెక్కచేయకుండా ఒక కౌన్సిలర్‌గానే చూస్తున్నారు. ఏ-గ్రేడ్ మున్సిపాలిటీకి సూపరింటెండెంట్ స్థాయి అధికారిని కమిషనర్‌గా నియమించారు. ఇక్కడ కనీసం గ్రూప్స్ అధికారిని కమిషనర్‌గా నియమించాల్సి ఉంది. మహిళా ప్రజాప్రతినిధి కావడంతో వారిపై గట్టిగా ఎదురుతిరగలేకపోతున్నా. కొత్తగా ఇంటి నంబర్లు కేటాయించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం నా దృష్టికి వచ్చింది. కమిషనర్ వ్యవహార శైలి వల్లే నంబర్ల కేటాయింపు నిలిచిపోయింది. ఎమ్మెల్యేతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరిస్తాం. మున్సిపల్ కమిషనర్ సరెండర్‌కు ఆదేశాలు వచ్చి రద్దు అయిన కూడా ఆయన తీరులో మార్పు రావడంలేదు. అభివృద్ధికి ఆటంకంగా ఉన్న ఇలాంటి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి. రానున్న రోజుల్లో రూ.44 కోట్లతో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ అందించేందుకు చర్యలు చేపడుతున్నాం. ప్రతీ వార్డులో డ్రెయినేజీలు, అంతర్గత రహదారులు, వీధిదీపాలు ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించుకున్నాం.



పులి గీత

సమస్యల పరిష్కారంలో టీబీజీకేఎస్ విఫలం



మాట్లాడుతున్న డాలయ్య

కొత్తగూడెంరూరల్: కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో టీబీజేకేఎస్ విఫలమైందని ఐఎన్‌టీయూసీ నేత డాలయ్య ఆరోపించారు. కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు టీఆర్‌ఎస్ పాలకులు కార్మికులకు ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. టీబీజీకేఎస్, పాలకులు కలిసి కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేశారన్నారు. అక్టోబర్‌లో జరిగే ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ పొత్తుతో 11 ఏరియాల్లో పోటీ చేయనున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ నాయకులు రజాక్, పరంజ్యోతిరావు, అన్వర్‌పాషా, రహీమాన్, త్యాగరాజు పాల్గొన్నారు.

'డయల్ యువర్' డీఎంకు స్పందన

కొత్తగూడెంఅర్బన్: ఆర్టీసీ బస్టాండ్‌లో బుధవారం జరిగిన డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి స్పందన వచ్చింది.

పలు ప్రాంతాల నుంచి ప్రయాణికులు డీఎం నాగేశ్వరరావుకు ఫోన్ చేసి సలహాలు, సూచనలు చేశారు. బేతాలంపాడు, చీపురుగూడెం, పాపకొల్లుకు బస్సు నడపాలని, సిటీ సర్వీసులు ఇల్లెందుకు హేమచంద్రపురం నుంచి నడుపాలన్నారు. సీటి బస్సులను రాంపురానికి, పాండురంగపురం నుంచి పాల్వంచకు బస్సులు నడుపాలన్నారు.

టీఆర్‌ఎస్వీ దాడి హేయమైన చర్య

చుంచుపల్లి: ఇల్లెందులో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కాలంగి హరికృష్ణ, హరీష్, పృథ్వీ, సాంబలపై టీఆర్‌ఎస్వీ నాయకుల దాడికి నిరసనగా బుధవారం ఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు లిక్కి బాలరాజు, మంజుల, చంటి, ఫయీం, రాజు, ఉపేందర్, శ్రీకాంత్, శివ, క్రిష్ణార్జున్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌బాక్స్

ర్యాలీని విజయవంతం చేయండి

కొత్తగూడెంటౌన్: చర్ల, ఇల్లెందు, ఆళ్లపల్లి మండలాల్లో ఎన్‌డీ కార్యకర్తలపై పోలీసుల వేధింపులను నిరసిస్తూ గురువారం చేపట్టనున్న ర్యాలీని విజయవంతం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఎన్.సంజీవ్ కుమార్, కందగట్ల సురేందర్, సతీష్‌లు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

నిధులు కేటాయించాలి

కొత్తగూడెంఅర్బన్: కార్మిక ప్రాంతమైన రామవరం అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు యర్రా కామేష్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ పరిధిలోని రామవరం, పంజాబ్‌గడ్డ 10వ వార్డుల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆది మూల రాములు, మహేంద్ర శంకర్, నోముల రమేష్, వంగా రవిశంకర్, బంటు నరేందర్, సాయి, హరి, అబుల్ రహమాన్, రాకేష్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

సూపర్‌బజార్ (కొత్తగూడెం): సింగరేణి ప్రధాన ఆస్పత్రి నుంచి సూర్యా ప్యాలెస్ వరకు, భజనమందిరం నుంచి పాత బస్‌డిపో వరకు రోడ్లను మరమ్మతులు చేసి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి వై.శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎం.డి.హనీఫ్, బెజవాడ సత్యనారాయణ, పోగుల కోటేశ్వరరావు, యాకూబ్, సంగు శ్రీకాంత్, మల్లేష్, సురేష్, నర్సయ్య, జహీర్‌లు పాల్గొన్నారు.

సమాజంలో హోంగార్డులకు ప్రత్యేక గుర్తింపు

కొత్తగూడెంక్రైం:

సమాజంలో పోలీసులతో సమానంగా హోంగార్డులకు ప్రత్యేక గుర్తింపు ఉందని ఏఆర్ హెడ్‌క్వార్టర్ అడ్మిన్ ఆర్ఐ బి.కృష్ణ అన్నారు. బుధవారం స్థానిక బాబుక్యాంప్‌లోని పోలీస్ క్యాంటిన్‌లో జరిగిన ఎస్.కె.రసూల్ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రసూల్ ఉద్యోగ విరమణ కాలంలో అందరి మన్ననలు పొందారన్నారు. అనంతరం శాలువాతో సత్కరించారు.

కార్యక్రమంలో ఆర్ఎస్సైలు శ్రీధర్, రవి, కామరాజు, చారి, హెడ్‌కానిస్టేబుళ్లు కృష్ణ, కృష్ణారావు, మంగీలాల్, నాగేశ్వరరావు, మస్తాన్, ఖాన్ పాల్గొన్నారు.

సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన సదస్సు

పాల్వంచ: స్థానిక అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. క్లబ్ చార్టెడ్ అకౌంటెంట్ లయన్స్ సెక్రెటరీ వజ్రపు సత్యనారాయణ మాట్లాడుతూ ఆధునిక పోటీ ప్రపంచంలో మారుతున్న సాంకేతిక విద్యతో పాటు సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ వేణుగోపాల్, ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ సత్తిబాబు, క్లబ్ సభ్యులు కంటాల భాస్కర్‌రావు, నాంపల్లి మురళి, పాండురంగారావు, రోశయ్య, అచ్చిరెడి పాల్గొన్నారు.

హెచ్‌ఎంఎస్‌కు అవకాశం ఇవ్వండి

సింగరేణి(కొత్తగూడెం): కార్మికుల హక్కుల కోసం పోరాడే సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్(హెచ్‌ఎంఎస్)కు ఒక్క అవకాశం ఇవ్వాలని హెచ్‌ఎంఎస్ నాయకులు కార్మికులను అభ్యర్థించారు. బుధవారం కొత్తగూడెం ఏరియా పరిధిలోని సత్తుపల్లిలో గల జేవీఆర్ఓసీలో జరిగిన సమావేశంలో యూనియన్ సెంట్రల్ ఉపాధ్యక్షుడు ఏవీ రామారావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో రాజకీయ నాయకులు కార్మికులకు లేనిపోని ఆశలుచూపి ఘుబ్బాం గడుపుకున్నారని ఆరోపించారు.

రామయ్యకు ఘనంగా కల్యాణోత్సవం




వేడుకను తిలకిస్తున్న భక్తులు, స్వామి వారికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి బుధవారం నిత్య కల్యాణోత్సవాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని భద్రుని మండపంలో స్వామి వారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. తెల్లవారు జామున 4.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి గర్భగుడిలో స్వామి వారికి సుప్రభాత సేవ, సేవాకాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. గోదావరి పుణ్య జలాలతో భద్రుని గుడిలో స్వామి వారి పాదుకుల వద్ద అభిషేకం నిర్వహించారు.

స్వామి వారి మూర్తులకు అంతరాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పల్లకిపై మేళతాళాలతో గర్భగుడి నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆలయ ప్రాకార మండపంలో స్వామి వారికి విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేశారు. ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామి వారికి కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, అమ్మవారికి కంకణధారణ, యోత్ర ధారణగావించారు. భక్తుల గోత్రనామాలను స్వామి వారికి విన్నవించారు. వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు అత్యంత వైభవోపేతంగా రామయ్యకు నిత్య కల్యాణం జరిపించారు. భక్తులకు స్వామి ప్రసాదాలు అందించారు.

మలేషియా కరాటే టోర్నీలో సత్తా



విద్యార్థులను ఊరేగింపుగా తీసుకొస్తున్న దృశ్యం

పెనుబల్లి: ఈ నెల 25వ తేదీ నుంచి 27వరకు మలేషియాలో జరిగిన ప్రపంచ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో రాష్ట్రం తరపున వెళ్లి స్పారింగ్ స్థాయిలో నలుగురు గోల్డ్ మెడల్ సాధించారు. పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న బోటపుట్ల శివతోపాటు పెనుబల్లికి చెందిన కేదాసి పవన్ కృష్ణ, బీసీ కాలనీకి చెందిన బాణోతు నరసింహనాయక్‌లతో పాటు కల్లూరుకు చెందిన పల్లపు స్తితప్రజ్ఞ బంగారు పతకాలు, కటాస్‌లో నలుగురు వెండి పతకాలు సాధించారు. వీరు బుధవారం పెనుబల్లికి చేరుకోగా..అభయా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు అన్నపురెడ్డి సుంకయ్య ఆధ్వర్యంలో కరాటే మాస్టర్ శ్రీకాంత్‌ను, విద్యార్థులను క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ముక్కర భూపాల్‌రెడ్డి, వేముల నరసింహారావు, బైరెడ్డి రాఘవరెడ్డి, చలమాల నరసింహారావు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి భద్రాద్రిలో భారీ బందోబస్తు



ప్రధాన కూడళ్లలో ప్రత్యేక కానిస్టేబుళ్లు

భద్రాచలంటౌన్: పవిత్ర గోదావరి నదిలో నిమజ్జనానికి వివిధ జిల్లాల నుంచి గణేష్ విగ్రహాలు వేల సంఖ్యలో భద్రాచలం రానున్నాయి. ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు పట్టణ ఎస్‌ఐ కరుణాకర్ తెలిపారు. అందులో భాగంగా హైదరాబాద్‌లో శిక్షణ పొందుతున్న 150 మంది కానిస్టేబుళ్లను భద్రాచలం రప్పించి, ప్రధాన కూడళ్లలో, గోదావరి నదీ తీరంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్నారు. వినాయక మండపాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు ఉత్సవ కమిటీలను అప్రమత్తం చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానం, గ్రామ పంచాయతీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సెప్టెంబర్ 2 నుంచ గణనాథుల విగ్రహాలు వేల సంఖ్యలో భద్రాచలం రానున్నట్టు చెప్పారు.

ఏడుగురు వ్యవసాయాధికారులకు అదనపు బాధ్యతలు

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం జిల్లాలోని ఏడుగురు వ్యవసాయాధికారులకు పొరుగు జిల్లాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ డివిజన్లలో అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మంలోని రైతు శిక్షణ కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకురాలు అంజమ్మను మహబూబాబాద్ జిల్లా గూడురు వ్యవసాయ డివిజన్‌కు, మణిమాలను మహబూబాబాద్ జిల్లా తొర్రూరు వ్యవసాయ డివిజన్‌కు, జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం ఏడీ శ్రీనివాస్‌రెడ్డిని సిరిసిల్ల రాజన్న జిల్లా ఎల్లారెడ్డిపేట వ్యవసాయ డివిజన్‌కు, జిల్లా భూసార పరీక్ష కేంద్రంలో పనిచేస్తున్న స్వరూపారాణిని వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండ వ్యవసాయ డివిజన్‌కు ఇంచార్జిలుగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఖమ్మం రైతు శిక్షణా కేంద్రంలో వ్యవసాయాధికారులుగా పనిచేస్తున్న సీతారామిరెడ్డిని మహబూబాబాద్ జిల్లా గూడూరు డివిజన్ గంగారం మండలానికి, శ్రీనివాస్‌ను అదే డివిజన్‌లోని కొత్తగూడ మండలానికి, బీసీ ల్యాబ్‌లో పనిచేస్తున్న అనూషను వరంగల్ అర్బన్ జిల్లా ఐనవోలు మండలానికి ఇంచార్జి వ్యవసాయాధికారులుగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

తూనికలు, కొలతల్లో తేడాలుంటే కేసులు

ఏన్కూరు(వైరా): తూనికలు, ,కొలతల్లో తేడలుంటే కేసులు నమోదు చేస్తామని జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి బి.రవీందర్ చెప్పారు. ఏన్కూరులోని వే బ్రిడ్జిలను బుధవారం తనిఖీ చేసారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని కిరణా దుకాణాలు, పెట్రోలు బంకులు, పలు వ్యాపారసంస్థలను తనిఖీ చేసి 100 కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. జరిమానా రూపంలో రూ.5.60లక్షల ఆదాయం వచ్చిందన్నారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో దాడులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

పేదలకే 'డబుల్ ఇళ్లు' కట్టిస్తున్నాం

ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు

దమ్మపేట: రాజకీయ ప్రస్థానంలో నా దమ్ము, ధైర్యం అంతా మంత్రి తుమ్మల నాగేశ్వరరావే.. శాసనసభ్యుడిగా నియోజకవర్గ అభివృద్ధి విషయంలో తానేమి అడిగినా వెంటనే స్పందిస్తున్నారు..వాటికి అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నారని అశ్వారావుపేట ఎంఎల్‌ఏ, ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లు అర్హులైన పేదలకే కట్టిస్తున్నామని, ఈ విషయంలో మరోమాటకు తావులేదన్నారు. మండల పరిధిలోని అంకంపాలెంలో డబుల్ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారుల పేర్లను డ్రా తీసేందుకు పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ మోకాళ్ల గురుమూర్తి అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తాటి మాట్లాడుతూ అంకంపాలెంలో డబుల్ ఇళ్లను తానే స్వయంగా మంజూరు చేయించానని తెలిపారు. లబ్ధిదారుల నుంచి పైసా తీసుకోకుండా ప్రభుత్వమే ఇళ్లు కట్టిస్తుంటే ఓర్వలేకనే కొందరు అడ్డుతగులుతున్నారని ఆరోపించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని తెలిపారు. అనంతరం లబ్ధిదార్ల పేర్లను సభలో ప్రకటించి, వారికి లాటరీ ద్వారా ఇళ్లను కేటాయించారు. సభలో తహసీల్దార్ భద్రకాళి, ఎంపీడీఓ ఆర్‌సీహెచ్ నాగేశ్వరరావు, వీఆర్‌ఓ సమ్మయ్య, ఎంపీటీసీ వగ్గెల సుశీల, పైడి వెంకటేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ కేవీ సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, స్థానికులు పెనుబల్లి సరవయ్య, వాడే వెంకటరావు, కాకా ప్రసాద్, నానారావు, టీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పానుగంటి సత్యం, పోతినేని శ్రీరామవెంకటరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తాటి వెంకటేశ్వర్లు

రాజన్నకు ఘనంగా నివాళులర్పించాలి

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లు వెంకటరెడ్డి


కొల్లు వెంకటరెడ్డి

కొత్తగూడెం: దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సెప్టెంబర్ 2న వాడవాడలా ఘనంగా నివాళులు అర్పించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లు వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలతో తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా రాజన్న నిలిచిపోయారని అన్నారు. అనేక సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు అండగా, ఆరోగ్యశ్రీతో పేద ప్రజల ముంగిటకు కార్పొరేట్ వైద్యాన్ని, ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో విద్యార్థుల భవిష్యత్తును బంగారుమయం చేశారని అన్నారు. రాజన్న సంక్షేమ పథకాలు, రాజన్న కలలుగన్న ప్రభుత్వం మళ్లీ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తేనే సాధ్యమని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో రానున్న ఎన్నికలలో జగనన్న విజయం తథ్యమని అన్నారు. దీని కోసం వైఎస్సార్‌సీపీ ప్రతి కార్యకర్త నడుం బిగించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 2న జిల్లాలో వర్ధంతి సభలు, సమావేశాలు జరపాలని అన్నారు.

4న మైనార్టీ అభ్యర్థుల ఎంపిక

కొత్తగూడెంఅర్బన్: తెలంగాణ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ వారు డ్రైవర్స్ ఎంపవర్‌మెంట్ పథకం ద్వారా డ్రైవింగ్‌లో వృత్తి నైపుణ్యం పెంపునకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ భద్రత, వాహన కొనుగోలు నిమిత్తం ఋణ సౌకర్యం కల్పించేందుకు అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం సెప్టెంబర్ 4న జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి జి.ముత్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పథకం కింద లబ్ధిపొందేందుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న మైనార్టీ, క్రిస్టియన్ అభ్యర్థులు మాత్రమే అర్హతలతో కొత్తగూడెం క్లబ్‌నకు హాజరు కావాలన్నారు.

మైనార్టీలను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి నబీ

పాల్వంచ: మైనార్టీలను పాలక ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి నబీ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని, సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలని, మైనార్టీలకు రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఆశలు చూపి ఓట్లు దండుకుని ఇప్పుడు వారిని పట్టించు కోవడంలేదని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి అబ్దుల్ రహమాన్, రహీం, గఫార్, జలాల్, సుబానీ, ఖలీల్, అసద్ ఖాజా ఖురేషి, ఆయేషా, నిఖిత్ తదితరులు పాల్గొన్నారు.

అయోమయ ప్రకటనలు చేయొద్దు

సూపర్‌బజార్ (కొత్తగూడెం): ఢిల్లీలో 17 నుంచి 19 వరకు జరిగిన 10వ వేజ్‌బోర్డు సమావేశం సుదీర్ఘ చర్చల అనంతరం తిరిగి గురువారం కోల్‌కతాలో జరిగే చర్చల్లో కార్మికులను అయోమయానికి గురిచేసే ప్రకటనలు చేయొద్దని ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి దమ్మాలపాటి శేషయ్య, ఏరియా బ్రాంచి కార్యదర్శి కూసన వీరభద్రయ్య, కార్పొరేట్ కార్యదర్శి వంగా వెంకటేష్‌లు పేర్కొన్నారు. శేష గిరిభవన్‌లో బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ పూర్తిస్థాయి ఒప్పందం కోసం కార్మికులంతా ఎదురుచూస్తున్న సమయంలో జేబీసీసీఐ కార్మిక సంఘాలలోని ఒక సంఘం స్టాగర్డ్ ప్లేడేలు, 10 శాతం అటెండెన్స్ బోనస్ పొందేందుకు అర్హత సాధించాలంటే నెలలో 22 మస్టర్లు ఉండాలని యాజమాన్యాలు నిబంధనలు పెడితే తమ సంఘం సంతకం చేయదని పదేపదే ప్రకటనలు చేయడం కార్మికులను అయోమయానికి గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిబంధనపై నాలుగు జాతీయ కార్మిక సంఘాలు ముక్తకంఠంతో వ్యతిరేకించి గత్యంతరం లేని పరిస్థితులలో వెనక్కు తగ్గిన విషయం తెలియదా అని ప్రశ్నించారు. సమావేశంలో నాయులు ఎన్. అప్పారావు, బి.వీరస్వామి, కె.రాములు, జక్కయ్య, కృష్ణఫర్, ఎం.డి.ఇస్మాయిల్, ఎం.డి. రషీద్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే సహించం

డీఎంఅండ్‌హెచ్‌ఓ దయానందస్వామి

అన్నపురెడ్డిపల్లి: మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్ వేసే ప్రక్రియలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంఅండ్‌హెచ్‌ఓ దయానందస్వామి పేర్కొన్నారు. మండలంలోని ఎర్రగుంట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వ్యాక్సినేషన్ ప్రక్రియ, రికార్డులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తంచేసిన ఆయన సిబ్బంది జ్యోతి, రామారావు, కృష్ణయ్యలకు సోకాజ్ నోటీసులు జారీ చేశారు.

ధ్రువపత్రాలు పరిశీలన చేయించుకోండి

భద్రాచలం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఉపాధి కల్పనలో భాగంగా డ్రైవర్ సాధికారత పథకం కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ధ్రువపత్రాలను పరిశీలన చేయించుకోవాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇన్‌చార్జ్ ప్రాజెక్టు అధికారి రాజీవ్ గాంధీ హన్మంతు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 4న కొత్తగూడెం క్లబ్ నందు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరిశీలన కార్యక్రమం ఉంటుందని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ పత్రం, విద్యార్హతల ధృవీకరణ పత్రాలు తప్పకుండా తీసుకొని పరిశీలన చే యించుకోవాలని ఆయన కోరారు.

ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

ఆర్‌జేడీ డాక్టర్ డీ దర్జన్


డిజిటల్ లైబ్రరీని ప్రారంభిస్తున్న డాక్టర్ దర్జన్

భద్రాచలంటౌన్: విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని వరంగల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డి. దర్జన్ అన్నారు. బుధవారం ఆమె భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమై వారి అభిప్రాయాలు, అవసరాలను తెలుసుకున్నారు. విద్యార్థులు చొరవతో ధైర్యంగా తమ అవసరాలను అడిగి తీర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో, ఇష్టపడి చదువుకొని మంచి ఫలితాలను సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాలలోని డిజిటల్ లైబ్రరీని, బీఏ వింగ్ స్మార్ట్ క్లాసును ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సంద్రు గోపి చొరవతో కొనసాగుతున్న మధ్యాహ్న భోజనం నిర్వహణ తీరును ప్రశంసించారు.

జై బోలో 'మట్టి గణపయ్య'కి జై

- ఎంపీ బంజర్ యువకులే రూప శిల్పులు
- పర్యావరణ పరిరక్షణలో తాము సైతం

బూర్గంపాడు(పినపాక): పర్యావరణ హితమే పదివేలు అన్న మాటకు విలువ నిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో అనేక సంవత్సరాలుగా చేస్తున్న నవరాత్రి ఉత్సవాలకు ముగింపు పలికి మట్టి విగ్రహంతో పర్యావరణ పరిరక్షణలో తాము సైతం అంటూ ముందుకొచ్చారు బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర్‌కు చెందిన యువకులు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ప్లాస్టిక్ వంటి సామగ్రితో పర్యావరణానికి వాటిల్లే ముప్పు, పచ్చగా పదికాలాల పాటు అందరూ జీవించాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగిన యువకులు గత ఉత్సవాల కంటే భిన్నంగా 'గణపతి నవరాత్రి ఉత్సవాల'ను నిర్వహిస్తున్నారు మోరంపల్లి బంజర్‌కు చెందిన యలగందుల శ్రీనివాస్(చిన్నా), శంకరా చారి, సూర్యప్రకాష్‌లు, నాగేశ్వరరావులు. మట్టి విగ్రహం వాడితే తమ ప్రత్యేకత ఉండదని భావించిన వీరు, తామే రూపశిల్పులుగా మారి గణపతి విగ్రహ తయారీకి పూనుకోవడం విశేషం. విగ్రహ పటిష్టతకు మేలురకమైన మట్టిని ప్రత్యేకంగా తీసుకొచ్చి మూడు రోజుల పాటు కష్టపడి మూడు అడుగుల విగ్రహాన్ని తయారు చేశారు. అనంతరం పర్యావరణానికి హాని చేయని వివిధ రంగులను తీసుకొచ్చి అద్ది చూడముచ్చటి గణపయ్యను తయారు చేశారు.

ఘనంగా నవరాత్రుల పూజలు

తయారు చేసిన 'మట్టి గణపతి'ని గణేష్ ఉత్సవ కమిటీ పేరిట నవరాత్రుల పూజలను నిర్వహిస్తున్నారు. ఉదయం, సాయంత్రం అర్చకులచే సంప్రదాయ బద్ధంగా, శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. ప్రధాన రహదారికి పక్కనే ఉన్న ఈ మట్టి గణపయ్యను పలువురు దర్శించుకొని పూజలు నిర్వహించటం విశేషం. పర్యావరణ పరిరక్షణకు తమ వంతుగా మట్టి గణపతిని నెలకొల్పి పూజలు చేస్తున్న ఈ యువకులను, ఉత్సవ కమిటీని పలువురు అభినందిస్తున్నారు.


పూజలు చేస్తున్న భక్తులు


పూజలకు ముందు మట్టితో వినాయకుడిని తయారు చేస్తున్న యువకులు

గ్రూప్, క్లాస్-4 ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవాలి

కొత్తగూడెంఅర్బన్: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గార్ల, బయ్యారం, వాజేడు, వెంకటాపురానికి చెందిన వికలాంగులు (అంధులు, శారీరక వికలాంగులు)లు గ్రూప్, క్లాస్-4 ఉద్యోగాల నియామకానికి దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖాధికారి బి.ఝాన్సీలక్ష్మీబాయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్-4, క్లాస్-4 నియామకానికి ప్రత్యేక నోటిఫికేషన్ వెలువడిందని, గ్రూప్-4 నుంచి టైపిస్టు, జూనియర్ అసిస్టెంట్, జూనియర్ స్టెనో, ఎంపీహెచ్‌ఏ(ఫిమేల్), లైబ్రేరియన్, క్లాస్-4 నుంచి ఆఫీసు సబార్డినేటర్‌కు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హత, వయస్సు, ఇతర నిబంధనల కొరకు వెబ్‌సైట్ WWW.KHAMMAM. TELANG ANA.GOV.INలో చూసుకోవచ్చన్నారు. సంక్షేమ శాఖాధికారి, మహిళా, శిశు, వికలాంగుల కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

> ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో కేవలం తొమ్మిది నెలల్లోనే పూర్తిచేసిన భక్తరామదాసు ప్రాజెక్టు సైతం పాలేరు రిజర్వాయర్‌పై నిర్మించిందే. దీన్ని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాలుగు మండలాల పరిధిలోని 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది.


పాలేరు నిండాలంటే కావాల్సిన నీరు: 0.7 టీఎంసీలు

ప్రాజెక్ట్ రిపోర్టు

- **18,000** ఎకరాలు.. రిజర్వాయర్ వైశాల్యం
- **23** అడుగులు పూర్తిస్థాయి నీటిమట్టం
- **2.55** టీఎంసీలు నీటి నిలువ సామర్థ్యం
- **18.75** అడుగులు ప్రస్తుత నీటిమట్టం

పాలేరు.. పరవళ్లు

ఖమ్మం జిల్లాలోని 16 మండలాల పరిధి ఆయకట్టుకు జీవం



ఖమ్మం జిల్లా నుంచి వాకెపల్లి హన్మంతరెడ్డి :

పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఖమ్మం జిల్లాలోని 16 మండలాల ప్రజలకు జీవనాధారం. మత్స్యసంపదకు నెలవు. నాగార్జునసాగర్ ఎడమ కాలువను పాలేరుతోనే అనుసంధానం చేశారు. జిల్లాలో సాగర్ రెండో జోన్ ఇక్కడి నుంచే ప్రారంభమవుతుంది. ఖమ్మం నగర ప్రజలతోపాటు వందలాది గ్రామాల ప్రజల దాహార్తిని పాలేరు రిజర్వాయర్ తీరుస్తున్నది.

లక్షలాది ఎకరాలకు సాగునీరు




పాలేరు రిజర్వాయర్ నుంచి ఎడమ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. జిల్లాలో 16 మండలాల్లో 80 కిలోమీటర్ల మేర కాలువను నిర్మించారు. దీని ఆయకట్టు పరిధిలో 2.80 లక్షల ఎకరాల్లో వరి, మరో 3 లక్షల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగవుతున్నాయి. పాలేరు పాతకాలువ ద్వారా కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో వరి, చెరకు పంటలకు నీరిస్తున్నారు.

గేట్లు ప్రత్యేకం




ఇక రిజర్వాయర్‌కు ఏర్పాటు చేసిన గేట్లు ప్రత్యేకం. రిజర్వాయర్ నిండితే దానికి ఎటువంటి ప్రమాదం లేకుండా వాటంతట అవే పడిపోయేలా ఫాలింగ్ గేట్లు అమర్చారు.


కొన్నాళ్లుగా కష్టాలు: సాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌కు కొన్నేళ్లుగా సాగర్ జలాలు సకాలంలో చేరకపోవడంతో జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతాంగం ఇబ్బంది పడుతోంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగర్ పూర్తిస్థాయిలో నిండక పాలేరుకు నీళ్లు రావడం లేదు. దీంతో రబీకి క్రాప్ హాలీడే ప్రకటించిన సందర్భాలున్నాయి.



పట్టుబడిన గంజాయి కేజీల్లో..



జీఆర్‌పీ పరిధిలో కేసుల నమోదు





ఒడిశా నుంచి తెలుగు రాష్ట్రాలకు రవాణా

రైళ్లలో నిరంతర తరలింపు

రవాణాకు ప్రొఫెషనల్స్‌ను వినియోగిస్తున్న వైనం

వరుస పట్టివేతలు.. నార్కొటిక్స్ విభాగం ఆరా!



కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తూ వరంగల్ జీఆర్‌పీకి పట్టుబడిన ఒడిశాకు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు

> భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే కోణార్క్, సంబల్‌పూర్, నాగావళి, లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు నిత్యం ప్రయాణిస్తున్నారు. సాధారణ ప్రయాణికుల తరహాలో రైళ్లలో ఎక్కుతూ ట్రావెల్ బ్యాగుల్లో కేజీల కొద్దీ గంజాయిని తరలిస్తున్నారు. ఒక్క ట్రిప్పు గంజాయి సరఫరా చేస్తే రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు ట్రాన్స్‌పోర్టర్లకు గంజాయి వ్యాపారులు ఇస్తున్నారు. దీంతో ఒడిశాలో ఈ తరహా ట్రాన్స్‌పోర్టర్లు ఎక్కువయ్యారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన వస్తుండడంతో వరంగల్ నగరానికి చెందిన కొందరు కూడా ట్రాన్స్‌పోర్టర్ అవతారం ఎత్తారు.

గంజాయ్ ఎక్స్‌ప్రెస్..

ఇటీవల తెలంగాణ సర్కార్ గంజాయి, డ్రగ్స్ అక్రమ వ్యాపారంపై కన్నెర్ర చేయడంతో రైళ్లలో గంజాయి రవాణా చేస్తున్న వారు వరుసగా అరెస్టు అవుతున్నారు.



వరంగల్ నుంచి అలువాల సదాశివుడు:

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం జోరుగా సాగుతోంది. హైదరాబాద్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ద్వితీయ శ్రేణి పట్టణాలకు సైతం గంజాయి, డ్రగ్స్ వంటివి ఈజీగా చేరిపోతున్నాయి. ఇప్పటికే వేల సంఖ్యలో యువత మత్తుకు బానిస కావడంతో అక్రమార్కులు వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నారు. అయితే ముఖ్యంగా ఒడిశా నుంచి నిత్యం వందల కేజీల గంజాయి తెలుగు రాష్ట్రాలకు చేరిపోతున్నట్టు ఇటీవల పట్టివేతలను చూస్తే తెలుస్తోంది. ఒడిశా రాష్ట్రంతోపాటు, ఆంధ్రప్రదేశ్ విశాఖ ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో పండించిన గంజాయి పంటను శుద్ధి చేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ముంబైలకు తరలిస్తున్నారు. ఒడిశా నుంచి విశాఖపట్నం, విజయవాడ, కాజీపేట మీదుగా వచ్చే రైళ్లలో గంజాయి రవాణా నిత్యకృత్యమైంది.

పెరుగుతున్న పట్టివేతలు: జనవరి నుంచి ఇప్పటివరకు 14 కేసులు నమోదవగా 386 కిలోల గంజాయి పట్టుపడింది. జూలైలో నాలుగు కేసుల్లో వంద కిలోలకుపైగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడుతున్నందున ఈ మార్గం గుండా సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న రైళ్లలో తనిఖీలు నిర్వహిస్తే మేలు.

ఏసీ బోగీల్లోనూ..

గంజాయి రవాణా చేసే ట్రాన్స్‌పోర్టర్లు మొదట్లో జనరల్ బోగీల్లో ఎక్కువగా ప్రయాణించే వారు. జీఆర్‌పీ తనిఖీల్లోనూ జనరల్ బోగీల్లోనే గంజాయి ఆనవాళ్లు కనిపించేవి. కానీ గత కొద్ది రోజులుగా స్లీపర్‌క్లాస్, ఏసీ తరగతుల్లోనూ గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతుండటంతో రైల్వే వర్గాలు కలవరపడుతున్నాయి. తప్పని పరిస్థితిలో అన్ని బోగీల్లోనూ క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

'కోణార్క్'లో నిత్యం!

వరంగల్‌కు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లను విచారించడం ద్వారా రవాణా తీరుతెన్నులు వెలుగుచూశాయి. ఉత్తర, దక్షిణ భారతదేశానికి సెంటర్ పాయింట్‌గా కాజీపేట రైల్వే సబ్ డివిజన్ ఉంది. ఒడిశా, ఏపీ, తమిళనాడు రాష్ట్రాల మీదుగా నార్త్ ఇండియాకు వెళ్లే రైళ్లు ఈ మార్గం ద్వారానే వెళ్లాలి. దీంతో ఈ మార్గాన్నే గంజాయి స్మగ్లర్లు ఎన్నుకొని సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. ఈ మార్గంలో ఒడిశా నుంచి విజయవాడ, వరంగల్, హైదరాబాద్ మీదుగా ముంబై వెళ్లే రైళ్లలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఒక్కటే ప్రతీరోజు ప్రయాణిస్తుంది. మిగిలిన రైళ్లు వీక్లీ, బైవీక్లీగా ఉన్నాయి. దీంతో స్మగ్లర్లు గంజాయి రవాణాకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను అధికంగా ఉపయోగించుకుంటున్నారు.

కుటుంబ సభ్యులుగా నటిస్తూ..



విశాఖపట్నం– విజయవాడ– కాజీపేట– బల్లార్షా రైల్వే మార్గం గంజాయి అక్రమ రవాణాకు కారిడార్‌గా మారింది. సాధారణ ప్రయాణికుల మాదిరిగా రైలెక్కి బ్యాగుల్లో గంజాయి సరఫరా చేస్తున్నారు. తరలించాల్సిన గంజాయి ఎక్కువగా ఉంటే స్త్రీ, పురుషులు కుటుంబ సభ్యుల్లా నటిస్తూ నాలుగైదు బ్యాగుల్లో తరలిస్తున్నారు. గంజాయి రవాణా వ్యవస్థీకృతం కావడంతో జీఆర్‌పీ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఫలితంగా కోణార్క్‌లో నిత్యం ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతున్నారు.

గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు ఉపయోగిస్తున్న రైళ్లు : కోణార్క్, లోకమాన్య తిలక్, సంబల్‌పూర్, నాగావళి ఎక్స్‌ప్రెస్ రైళ్లు..

ఉద్యోగ విరమణ.. స్వచ్ఛందం

60 ఏళ్లు దాటిన అంగన్‌వాడీలకు అవకాశం

- రెండు జిల్లాల్లో 300 మంది చొప్పున అర్హులు
- టీచర్లకు రూ.60 వేలు, ఆయాలకు రూ.30 వేలతో సెటిల్‌మెంట్



అంగన్‌వాడీ టీచర్లు(ఫైల్)



భద్రాద్రి జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం

ఖమ్మం/కొత్తగూడెంఅర్బన్:

అరవై ఏళ్ల పైబడిన అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లకు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వయోభారం రీత్యా పనులు చేయలేకపోతున్న 60 ఏళ్లకు పైబడిన ఆయాలు, టీచర్లకు.. నిర్బంధ ఉద్యోగ విరమణ కాకుండా.. ఇష్టమైన వారు మాత్రమే ఉద్యోగ విరమణ పొందాలని సూచించింది. కాగా 1972, అక్టోబర్ 2న అంగన్‌వాడీ వ్యవస్థ ప్రారంభమైంది. తొలుత ఏడో తరగతి, ప్రస్తుతం పదో తరగతి ఉత్తీర్ణత ప్రామాణికంగా పెట్టారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 1,605 అంగన్‌వాడీ కేంద్రాలు, 291 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. 1,896 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 1,605 అంగన్‌వాడీ ఆయాలు పనిచేస్తున్నారు. వీరిలో 60 ఏళ్ల వయసు దాటిన వారు దాదాపు 300 మంది ఉంటారని అంచనా. పదవీ విరమణ పొందే టీచర్లకు రూ.60వేలు, ఆయాలకు రూ.30వేలు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

భద్రాద్రిలోనూ 300 మంది..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 11 ఐసీడిఎస్ ప్రాజెక్టులుండగా అందులో 2060 అంగన్‌వాడీ సెంటర్లున్నాయి. ఇందులో 962 మినీ అంగన్‌వాడీ సెంటర్లు ఉండగా, 2000 మంది టీచర్లు, 1950 మంది ఆయాలు పని చేస్తున్నారు. ప్రస్తుతం వీరిలో దాదాపుగా 300 మందికి పైగా టీచర్లు, ఆయాలు 60 సంవత్సరాలకు దగ్గరగా ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది మార్చి నెల కల్లా 60 సంవత్సరాలుపై పడే వారి సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు ఐసీడీఎస్ రికార్డుల ప్రకారం తెలుస్తోంది.

ఎన్నడూలేని విధంగా..

ఐసీడీఎస్ ప్రాజెక్టు, అంగన్‌వాడీ సెంటర్లు ప్రారంభమైన నాటి నుంచి ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా సెటిల్మెంట్ కింద 60 సంవత్సరాలు పైగా బడిన వారికి కొంత నగదును ఇచ్చి పదవీ విరమణ ఇచ్చేందుకు కసరత్తు చేస్తోంది. అంగన్‌వాడీ టీచర్, ఆయాలు ఆరోగ్యం సహకరించే వరకు ఉద్యోగం చేసి అనంతరం స్వచ్ఛందంగా పదవీ విరమణ పొందేవారు. ఎన్నో ఏళ్లుగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సేవలందిస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అంగన్‌వాడీ టీచర్లు ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే నూతన సెటిల్మెంట్ ప్రక్రియ ద్వారా అందించే నగదును రూ. 6లక్షలకు పెంచి, ఉద్యోగులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్‌వాడీ యూనియన్ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో పాటుగా అంగన్‌వాడీ టీచర్ల, ఆయాలకు ఇక నుంచి పీఎఫ్‌ను కట్ చేయడంతో పాటుగా, పింఛన్ రూ.3 వేలను అందించాలని కోరుతున్నారు.

ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం వివరాలు సేకరిస్తాం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టనున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల స్వచ్ఛంద పదవీ విరమణకు సంబంధించి ఇంత వరకు ఎటువంటి గైడ్ లైన్స్ రాలేదు. గైడ్‌లైన్స్ వచ్చిన వెంటనే ప్రాజెక్టుల వారికి టీచర్లు, ఆయాల వివరాలను సేకరిస్తాం. 60 సంవత్సరాలు దాటిన వారికి సెటిల్మెంట్ చేసే పథకంతో టీచర్లు, ఆయాలకు మేలు జరిగే అవకాశముంది.

–ఝాన్సీలక్ష్మీ బాయి, ఐడీడీఎస్ పీడీ

ప్రసవ వేదన



సత్తుపల్లిలోని సీమాంక్ సెంటర్

- సీమాంక్‌లో డాక్టర్ పోస్టులు ఖాళీ
- సత్తుపల్లి ఏరియా ఆస్పత్రిలో గర్భిణులకందని వైద్యం

సత్తుపల్లిటౌన్: కొత్త హంగులతో భవనం.. ఆధునిక పరికరాలు.. ప్రసవాల ప్రోత్సాహానికి కేసీఆర్ కిట్లు.. ఇలా ప్రభుత్వం అన్ని సదుపాయాలు ఉన్నాయి. కానీ వైద్యం అందించి డాక్టర్ల లేరు. దీంతో సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య తగ్గుతోంది. కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రభుత్వం జనవరిలో ప్రకటించినప్పటి నుంచి మే నెల వరకు గర్భిణులతో కిటకిటలాడిన ఈ ఆస్పత్రి గైనకాలజిస్ట్, పిల్లల వైద్యులు, సరిపడా వైద్య సిబ్బంది లేకపోవటంతో సేవలు మందగించాయి. గతంలో నెలకు 120 వరకు ప్రసవాలు జరిగేవి. ప్రస్తుతం నెలకు 20 ప్రసవాలు మాత్రమే జరుగుతున్నాయి.

గైనకాలజిస్ట్ లేక..

సత్తుపల్లి ఏరియా ఆస్పత్రికి అనుబంధంగా 2007లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సీమాంక్ సెంటర్‌ను మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. ప్రసవాలు, బాలింతల కోసం ఆధునిక హంగులతో ప్రత్యేకంగా కాన్పులగదిని సిద్ధం చేశారు. ఆస్పత్రి గైనకాలజిస్ట్ బి.విజయలక్ష్మిని వర్క్ ఆర్డర్‌తో ప్రభుత్వం కొత్తగూడెం ఆస్పత్రికి పంపించింది. ఇక్కడ గైనకాలజిస్ట్ లేకపోవడంతో ఆస్పత్రిలో ప్రసవాలపై ప్రభావం పడింది.

250 నుంచి 100కు..

నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన సత్తుపల్లి ఏరియా ప్రభుత్వాస్పత్రికి సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, చంద్రుగొండ, దమ్మపేట, అశ్వారావుపేట, వేంసూరు, ములకలపల్లి, పశ్చిమగోదావరిజిల్లా చింతలపూడి, కృష్ణాజిల్లా విస్సన్నపేట ప్రాంతాల నుంచి గర్భిణులు ఎక్కువగా వస్తుంటారు. జూన్ నెల వరకు గర్భిణుల ఓపీ రోజుకు 250 నుంచి 300 వరకు ఉండేది. ప్రస్తుతం 100 లోపే ఉంటుంది. అయితే గైనకాలజిస్ట్, చంటి పిల్లలను పుట్టిన వెంటనే పరీక్షించే పిల్లల వైద్యులు ప్రధానంగా లేకపోవడంతో గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

హైరిస్క్ కేసులు వెనక్కే..

గర్భిణులు రక్తహీనత, థైరాయిడ్, హైపర్‌టెన్షన్, ఫిట్స్, వంటి లక్షణాలతో బాధపడుతుంటారు. ఇటువంటి హైరిస్క్ కేసులను డెలివరీ చేయ్యాలంటే గైనకాలజిస్ట్, ఎనస్తీషియా, పిడియాట్రీషియన్ వైద్యుల పర్యవేక్షణ అవసరం. ఈ పోస్టులు ప్రస్తుతం లేకపోవటంతో జూన్‌లో 9 మంది గర్భిణులు, జులైలో 12 మంది, ఆగస్టులో 17 మందిని రెఫర్ చేయాల్సి వచ్చింది. ప్రసవం కోసం వచ్చిన గర్భిణులను ఆస్పత్రిలో వైద్య సదుపాయాలు లేవని ఖమ్మం ఆస్పత్రికి రెఫర్ చేయటంతో వ్యయప్రయాసాలు పడుతున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సంబంధిత వైద్యులను, వైద్య సిబ్బందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం



ఆస్పత్రిలో ప్రసవాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం. సీనియర్ గైనకాలజిస్ట్, వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటి భర్తీపై ఉన్నతాధికారులకు నివేదించాం. రెండు, మూడు నెలలుగా ఇక్కడ ప్రసవాల సంఖ్య తగ్గిపోతోంది.

–డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్, సత్తుపల్లి

ఆస్పత్రిలో ఖాళీలు

హోదా	ఖాళీల సంఖ్య
గైనకాలజిస్ట్	1
అనస్థీయన్	1
పిల్లల డాక్టర్	1
ఆపరేషన్ థియేటర్	
అసిస్టెంట్లు	2
స్టాఫ్ నర్సులు	8

నెల	ప్రసవాల సంఖ్య
ఏప్రిల్	66
మే	83
జూన్	57
జులై	25
ఆగస్టు	19



ఖాళీగా ఉన్న బెడ్లు



ఆధునిక హంగులతో కాన్పుల గది

భద్రాద్రి కొత్తగూడెం | గురువారం | ఆగస్టు | 31 | 2017 సాక్షి

వేజ్‌బోర్డుపై సందిగ్ధం

- బుధవారం రాత్రి వరకు రాంచీలో కొనసాగిన చర్చలు
- కొత్తగా ఏడు రోజుల పనివిధానం ప్రతిపాదించిన యాజమాన్యం
- ససేమిరా అంటున్న జాతీయ కార్మిక సంఘాలు

తొమ్మిదో వేతన ఒప్పందం 01-07-2011 తేదీ నుంచి 30-06-2016వ తేదీ వరకు అమలు జరిగింది. కార్మికుల, ఉద్యోగుల వేతనాలు 25 శాతం పెంచి చెల్లించారు. 01-07-2016వ తేదీ నుంచి పదో వేతన ఒప్పందం అమలు కావాల్సి ఉంది.

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): దేశంలోని బొగ్గు రంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న గని కార్మికుల వేతనాలు, అలవెన్స్‌ల పెంపు విషయంలో సందిగ్ధం నెలకొంది. పదో వేతన ఒప్పందం అమలు కోసం జాతీయ కార్మిక సంఘాలు, కోలిండియా యాజమాన్యం మధ్య ఇప్పటి వరకు జైపూర్, కేరళ, ఢిల్లీ, కోల్‌కతా రాంచీలలో ఎనిమిది సార్లు చర్చలు జరిగాయి. అన్నిసార్లూ అర్ధంతరంగానే ముగిశాయి. ఇప్పటి వరకు చర్చించిన అంశాలపై డ్రాఫ్ట్ తయారు చేసి కార్మిక సంఘాల ముందు ఉంచారు. దీనికి జాతీయ కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్, బీఎంఎస్‌లు అంగీకరిస్తే ఈ నెల 31న(నేడు) పదో వేతనం ఒప్పందం కుదరనుంది.

యాజమాన్య వైఖరిపై కార్మిక సంఘాల ఆగ్రహం

ఏడు రోజుల పనివిధానం అమలు చేయాలని ప్రయత్నిస్తుండగా జాతీయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కార్మిక సంఘాల డిమాండ్లు అంగీకరించాలంటే, ఈ విధానానికి ఒప్పుకోవాలని ముడి పెడుతోంది. యాజమాన్యం పట్టు వీడకపోతే కార్మిక సంఘాలు ఒప్పందానికి అంగీకరించని పరిస్థితి నెలకొంది. ఏడో రోజుల పనివిధానమంటే శ్రమ దోపిడేనని, అవసరమైతే సమ్మెకు దిగుతామని కొన్ని జాతీయ కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఈ నెల 24, 25 న జరిగిన చర్చల్లో ప్రధానంగా ఏడు రోజుల పని విధానం, ఇంటి కిరాయి, అటెండెన్స్ బోనస్, అండర్ గ్రౌండ్ అలవెన్సును వాస్తవ హాజర్లతో ముడిపెట్టడం వంటి పలు అంశాలను జాతీయ సంఘాలు అంగీకరించలేదు. ఏడు రోజుల పని విధానం ఒప్పుకుంటే కంపెనీకి రూ. 1100 కోట్లు మిగులుతాయని, అటువంటి క్రమంలో 20 శాతం ఎంజీబీని ఇవ్వగలమని యాజమాన్యం వెల్లడించగా యూనియన్‌లు నిరాకరించాయి. యాజమాన్యం దీంతో ఈనెల 29, 30వ తేదీల్లో మరో మారు డ్రాఫ్ట్ కమిటీ సమావేశం రాంచీలో నిర్వహించింది. చర్చల వివరాలు ఇంకా తెలియరాలేదు. డ్రాఫ్ట్ కమిటీలో తయారు చేసిన డిమాండ్లపై తుది చర్చల అనంతరం కోల్‌కతాలో ఈనెల 31న జేబీసీసీఐ సమావేశం నిర్వహించి 10వ వేతన ఒప్పందంపై పూర్తిస్థాయి ఎంఓయూ నిర్వహిస్తామని కోల్ ఇండియా లిమిటెడ్ ప్రకటించింది.

జాతీయ సంఘాల ప్రధాన డిమాండ్లు

1. కనీస వేతనం 50 శాతం పెంపు
2. ఇంక్రిమెంట్ రేటు 6 శాతం పెంపు
3. డీఏ 100 శాతం న్యూట్రలైజేషన్
4. అండర్‌గ్రౌండ్ అలవెన్సు పెంపు
5. ఇంటి అద్దె పెంపు కొత్త బేసిక్‌పై 10 శాతం పెంపు
6. లీవుల పరిమితిని పెంచాలి
7. ఎల్‌టీసీ, ఎల్‌ఎల్‌టీసీల పెంపు
8. వలంటరీ రిటైర్‌మెంట్ స్కీం కొనసాగింపు
9. 40 శాతం పెన్షన్ పెరుగుదల
10. గ్రాట్యూటీపై సీలింగ్ రూ.10 లక్షల నుంచి 20 లక్షలకు పెంపు
11. రిటైర్డ్ కార్మికులకు మెడికల్ సదుపాయం
12. నూతన భూగర్భ గనుల ఏర్పాటు
13. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలను పెంచి పర్మనెంట్ చేయాలి.

ఇప్పటివరకు చర్చించిన అంశాలపై డ్రాఫ్ట్ నోటు ఇలా..

- 10వ వేతన ఒప్పందం 01.07.2016 నుంచి ఐదేళ్ల పాటు కొనసాగుతుంది.
- 9వ వేతన ఒప్పంద కాలంలో ఉన్న వారందరికి దీని పరిధిలోకి వస్తారు.
- కనీస పెరుగుదల 30.06.2016న ఉన్న బేసిక్+ఎస్‌డీఏ+వీడీఏ+10 శాతం అటెండెన్స్ బోనస్ మీద 20 శాతం ఉంటుంది.
- 100 శాతం డీఏ న్యూట్రలైజేషన్ చేస్తారు.
- యాన్యువల్ ఇంక్రిమెంట్ బేసిక్ వేతనం మీద 3 శాతం ఉంటుంది.

అలవెన్సులు.

ఎ)అండర్ గ్రౌండ్ అలవెన్సు: 30.06.2016 ఉన్న బేసిక్ మీద 12.5 శాతం లెక్కించి దాని మీద 20 శాతంకలిపి వచ్చిన అమౌంట్ ఫ్రీజ్, అదేఅమౌంట్‌ను 10వ వేతన ఒప్పంద కాలంలో చెల్లిస్తారు.

బీ)స్పెషల్ అలవెన్సు 4శాతం: 01.07.2016న ఉన్న బేసిక్ మీద 4 శాతం లెక్కించి వచ్చిన అమౌంట్‌ను ఫ్రీజ్ చేసి అదే మొత్తం 10వ వేతన ఒప్పంద కాలంలో చెల్లిస్తారు.

సీ)ఇంటి కిరాయి: రూరల్ ఏరియాలో 2శాతం 01.07.2016లో ఉన్న బేసిక్ మీద లెక్కించి ఫ్రీజ్ చేసి అదే మొత్తం 10వ వేతన ఒప్పంద కాలంలో చెల్లిస్తారు.

డీ) స్పెషల్ డియర్‌నెస్ అలవెన్స్: బేసిక్ మీద 1.795 శాతం ఉంటుంది.

ఈ) ఇతర అలవెన్సులు 30.06.2016న ఏవిధంగా ఉన్నాయో అదే విధంగా 10వ వేతన ఒప్పంద కాలంలో చెల్లిస్తారు.

సోషల్ సెక్యూరిటీ స్కీం..

కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం స్థిరీకరణ మీద వేసిన కమిటీ రెకమండ్ చేసినట్లుగా రివైజ్డ్ చేసిన బేసిక్, వీడీఏ మీద యాజమాన్యం 7 శాతం చెల్లిస్తుంది. కార్మికుడి నుంచి మరో 7 శాతం రికవరీ చేస్తుంది.

కార్మిక హక్కులు పోగొట్టిన ఏఐటీయూసీ

హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్



మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

గోదావరిఖని(పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో హక్కులను పోగొట్టింది ఏఐటీయూసీ కార్మిక సంఘమేనని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్ ఆరోపించారు. బుధవారం జీడీకే-1వ గనిపై ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. గోల్డెన్ షేక్ హ్యాండ్ పేరుతో 22 వేల మందిని ఇంటికి పంపించిన ఘనత ఏఐటీయూసీదేనని విమర్శించారు. ఆస్పత్రులను మూసివేయించిందని, అండర్‌గ్రౌండ్ గనుల మూసివేత, ప్రైవేటీకరణ జరిపించిందన్నారు. నాయకులు యాదగిరి సత్తయ్య, షబ్బీర్ అహ్మద్, కనవేణి బాలయ్య, కన్నం సత్యనారాయణ, కొల్లూరి బాలయ్య, గోరుపాటి ఆనంద్, బి.మోహన్, కోండ్ర శంకర్, బండారి సాగర్, గౌహార్‌బేగ్, తూడి రామస్వామి, జూపాక రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

బేషరతుగా డిపెండెంట్ ఉద్యోగాలివ్వాలి



దీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మందమర్రి(మంచిర్యాల జిల్లా): షరతులు లేకుండా సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు అమలు చేయాలని సింగరేణి డిపెండెంట్ యువసేన అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్ డిమాండ్ చేశారు. వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరవధిక నిరహార దీక్షలు ప్రారంభించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడారు. సభ్యులు కందుల వెంకటేశ్, బరిగల సతీష్, జాన రాజ్‌గౌడ్, ముంజం రాకేష్, కోమ్ము సమ్మయ్య, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. దీక్షలకు వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు వొడ్నాల సతీష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సంగి సంతోష్, టీడీపీ చెన్నూరు నియోజక వర్గ ఇన్‌చార్జి దుర్గం నరేష్, దళిత బహుజన పార్టీ కన్వీనర్ చీర్ల సత్యం, తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజ్, సీపీఐ నాయకులు సంఘీభావం తెలిపారు.

665 పోస్టులు.. 47వేల దరఖాస్తులు

బదిలీ వర్కర్ల దరఖాస్తుకు మూడు రోజులే గడువు



దరఖాస్తు చేసుకునేందుకు బారులుదీరిన అభ్యర్థులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో బదిలీ వర్కర్ల పోస్టులకు దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. 665 ఖాళీలు ఉండగా ఈ నెల 30వ తేదీ వరకు 47 వేల దరఖాస్తులు వచ్చాయి. గిరిజన బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి ఇటీవల సింగరేణి యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.

పదో తరగతి అర్హతతో నియమించే ఈ పోస్టులకు ఆగస్టు 7వ తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. సెప్టెంబర్ 2వ తేదీ వరకు గడువు ఉంది. దరఖాస్తుదారులు తమ హార్డ్ కాపీలను సెప్టెంబర్ 12వ తేదీలోగా సమర్పించవచ్చు. దరఖాస్తుల స్క్రూట్నీ, సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు రెండు నెలల సమయం పట్టే అవకాశం ఉందని, అనంతరం పరీక్ష తేదీ నిర్ణయిస్తామని సింగరేణి అధికార వర్గాలు తెలిపాయి.

యాజమాన్యం వినకపోతే సమ్మెకు వెనుకాడం

సీఐటీయూ అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి



మాట్లాడుతున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): ఈ నెల 31న జరిగే పూర్తిస్థాయి జేబీసీసీఐ సమావేశంలో కార్మికులకు వ్యతిరేకంగా ఒప్పందం ఉంటే తాము పూర్తిగా వ్యతిరేకిస్తామని సీఐటీయూ అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. ఈవిషయంలో యాజమాన్యం వినకుంటే సమ్మెకు కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌భవన్‌లో ఏరా ్పటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సింగరేణిలో గెలుపొం దిన జాతీయ యూనియన్ ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, హెచ్‌ఎంఎస్ కార్మికులను మోస ం చేశాయని విమర్శించారు. కొమురయ్య, హన్మంతు, తిరుపతి, కొమురయ్య, విజయ్‌కుమార్‌రెడ్డి, సుధాకర్, అహ్మద్ పాషా, ప్రభాకర్, నాగేశ్వర్‌రావు, గోపాల్, లక్ష్మయ్య, రాజయ్య పాల్గొన్నారు.

‘పంచాయతీ’కి సిద్ధంగా ఉండాలి

సాక్షి ప్రతినిధి, ఖమ్మం:

సన్నాహక సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి


మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి, చిత్రంలో కలెక్టర్లు లోకేష్ కుమార్, రాజీవ్‌గాంధీ

పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వి.నాగిరెడ్డి అన్నారు. బుధవారం టీటీడీసీ సమావేశ మందిరంలో ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు అవినీతి, అక్రమాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. ఇందు కోసం పటిష్ట ప్రణాళికతో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుత స్థానిక సంస్థల గడువు 2018 ఆగస్టులో ముగుస్తుందన్నారు. రెండు జిల్లాల్లో అందుబాటులో ఉన్న బ్యాలెట్ బాక్స్‌లు, ఈవీఎంలు, ఎన్నికల నిర్వహణ సిబ్బంది శాంతి భద్రతల పరిరక్షణకు పని చేసే పోలీస్ అధికారుల వివరాలను ముందుగానే సమర్పించాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల జాబితా, ఓటర్ల జాబితా జనవరి 2018కంటే ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాల పునర్విభజన జరిగినందున ఎన్నికల నిర్వహణ ఆయా జిల్లాల పాలనాధికారులు తమ వనరుల ఆధారంగా ఎన్ని విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తారనే సమాచారాన్ని అందించాలన్నారు. ఇరు జిల్లాల గ్రామ పంచాయతీలు, పంచాయతీల్లో విలీనమైన తండాలు, బ్యాలెట్ బాక్స్‌లు, పోలింగ్ కేంద్రాల పూర్తి వివరాలను ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని తెలిపారు.

ఖమ్మం జిల్లా కలెక్టర్ డీఎస్.లోకేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో గతంలో జరిగిన విధంగానే మూడు విడతల్లో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లాలో 7,59,470 మంది ఓటర్లు ఉన్నారని, 1,495బ్యాలెట్ బాక్స్‌లు, 337 ఈవీఎంలు సిద్ధంగా ఉన్నాయన్నారు. జనవరి 2018 నాటికి ఓటర్ల జాబితా సవరణను పూర్తి చేస్తామని చెప్పారు. స్థానిక సంస్థల విధులకు జిల్లాలో సుమారు 6,500మంది సిబ్బందిని, సుమారు 1300మంది పోలీస్ యంత్రాంగాన్ని నియమించనున్నట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తండాలు గ్రామ పంచాయతీలుగా విలీనమైనందున గతంలో ఉన్న 2,292వార్డులకు గాను ప్రస్తుతం 3,500 వార్డుల అయ్యాయని, జిల్లాలోని మానవ వనరులు, రక్షణ సిబ్బందిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో 4 విడతలుగా ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ అంబర్‌కిషోర్‌ఝా, శిక్షణ కలెక్టర్ హన్మంతు కొడింబా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి అశోక్‌కుమార్, సహాయ కార్యదర్శులు జయసింహారెడ్డి, విష్ణుప్రసాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల జాయింట్ కలెక్టర్లు వినయ్‌కృష్ణారెడ్డి, రాంకిషన్, జెడ్పీ సీఈఓ మారుపాక నాగేష్, డీఆర్వో శివ శ్రీనివాస్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల డీపీవోలు శ్రీనివాసరెడ్డి, ఆర్‌ఏఎస్పీ లత, ఏసీపీలు గణేష్, ఇస్మాయిల్, సురేష్, ఇరు జిల్లాల ఆర్డీఓలు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఓటరు జాబితా తయారీపై ఎన్నికల అధికారులు శిక్షణనిచ్చారు.

రాజకీయాలకతీతంగా రైతు సమాఖ్యలు

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

ఖమ్మంరూరల్: రాజకీయాలకు అతీతంగా రైతు సమాఖ్యలు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం నాయుడుపేటలో గల రామలీల ఫంక్షన్‌హాల్ జరిగిన పాలేరు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి రైతుకూ ఎకరాకు రూ.4 వేలు అందించేందుకు ప్రభుత్వం భూమి రికార్డులన్నీ సరి చేయాలని నిర్ణయించిందన్నారు. భవిష్యత్‌లో రైతులు ఎవరికీ దణ్ణం పెట్టకుండా తమ భూమి హక్కులను కలిగి ఉండాల రికార్డుల ప్రక్షాళన జరుగుతుందన్నారు. రూ.లక్ష వ్యయంతో 6 వేల మెగావాట్ల విద్యుత్ తయారీ చేయనున్నట్లు తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 6లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు చేపట్టిన సీతారామ ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. కృష్ణానది నీళ్ల అందని విషయాన్ని దృష్టిలో పెట్టుకుని గోదావరి నీటిని వినియోగించుకోవాలని ప్రభుత్వం గోదావరిపై ఎత్తిపోతల పథకాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు.

ఇరిగేషన్ బడ్జెట్ రూ.50వేల కోట్లు

దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.50వేల కోట్లు కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని తెలిపారు. కోటి ఎకరాలకు సాగునీరు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. ఇంటింటికీ తాగునీరు అందించేందుకు రూ.47వేల కోట్లతో మిషన్ భగీరథ పనులు చేపట్టినట్లు తెలిపారు. వచ్చే ఉగాది నాటికి కచ్చితంగా ఇంటింటింకీ నల్లా ద్వారా మంచినీరు అందిస్తామన్నారు. మండలానికో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు.

దిక్కుతోచని స్థితిలో కాంగ్రెస్

ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసిన కాంగ్రెస్ నేతలకు దిక్కుతోచడంలేదన్నారు. ఇంతకాలం కాంగ్రెస్ పాలనలో కష్టాలు అనుభవించిన ప్రజలను ఆదుకునేందుకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే, ప్రతీ పనికి అడ్డుతగులుతున్నారని, వారికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంఎల్‌సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బుడాన్‌బేగ్, జెడ్పీ ఛైర్‌పర్సన్ పడిపల్లి కవిత, డీసీసీబీ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, కూసుమంచి ఎంపీపీ రామసహాయం వెంకటరెడ్డి, ఆత్మ కమిటీ ఛైర్మన్ మద్ది మల్లారెడ్డి, నాయకులు పోట్ల నాగేశ్వరరావు, రామసహాయం బాలక్రిష్ణారెడ్డి, సాధు రమేష్‌రెడ్డి, బెల్లం వేణు, సుధాకర్‌రెడ్డి, వెన్నపూసల సీతారాములు, బోడా మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న ఉద్యోగుల ఉద్యమం



ఖమ్మంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు



సీపీఎస్ రద్దు చేయాలని నినదిస్తున్న ఉద్యోగులు



కొత్తగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

- సీపీఎస్ రద్దు చేయాలని కొనసాగుతున్న ఆందోళనలు
- రేపు రెండు జిల్లాల్లో వేల మంది ఉద్యోగుల సామూహిక సెలవు

ఖమ్మంసహకారనగర్,కొత్తగూడెం,అశ్వాపురం: సీపీఎస్(కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం) రద్దు చేయాలని ఉద్యోగులు చేపట్టిన ఉద్యమం ఊపందుకుంది. టీఎన్‌జీవోస్, టీజీఓస్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రెండు జిల్లాల వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించారు. సెప్టెంబర్ 1న ‘ఖిలాపత్ దివస్’ పేరిట శుక్రవారం ‘సామూహిక సెలవు’లకు దిగుతామని ప్రకటించారు. ‘సీపీఎస్ అంతం– ప్రభుత్వ ఉద్యోగుల పంతం’ నినాదంతో ముందుకుసాగుతున్నారు. సామాజిక, ఆర్థిక భద్రతలేని పింఛన్ విధానం వద్దని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఆందోళనకు మద్దతు పలికింది. పాత పెన్షన్ విధానాన్ని అవలంబించాలని, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ బుధవారం జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టారు. కొత్తగూడెం కేంద్రంలో పోస్టాఫీస్ సెంటర్ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. సీపీఎస్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న జిల్లా వ్యాప్తంగా ‘ఖిలాపత్ దివస్’పేరిట ‘సామూహిక సెలవు’లకు దిగుతున్నట్లు జిల్లా నాయకులు ప్రకటించారు. జిల్లా కేంద్రం కొత్తగూడెంలో ‘పాత పెన్షన్ సాధనకు ధర్మ దీక్ష’ను చేపడుతున్నట్లు తెలిపారు. దీనికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు మద్దతును ప్రకటించాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుమారు 4వేలకు పైగా ఉద్యోగులు సీపీఎస్ విధానంతో నష్టపోతున్నారని తెలిపారు. సీపీఎస్ ఉద్యోగ సంఘ జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాసరెడ్డి, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా నాయకులు సంగం వెంకటపుల్లయ్య పాల్గొన్నారు. అశ్వాపురంలో జరిగిన కార్యక్రమంలో టీఎస్‌పీసీఎస్‌ఈఏ జిల్లా కార్యదర్శి బీ వీరన్న మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాటం సాగిస్తామన్నారు. ఉద్యోగులు మరణిస్తే కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు.

ఖమ్మంలో..

ఉద్యోగులకు నష్టం చేకూర్చే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నగరంలో ద్విచక్ర వాహన ర్యాలీలు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఆయా ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుంచి నగరంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల జేఏసీ ఛైర్మన్ పి.రామయ్య, కోకన్వీనర్ శ్రీనివాసరెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి వేల్పుల విజేత మాట్లాడారు. వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు కోడి లింగయ్య, మల్లెల రవీంద్రప్రసాద్, సత్యనారాయణ, వల్లోజి శ్రీనివాసరావు, ఆర్‌వీఎస్ సాగర్, దుర్గాప్రసాద్, శ్రీకాంత్, రమణయాదవ్, బుల్లెటు శ్రీను, బాలకృష్ణ, కిషన్, నిర్మల, పుల్లమ్మ, నిరంజన్, దస్రు, ఎం.శ్రీనివాసరెడ్డి, కిషోర్‌రెడ్డి, రామకృష్ణ, కారుమంచి శ్రీనివాసరెడ్డి, బోడేపుడి రంజిత్‌కుమార్, సునీల్‌రెడ్డి, శేషప్రసాద్, నవాబ్ పాషా, రమేష్, కె.అచ్చయ్య, నాగేశ్వరరావు, పెన్షనర్ల పండరీనాథ్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలోనూ ఆందోళనలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కారుమంచి శ్రీనివాసరావు, గరికె ఉపేందర్‌రావు, సున్నం రామారావు, షేక్ నాగుల్‌మీరా, బంకా భాస్కర్, నరేంద్రప్రసాద్, నర్సింహారావు, తాటి ఇందిర, ధరావత్ భాస్కర్ పాల్గొన్నారు.



వెండితెర



తెలుగు:
నేనే రాజు నేనే మంత్రి: మహేశ్వరి, ఎ/సి, డీటీ ఎస్ (కొత్తగూడెం), ఆనందో బ్రహ్మ: విశ్వరూపా, డీటీఎస్ (కొత్తగూడెం). ఫిదా: దుర్గా, ఎ/సి, డిటిఎస్ (కొత్తగూడెం), జయ జానకి నాయక : శ్రీవెంకటేశ్వర, (పాల్వంచ), జయ జానకి నాయక: శ్రీపూర్ణ (కొత్తగూడెం), వివిఐ 2 వేణుగోపాల్ (పాల్వంచ), అర్జునరెడ్డి: శాంతి, (పాల్వంచ), లై: పరమేశ్వరి (కొత్తగూడెం)

హామీలను నెరవేర్చాలి

పాల్వంచ: కేటీపీఎస్ కర్మాగారాల నిర్మాణ సమయంలో ప్రజాభిప్రాయ సేకరణలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీతారంపట్నం వాసులు టీఎస్ జెన్‌కో డైరెక్టర్ సీ.రాధా కృష్ణ, సీత సమ్మయ్య, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ రవిశంకర్‌లకు బుధవారం వినతి పత్రాలను అందించారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మానస అకాడమీ డైరెక్టర్ టి.ప్రభుకుమార్, నామా ప్రసాద్, కాల్వ సర్వేష్, కె.వెంకన్న, బి.వెంకటేశ్వర్లు, నామా వినోద్, కె.దుర్గ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

పాల్వంచరూరల్: పాండురంగాపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో బుధవారం విద్యార్థులకు దుస్తులను పంపిణీచేసినట్లు పాఠశాల హెచ్ఎం. ప్రభాకర్‌రావు తెలిపారు. మొదటి తరగతినుంచి ఐదవతరగతి వరకు చదువుకునే విద్యార్థులకు విద్యాకమిటీ చైర్మన్ మార్గం వెంకన్న పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

7, 8 తేదీల్లో జోనల్ స్థాయి క్రీడా పోటీలు

పాల్వంచ: స్థానిక టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల నందు పాల్వంచ జోన్ స్థాయి క్రీడా పోటీలను సెప్టెంబర్ 7, 8 తేదీల్లో నిర్వహించనున్నట్లు జోనల్ క్రీడల కన్వీనర్ రాజుమొగిలి తెలిపారు.
బుధవారం జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతుఊ 7న బాలురకు, 8న బాలికలకు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో పీఈటీలు ఆళ్ల రవికుమార్, ప్రేమ్‌కుమార్, పుట్టా శంకరయ్య, వీరు నాయక్, రేవతి దేవి పాల్గొన్నారు.

రేపటి ధర్నాను జయప్రదం చేయండి

చుంచుపల్లి:
సెప్టెంబర్ 1న సీపీఎస్ విధానాన్ని రద్దు కోరుతూ కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న ధర్నాలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు బి. రాజు, బి.రాందాస్‌లు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని ధర్నా

చుంచుపల్లి: ఉపాధికూలీల పెండిగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని కోరుతూ వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జాటోతు కృష్ణ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీడీఓ మనోహర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నలమల సత్యనారాయణ, లావుడ్యా సత్యనారాయణ, ఉపాధికూలీలు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న ఉపాధి కూలీలు

ఆంధ్ర ఉద్యోగులకు..
పదోన్నతులు కల్పించొద్దు



ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు



టీఎస్‌పీఏ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

- రిలే నిరాహార దీక్షలు చేపట్టిన ఇంజనీర్ల జేఏసీ సంఘాలు

పాల్వంచ: తెలంగాణ విద్యుత్ సంస్థల్లో రిలీవ్ చేసిన ఆంధ్ర ఉద్యోగులకు ఎట్టి పరిస్థితుల్లోను పదోన్నతులు కల్పించరాదని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కేటీపీఎస్ అంబేడ్కర్ సెంటర్‌లో రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల విభజన స్థానికత ఆధారంగా చేపట్టాలన్నారు. కోర్టు నుంచి కేసులు ఉపసంహరించుకుని వచ్చేంత వరకు హెచ్ రిలీవ్‌డ్ ఉద్యోగులకు వేతనాలు నిలిపివేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కె.శ్రీనివాసరావు, టి.ప్రవీణ్‌కుమార్, బి.వుల్యా, టి.రామకృష్ణ, ఎండి.సమీర్ అహ్మద్, జీవి.రమణ, ఎండి.ముషారఫ్, బి.రఘువీర్‌లు పాల్గొన్నారు. దీక్షలకు ఎస్ఈలు నరసింహ, హథీరామ్, 1969 ఉద్యమకారుల సంఘం నాయకులు మదన్‌లాల్, టీఈఈ జేఏసీ నాయకులు బి.భీమ్యా, పి.కృష్ణయ్య, నరసింహ, రాములు, కోటేశ్వరరావు, క్రాంతి కుమార్, సుమన్, కృష్ణ సంఘీభావం తెలిపారు.

టీఎస్‌పీఈఏ ఆధ్వర్యంలో
తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్(టీఎస్‌పీఈఏ), తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేటీపీఎస్ అంబేడ్కర్ సెంటర్‌లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ సంస్థల్లో ఉద్యోగుల విభజన వెంటనే పూర్తి చేయాలని, పదోన్నతులు పొందిన ఇంజనీర్లకు రివర్షన్ ఎట్టి పరిస్థితుల్లోను ఇవ్వొన్నారు. టీఎస్‌పీఈఏ సెక్రెటరీ డి.మధుబాబు,బ వి.పవన్‌కుమార్, ఎం.వెంకటేశ్వర్లు, బ్రహ్మాజీ, ఉమామహేశ్వరరావు, యాకూబ్, బాలయ్య, ఎస్.నాగరాజు, బి.జయభాస్కర్, పవన్‌కుమార్, సతీష్, సుకుమార్, సంతోష్, రామూర్తి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పూజలందుకుంటున్న గణనాథుడు

కొత్తగూడెంటౌన్: వినాయక చవితి నవరాత్రుల మహోత్సవంతో భాగంగా విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే జలగం వెంకటరావు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ రజనీకుమారి ఆధ్వర్యంలో పూజారి రాధాకృష్ణలచే జరిగిన పూజల్లో పాల్గొని ఆలయంలో ప్రదక్షిణలు చేశారు. నవరాత్రులకు సందర్భంగా జలగం వెంకటరావు వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి ఆలయంలో కాసేపు గడిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్ పర్సన్ పులిగీత, ఎంపీఓలు ఉన్నారు.



విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానం వారి ఊరేగింపులో ఎమ్మెల్యే జలగం

ప్రభుత్వానికి గుణపాఠం చెబుతాం

పాల్వంచ: అనేక వాగ్దానాలు చేసి దళితులను మోసం చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన జిల్లా ప్రథమ మహాసభను మచ్చా వెంకటేశ్వర్లు, బర్ల జయ అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నందిపాటి మనోహర్, జిల్లా కార్యదర్శి మెరుగు ముత్తయ్య, నాయకులు పిట్టల రవి, సాధన పల్లి సతీష్, మోహన్‌రావు, రాములు, ఎన్.వెంకటేశ్వర్లు, ఎన్.రమేష్, శనగ దుర్గా ప్రసాద్, విజయ్, బర్ల జయ, రమ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

కొత్తగూడెంరూరల్: పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి హయగ్రీవాచార్యకు బుధవారం వినతి పత్రం ఇచ్చారు.

Zone Guide

నేడు స్వచ్ఛ పక్వాడ

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి ఏరియాలో గురువారం స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం కేవీరమణమూర్తి తెలిపారు. బుధవారం ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఇదిలా ఉండగా సింగరేణి ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగే స్వచ్ఛ పక్వాడ ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీఎం హెచ్ఆర్‌డీ రామలింగేశ్వరుడు తెలిపారు. హేమచంద్రపురం పంప్‌హౌజ్ వద్ద బుధవారం స్వచ్ఛ్ప క్వాడ్ కార్యక్రమం జరి గింది. ఈసందర్భంగా పరిసర ప్రాంతంలోని చెత్త చెదారాన్ని తొలగించి, ఆదేప్రాంతంలో చెట్లను నాటారు.

12న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు

సూపర్‌బజార్ (కొత్తగూడెం): అసంఘటిత కార్మికులను యాజమాన్యాలు బానిసలుగా చూస్తున్నారని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు టి.ప్రసాద్ విమర్శించారు.
స్థానిక కేసీఓఏ క్లబ్‌లో ఆ సంఘం సీనియర్ నాయకురాలు కన్నమ్మ సంతాపసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సెప్టెంబర్ 12న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రంలో నాయకులు పి.సతీష్, ఎన్.సంజీవ్, మాచర్ల సత్యం, పి.మధుసూదనరెడ్డి, పి.వెంకన్న పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

ఎం.స్వప్న
అంశం : పశుసంపద
పశువైద్యాధికారి



ప్రశ్న: మండలంలో పశు సంపద ఎంత ఉంది?
జవాబు: మండలంలో ఆవులు 6,026, గేదెలు 6800, గొర్లు 7197, మేకలు 3,723 ఉన్నాయి.
ప్రశ్న: ప్రస్తుత సీజన్‌లో వచ్చే వ్యాధులు ఏమిటి?
జవాబు: ప్రస్తుతం సొల్లు వ్యాధి వస్తుంది. ఈ వ్యాధి సోకిన జంతువుల నోటి నుంచి సొల్లు కారుతుంది. గిట్టల మధ్యలో పుళ్లు ఏర్పడతాయి. సరిగా మేత మేయలేవు. జ్వరం వస్తుంది.
ప్రశ్న: టీకాలు అందుబాటులో ఉన్నాయా?
జవాబు: జంతువుల్లో వచ్చే గాలికుంటువ్యాధి, గొంతు, జబ్బవాపు వ్యాధులకు టీకాలు వేస్తున్నాం. గొర్రెలకు పీపీఆర్, చిటుకవ్యాధికి ఈటీ టీకాలు అందుబాటులో ఉన్నాయి.
ప్రశ్న: గడ్డి విత్తనాలేమైనా అందుబాటులో ఉన్నాయా?
జవాబు: గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. పశువైద్యశాలలో స్టైలో అనే రకానికి చెందిన గడ్డి విత్తనాలను అందిస్తున్నాం.
ప్రశ్న: ఎక్కడెక్కడ గొర్రెల సంఘాల ఉన్నాయి?
జవాబు: సుజాతనగర్, గరీబ్‌పేట, సర్వారం, రాఘవాపురం, సంఘాలతో పాటు సింగభూపాలెంలోని 2 సంఘాలలో కలిపి మొత్తం 6 సంఘాలు ఉన్నాయి.
ప్రశ్న: ఎన్ని యూనిట్లు గొర్రెలను పంపిణీ చేశారు?
జవాబు: ఇప్పటి వరకూ 28 యూనిట్లను పంపిణీ చేయడం జరిగింది.

– సుజాతనగర్

‘మార్తాండ సూర్యాలయం’ నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ‘కవిరాజ మార్గం’ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
1) బెంగాలీ 2) సంస్కృతం
3) కన్నడం 4) మరాఠీ

2. ‘దిల్వారా జైనాలయం’ ఎక్కడ ఉంది?
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) బెంగాల్ 4) కర్ణాటక

3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
1) కనోజ్ 2) త్రిపురి
3) మౌంట్ అబూ 4) ఢిల్లీ

4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
3) పొయ్యి సుంకం
4) తురుష్క దండన సుంకం

5. కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ

6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
1) సోలంకీలు 2) చౌహాన్‌లు
3) చందేలులు 4) గహద్వాలులు

7. కింది వాటిలో సరైన జత ఏది?
1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
4) పైవన్నీ సరైనవే

8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
3) ఫిరదౌసి 4) లేన్‌పూల్

9. జతపరచండి.

రాజవంశం	రాజధాని
i) చౌహాన్‌లు	a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు	b) ఖజురహో
iii) సోలంకీలు	c) గౌర్
iv) చందేలులు	d) ధారానగరం
v) సేన	e) అజ్మీర్

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-a, iv-b, v-c
3) i-a, ii-d, iii-c, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
1) శీలమహాదేవి 2) సంయుక్త
3) మాచల్దేవి 4) పద్మిని

11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194

12. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
2) షానామా – ఫిరదౌసి
3) జగన్నాథాలయం – భువనేశ్వర్
4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్

13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
1) గజనీ మహమ్మద్
2) మహమ్మద్ ఘోరి
3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు

14. ‘ముంజేశ్వర’ చెరువు ఎక్కడ నిర్మించారు?
1) ధారానగరం 2) ఢిల్లీ
3) అజ్మీర్ 4) జోధ్‌పూర్

15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
1) జనానా 2) జిజియా
3) జౌహార్ 4) సల్లేఖన

16. ‘సమరాంగణ సూత్రధార’ గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
3) యోగా అంశాలు
4) అలంకారశాస్త్ర అంశాలు

17. ‘పంచరత్నాలు’ అనే కవులను పోషించిన వారెవరు?
1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
3) విజయసేనుడు 4) జయసింహుడు

18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
1) సూర్యాలయం (మెంఢోరా)
2) సూర్యాలయం (అల్మోరా)
3) సూర్యాలయం (కోణార్క్)
4) కైలాసనాథాలయం (ఎల్లోరా)

19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
1) మహాయానం 2) హీనయానం
3) తాంత్రికయానం 4) వజ్రయానం

20. ‘జ్ఞానమే మోక్షానికి మార్గం’ అని ప్రబోధించిందెవరు?
1) ఆదిశంకరాచార్యులు
2) రామానుజాచార్యులు
3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు

21. ‘ప్రతీహారులు’ అంటే..?
1) శిల్పులు 2) వ్యాపారులు
3) నావికులు 4) ద్వార పాలకులు

22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
1) రాయచూర్ 2) కనోజ్
3) ఢిల్లీ 4) నవద్వీపం

23. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
3) ఉడిపి – కర్ణాటక
4) విఠలాలయం – హంపీ

24. ‘రాజతరంగిణి’ గ్రంథం ఎవరికి సంబంధించింది?
1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
3) సోలంకీలు 4) పరమారులు

25. ‘భారత చరిత్ర పితామహుడు’ ఎవరు?
1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
3) కల్హణుడు
4) మామిడిపూడి వెంకటరంగయ్య

26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
1) స్వయంవర వివాహం
2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
4) ప్రజాపత్య వివాహం



27. మహమ్మద్ బిన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
1) రాణీబాయి 2) పరిమళదేవి
3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని

28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
1) జిమ్మీలు 2) త్రైవైఫ్‌లు
3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు

29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
1) కనోజ్ 2) మధుర
3) ముల్తాన్ 4) స్థానేశ్వరం

30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025

31. కింది వాటిలో సరైంది ఏది?
1) కితాబ్–ఉల్–యామ్ని గ్రంథం – ఉత్బి
2) కితాబ్–ఉల్–హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
4) పైవన్నీ సరైనవే

32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?
1) జయపాలుడు 2) ఆనందపాలుడు
3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు

33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
1) ఇండో–గ్రీక్ 2) ఇండో–ఆర్యన్
3) ద్రావిడ 4) గోథిక్

34. జతపరచండి.

i) జయనకుడు	a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు	b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు	c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి	d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు	e) కర్పూర మంజరీ

1) i-e, ii-a, iii-d, iv-c, v-b
2) i-c, ii-e, iii-b, iv-a, v-d
3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
4) i-b, ii-c, iii-a, iv-e, v-d

35. కశ్మీర్‌లోని ‘మార్తాండ సూర్యాలయం’ నిర్మాత ఎవరు?
1) హరిసింగ్
2) లలితాదిత్య ముక్తాపీడుడు
3) బాలాదిత్య 4) జయపాలుడు

36. ‘శిలా నిర్మిత సుందరనగరం’ అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
3) జైపూర్ 4) జోధ్‌పూర్

37. ‘ఖండన ఖండఖాద్యం’ గ్రంథకర్త ఎవరు?
1) శ్రీహర్షుడు 2) దండి
3) పద్మగుప్తుడు 4) కల్హణుడు

38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
1) ఛంధేల 2) సోలంకీ
3) పాల 4) పరమార

40. ‘అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం’ అని అన్నదెవరు?
1) జె.ఎన్. సర్కార్
2) రాధాకుముద్ ముఖర్జీ
3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్

41. హర్షుడి పాలనాకాలం ఏది?
1) క్రీ.శ. 606 - 647
2) క్రీ.శ. 606 - 656
3) క్రీ.శ. 606 - 666
4) క్రీ.శ. 600 - 647

42. ‘సూర్య శతకం’ రాసిందెవరు?
1) బాణుడు 2) మతంగ దివాకరుడు
3) భర్తృహరి 4) మయూరుడు

43. కింది వాటిలో సరికాని జత?
1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
3) నలంద విశ్వవిదాలయం – రాజ్‌గిర్
4) కాదంబరి గ్రంథం – బాణుడు

44. హర్షుడి తొలి రాజధాని ఏది?
1) కనోజ్ 2) ఉజ్జయిని
3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం

45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
3) సి–యూ–కి 4) ఫో–కో–కి

46. ‘సకలోత్తరాపథేశ్వరుడు’ అనేది ఎవరి బిరుదు?
1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు

47. హర్షుడి వంశం ఏది?
1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
3) ప్రతీహార 4) గహద్వాల

48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
1) నాగానందం 2) చండీ శతకం
3) రత్నావళి 4) ప్రియదర్శిక

49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
1) యమున 2) గోమతి
3) నర్మద 4) కావేరి

50. ‘రాజశ్రీ’ ఎవరు?
1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి

51. కింది వాటిలో సరైన జత ఏది?
1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
3) గృహవర్మ – మౌఖరి వంశం
4) పైవన్నీ సరైనవే

52. జతపరచండి.
పదజాలం
i) రాజస్తానీయ
ii) మహాబలాధీకృత
iii) భాండాగారాధీకృత
iv) తుల్యమేయ
v) ధ్రువాధికరణ
అర్థం
a) కోశాధికారి
b) అమ్మకం పన్ను
c) పన్ను వసూలు చేసే అధికారి
d) సేనాపతి
e) విదేశీ వ్యవహారాలు
1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-e, ii-b, iii-c, iv-d, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

53. సి–యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
1) ఉల్లి, వెల్లుల్లి
2) మిరపకాయ, కందిపప్పు
3) అల్లం, మెంతులు
4) పెసరపప్పు, మినప పప్పు

54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు

55. ‘దానధర్మ క్షేత్రం’ అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
1) కనోజ్ 2) అజ్మీర్
3) ప్రయాగ 4) శ్రీనగర్

56. హర్షుడి తండ్రి ఎవరు?
1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
3) ప్రభాకర వర్ధనుడు
4) భాస్కర వర్మ

57. కింది వాటిలో సరైన జత ఏది?
1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
2) కామరూప – అసోం
3) సోమోద్భవ – నర్మదా నది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			

గురువారం | ఆగస్టు | 31 | 2017 సాక్షి

మౌలికాంశాలపై పట్టు సాధిస్తే సమాధానాలు సులువే!



సూర సత్యనారాయణ

ప్రిన్సిపల్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, శేరిలింగంపల్లి.

'నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని సమర్థంగా అమలు చేసేలా పదో తరగతి జీవ శాస్త్రంలో అధ్యాయాలను పొందుపర్చారు. విద్యార్థులు ప్రతి పాఠ్య భాగంలోని మౌలికాంశాలపై పట్టు సాధిస్తే, ప్రశ్నలను ఏ రూపంలో ఇచ్చినా సులభంగా సమాధానాలు రాయొచ్చు.

పదో తరగతి బయాలజీ ప్రత్యేకం

అధ్యాయాల విశ్లేషణ

జీవశాస్త్రంలో మొత్తం పది అధ్యాయాలున్నాయి. అవి

1) పోషణ – ఆహార సరఫరా వ్యవస్థ
2) శ్వాసక్రియ – శక్తి ఉత్పాదక వ్యవస్థ
3) ప్రసరణ – పదార్థ రవాణా వ్యవస్థ
4) విసర్జన – వ్యర్థాల తొలగింపు వ్యవస్థ
5) నియంత్రణ – సమన్వయ వ్యవస్థ
6) ప్రత్యుత్పత్తి – పునరుత్పాదక వ్యవస్థ
7) జీవక్రియలో సమన్వయం
8) అనువంశికత
9) మన పర్యావరణం – మన బాధ్యత
10) సహజ వనరులు

సీసీఈ విధానంలో అధ్యాయాల వారీగా వెయిటేజీ ఉండదు. పబ్లిక్ పరీక్షల్లో విద్యా ప్రమాణాలకు మాత్రమే వెయిటేజీ ఉంటుంది.

విద్యా ప్రమాణాలు

విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పన చేయడం	10%	04
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	06
సమాచార సేకరణ, నైపుణ్యాలు, ప్రాజెక్ట్ పనులు	15%	06
బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం	10%	04
అభినందించడం, సౌందర్యాత్మక స్పృహ కలిగి ఉండటం, విలువలు పాటించడం, నిజ జీవిత వినియోగం, జీవ వైవిధ్యంపై సానుభూతి కలిగి ఉండటం	10%	04
మొత్తం	**100%**	**40**

- విద్యార్థులు విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజీని దృష్టిలో ఉంచుకొని పాఠ్యాంశాలను అధ్యయనం చేయాలి.
- ప్రతి పాఠం చివర ఇచ్చిన కీలక పదాలను నిర్వచన రూపంలో చదవాలి.
- ప్రతి టాపిక్‌ను మైండ్ మ్యాపింగ్ విధానంలో చదివితే బాగా గుర్తుంటుంది.
- ప్రతి యూనిట్‌ను క్షుణ్నంగా చదవాలి, బట్టీపట్టే విధానాన్ని పూర్తిగా మానుకోవాలి.
- ప్రయోగాలు సొంతంగా చేయాలి. వాటికి సంబంధించిన అంశాలను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించి వివరంగా నమోదు చేసుకోవాలి.
- ప్రతి పాఠం చివర ఉన్న ప్రశ్నలను మాదిరి ప్రశ్నలుగా తీసుకొని అధ్యయనం చేయాలి.
- ఫ్లో చార్ట్‌లు, రేఖా చిత్రాలు, పటాలు, సరిపోల్చుకునే టేబుళ్లు, ప్యాసేజ్‌లకు సంబంధించినవి బాగా సాధన చేయాలి.
- పాఠ్యాంశంలోని విషయాల ఆధారంగా సొంతంగా నోట్స్ రూపొందించుకోవాలి.
- పాఠంలో ఇచ్చిన విషయాల గురించి ఆలోచించాలి, చర్చించాలి. ఆ విషయాలను నిత్య జీవిత అంశాలతో అన్వయించుకుంటూ చదవాలి.
- పాఠ్య పుస్తకంలోని సమాచారంతోపాటు గ్రంథాలయం, ప్రయోగశాల, ఇంటర్నెట్, క్షేత్ర పర్యటనలు, వృత్తి నిపుణులను కలవడం ద్వారా కావాల్సినంత సమాచారాన్ని సేకరించాలి.
- మూల్యాంకనానికి సంబంధించి నిర్దిష్ట నమూనాలో 'కీ' ఉండదు. కాబట్టి ప్రశ్నకు సంబంధించిన జవాబులు కచ్చితంగా ఇలానే రాయాలి అనే నియమం లేదు. అందువల్ల విద్యార్థులు స్వేచ్ఛగా, విశ్లేషణాత్మకంగా జవాబులు రాయొచ్చు.

ప్రశ్నపత్రం - ప్రశ్నల సరళి

టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో జీవశాస్త్ర ప్రశ్నపత్రం 40 మార్కులకు ఉంటుంది. సమయం 2 గంటల 45 నిమిషాలు. ప్రశ్నపత్రం చదవడానికి 15 నిమిషాల సమయాన్ని అదనంగా ఇస్తున్నారు.

సెక్షన్-1

క్రమసంఖ్య 1 నుంచి 4 వరకు వ్యాస రూప ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు 4 మార్కులు 4×4=16. ఈ నాలుగు ప్రశ్నలకు ఇంటర్నల్ చాయిస్ ఉంటుంది.

సెక్షన్-2

క్రమసంఖ్య 5 నుంచి 10 వరకు స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. వీటికి నాలుగు లేదా ఐదు వాక్యాల్లో జవాబులు రాయాలి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు 2×6=12 వీటికి చాయిస్ ఉండదు.

సెక్షన్-3

క్రమ సంఖ్య 11 నుంచి 17 వరకు అతి స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు 1×7=7. ఈ ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయాలి.

సెక్షన్-4

క్రమసంఖ్య 18 నుంచి 27 వరకు బహుళైచ్ఛిక సమాధాన తరహా (మల్టిపుల్ చాయిస్) ప్రశ్నలుంటాయి. ఒక్కో ప్రశ్నకు అరమార్కు కేటాయించారు. ½×10=5.

పరీక్ష విధానం - ఉత్తీర్ణత లక్ష్యం

వార్షిక పబ్లిక్ పరీక్షలో భౌతిక, రసాయన శాస్త్రం 40 మార్కులకు, జీవశాస్త్రం 40 మార్కులకు ఉంటాయి. రెండు పేపర్లు కలిపి 80 మార్కుల్లో ప్రతి విద్యార్థి కనీసం 28 మార్కులు (35 శాతం) సాధిస్తే ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు.

నిర్మాణాత్మక మూల్యాంకనం

భౌతిక రసాయన, జీవశాస్త్రాలకు సంబంధించి 20 మార్కులను నిర్మాణాత్మక మూల్యాంకనానికి (Formative Assesment) కేటాయించారు. ఈ నిర్మాణాత్మక మూల్యాంకనంలో కనీస మార్కులు సాధించాలనే నియమం లేదు.

The validity of the GST registration?



K.V. Gnana Kumar

Director, DBS, Hyderabad

BANK POs, Clerks

Banking Awareness Special


Model Questions

1. The Banking Ombudsman may reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
   a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
   b) If it requires consideration of elaborate documentary and oral evidence
   c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
   d) If the complaint is without any sufficient cause
   e) All the above
2. Who among the following set up the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
   a) GOI b) Ministry of MSME
   c) SIDBI d) a & c
   e) Reserve Bank of India
3. Who among the following can issue Commercial Paper(CP)?
   a) Corporates
   b) Primary Dealers
   c) All India Financial Institutions
   d) a, b, & c e) a & b only
4. As per the latest audited balance sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
   a) 4 b) 3 c) 2
   d) 5 e) None of these
5. Compensation amount not exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
   a) 1 b) 2 c) 3
   d) 5 e) None of these
6. As per the existing Priority Sector guidelines Which of the following categories are there?
   a) Export Credit b) Agriculture
   c) Social Infrastructure
   d) Renewable Energy
   e) All of these
7. Currency note of Rs. 500 will have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
   a) 3 b) 4 c) 6 d) 7 e) 8
8. Which of the following forms are used for Acknowledgement of registration for GST?
   a) Form GSTR -1
   b) Form GSTR -2
   c) Form GST REG-02
   d) Form GST REG
   e) None of these
9. If the fourth letter in PAN CARD is 'P' then it denotes _____:
   a) Company b) Firm
   c) Person d) Trust
   e) HUF
10. The validity of the GST registration certificate is:
    a) One year b) Two years
    c) Five years
    d) Valid till it is canceled
    e) None of these
11. The Headquarters of TransUnion CIBIL is located in _________ :
    a) Chennai b) Kolkatta
    c) Mumbai d) Bengaluru
    e) None of these
12. Net Owned Funds of a Non-Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
    a) 100 Lakh b) 150 Lakh
    c) 200 Lakh d) 250 Lakh
    e) None of these
13. In NRE account "R" stands for:
    a) Residential b) Recoverable
    c) Resident d) Residual
    e) None of these
14. Bharat Nirman is a four-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
    a) Irrigation & water supply
    b) Electrification c) Housing
    d) Telecommunication & connectivity
    e) All the above
15. NIXI stands for:
    a) National & International Exchange of India
    b) National Internet Exchange of India
    c) National Inter Exchange Interest
    d) None of the above
    e) National Industrial Exchange of India
16. The present chairman of the US Federal Reserve is:
    a) Alan Greenspan
    b) Gordon Brounes
    c) Janet Yellen d) George Bush
    e) Ben Bernanke
17. The name of Microsoft Corporation India's IT initiative for setting up IT kiosks in rural areas is named:
    a) Aadhar b) Saksham
    c) Swadhan d) Shakthi
    e) Pradhan
18. The Demutualisation Ordinance amending the Securities Contracts (Regulation) Act, 1956 deals with:
    a) Operations of foreign mutual funds in India
    b) Rules and regulations for issue of different securities in the capital market
    c) Compulsory corporatisation of stock exchanges to bring about transparency and efficiency in their operations
    d) Process of converting paper based securities into electronic form
    e) Only a & b

KEY

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) d	11) c	12) c
13) c	14) e	15) b	16) c
17) b	18) c		

గుర్తించండి



raft	b	p	b	i	h	t	h	b	b
hike	r	g	r	k	w	n	i	w	r
kiwi	e	l	a	z	m	f	k	j	a
branch	h	o	n	a	v	o	e	o	f
sweater	c	g	c	p	b	n	u	p	t
teacher	a	v	h	j	g	q	z	t	u
lolipop	e	c	n	z	t	i	w	i	k
log	t	r	e	t	a	e	w	s	t
	i	l	o	l	i	p	o	p	j

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



నిజం!


డచ్ దేశస్తులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



నేటితో ముగియనున్న డీఈఓ పదవీ కాలం



హయగ్రీవాచార్య

కొత్తగూడెంరూరల్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖాధికారి హయగ్రీవాచార్య పదవీకాలం గురువారంతో ముగియనుంది. గత అక్టోబర్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పడిన అనంతరం ఇక్కడ డీఈఓగా నియమితులయ్యారు. తన పదవీ కాలంలో విధులను ఎంతో సమర్థవంతంగా నిర్వర్తించిన హయగ్రీవాచార్య ఉన్నతాధికారుల మన్ననలు పొందారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

హెచ్‌ఎంల సమావేశంలో డీఈఓ హయగ్రీవాచార్య

జూలూరుపాడు: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖాధికారి హయగ్రీవాచార్య అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలతో త్రీఆర్ ప్రోగ్రామ్‌పై నిర్వహించిన సమావేశానికి డీఈఓ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పదోతరగతి పరీక్షల్లో వందశాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఆ తరువాత మండల విద్యాశాఖ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందనున్న హయగ్రీవాచార్యకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ గుగులోతు వెంకట్, ఉన్నత పాఠశాల హెచ్‌ఎంలు జెట్టి రాంబాబు, ఆదినారాయణ, బాలాజీ, బాబూలాల్, గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం డి.వీరమ్మ, కేజీబీవీ ఎస్‌ఓ పద్మజ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆర్.సామ్యేల్, వై.వీరస్వామి, ప్రాథమిక కోన్నత పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపికలు

కొత్తగూడెంటౌన్: ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయి అథ్లెటిక్స్ జట్టు ఎంపికలు శుక్రవారం జరుగుతాయని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె.మహిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెంలోని ప్రగతి గ్రౌండ్‌లో ఉదయం 8 గంటల నుంచి పురుషులు, మహిళలకు అథ్లెటిక్స్‌లో ఎంపికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 100, 200, 400, 800, 1500 మీటర్లు, షాట్‌పుట్, లాంగ్‌జంప్‌లలో పోటీలు నిర్వహిస్తారని, ప్రతిభ కనపర్చిన వారిని 3వ తేదీన హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. వివరాలకు అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, బి.హనుమంతరావు, 7207402792 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

టీఎన్‌జీవోస్ నూతన కమిటీపై నీలినీడలు!

కేంద్ర కమిటీకి తలనొప్పిగా 'జిల్లా కమిటీ'ఎన్నిక



ఈనెల 26న కమిటీ ఎన్నిక సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

కొత్తగూడెం:

తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈనెల 26వ తేదీన స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ఎన్నికల ప్రక్రియ రసాభాసగా జరిగిన సంగతి విదితమే. అనంతరం పలు చర్చలు, వాగ్వాదాలు, నాటకీయ పరిణామాల నడుమ జిల్లా కమిటీను హడావుడిగా ప్రకటించారు. నామినేషన్ల ప్రక్రియను జరిపిన తరువాత కొత్తగూడెంకు చెందిన ఏవీ రామారావును జిల్లా అధ్యక్షుడిగా, భద్రాచలానికి చెందిన బాలకృష్ణను ప్రధాన కార్యదర్శిగా ఇతర కార్యవర్గాన్నికి ఎన్నికల అబ్జర్వర్‌గా వచ్చిన ఉపేందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రామయ్య ప్రకటించారు. అయితే నామినేషన్ల పర్వంలో అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన ఓ నాయకుడి నామినేషన్‌ను ఉపసంహరించకముందే జిల్లా అధ్యక్షుడిని ఎంపిక చేసినట్లుగా ప్రకటించటంపై మరో వర్గం నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర కమిటీ ఎన్నికల నియమ నిబంధనలకు విరుద్ధంగా జిల్లా కమిటీను ప్రకటించటం పట్ల అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఏకపక్షంగా జరిగిన ఈ ఎన్నికను, కమిటీను ఎట్టి పరిస్థితుల లోను చెల్లనీయబోమని, అవసరమైతే కోర్టుకైనా వెళ్తామని మరో వర్గం నాయకులు ప్రచారం చేస్తున్నారు.

కేంద్ర కమిటీకు తలనొప్పిగా భద్రాద్రి జిల్లా కమిటీ ఎన్నిక...

దీంతో టీఎన్‌జీవోస్ జిల్లా కమిటీ ఎన్నిక పెద్ద తలనొప్పిగా మారింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు అన్ని జిల్లాల్లో జిల్లా కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం సంఘానికి సంప్రదాయంగా వస్తుంది. కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా కమిటీ ఎన్నిక పీటముడిగా మారింది. 26వ తేదీన తొలుత ఏకగ్రీవం, అనంతరం నామినేషన్లని, అనంతరం ఏకగ్రీవమని అర్ధరాత్రి వరకు హైడ్రామా నడిచినా కాని ఎన్నిక ఓ కొలిక్కి రాకపోవడం గమనార్హం. వాస్తవానికి నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 28వ తేదీన నూతన కమిటీను అధికారికంగా సంఘం ప్రకటించాలి.

కానీ అది గడిచి నాలుగు రోజులైనా దానిపై ఊసే లేదు. కొత్తగూడెంకు చెందిన ఓ వర్గం నాయకులు అధ్యక్ష పదవి తమకే కావాలని, భద్రాచలానికి చెందిన ఓ నాయకులు తమకే కావాలని పట్టుబడుతుండటంతో ఇది ఎటూ తేలనీ సమస్యగా మారింది. కాగా దీనిపై ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రామయ్యను 'సాక్షి'ఫోన్‌లో వివరణ కోరగా.. జిల్లా కమిటీలను తాము అధికారికంగా ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. నామినేషన్ల ఉపసంహరణలో తలెత్తిన సమస్యతోనే నిలిచిపోయిందన్నారు. దీనిపై కేంద్ర కమిటీ చర్చించి త్వరలోనే ఓ నిర్ణయం ప్రకటించే అవకాశం ఉందన్నారు.

రాష్ట్ర స్థాయి యూత్ క్రికెట్ జట్టు ఎంపిక

పాల్వంచ: వచ్చే నెల 4, 5, 6 తేదీల్లో గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు యూత్ అండర్ –14, అండర్ –19 జట్లను బుధవారం స్థానిక న్యూ ఇందిరా ప్రియదర్శిని పాఠశాల క్రీడా మైదానంలో ఎంపిక చేశారు. జిల్లా జట్టు కార్యదర్శి సతీష్ ఆధ్వర్యంలో ఎంపికలు జరిగా యి. అండర్ –14కు నాగేంద్రబాబు, సతీష్, ఎండి.మసూద్, రెహ్మాన్, కార్తీక్, జశ్వంత్, సాయి సందీప్, నరేంద్ర, ప్రణీత్, తేజరెడ్డి, ఆర్య నాయక్, ఎస్‌కె.రియాన్, అండర్ –19 జట్టుకు లోకేష్, మోహిత్, వశిష్ట, ప్రేమ్, ఎండి.ఖాజా, సుమంత్, వినోద్, వినయ్, సాయి కిరణ్‌లు ఎంపికయ్యారు. వీరిని ప్రిన్సిపాల్ సుమతి, వ్యాయామ ఉపాధ్యాయులు యాకయ్య, ఎండి.కదీర్, కోటేష్, వీరన్న అభినందించారు.



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వారిని అభినందిస్తున్న నిర్వాహకులు

కాంట్రాక్ట్ కార్మికులకు మరో అవకాశం



సంబరాలు జరుపుకుంటున్న టీఆర్‌వీకేఎస్ నాయకులు

పాల్వంచ: టీఎస్ జెన్‌కో విద్యుత్ సంస్థల్లో దశాబ్దాల కాలంగా కష్టించి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను యాజమాన్యం మరోసారి గుర్తించింది. బుధవారం రెండో జాబితా విడుదల చేసి రాష్ట్ర వ్యాప్తంగా 788 మంది కార్మికులను విలీనం చేసుకుంటున్నట్లు సీఎండీ డి.ప్రభాకర్ రావు ప్రకటించారు. ఇందులో కేటీపీఎస్ కాంప్లెక్స్‌లో పనిచేస్తున్న 367 మంది కార్మికులకు ఉద్యోగ అవకాశాలు దక్కాయి. ఎన్నో ఏళ్లుగా టీఎస్ జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కం సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పర్మనెంట్ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అందుకు అనుగుణంగా గత జూలై 29న మొదటి దఫాగా విలీన ప్రక్రియ పూర్తి చేసింది. టీఎస్ జెన్‌కోలో 2,914 మంది, ట్రాన్స్‌కోలో 4,197 మంది, డిస్కం సంస్థలైన ఎన్‌పీడీసీఎల్‌లో 9459 మంది, ఎస్పీడీసీఎల్‌లో 4333 మంది మొత్తం 20,903 మంది కార్మికులను విలీనం చేసుకుంది. రెండో దఫాగా జెన్‌కో సంస్థ 788 మందిని విలీనం చేసుకోవడం పట్ల కార్మికులు, కార్మిక సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మొదటి లిస్ట్‌లో మెకానికల్, ఎలక్ట్రికల్ ఇతర విభాగాల్లో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు అన్యాయం జరిగిందని పలువురు యాజామాన్యాల దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో కాంట్రాక్ట్ కార్మికుడు కేతబోయిన నాగేశ్వరరావు ఆత్మహత్య చేసుకోవడం, ఎస్‌డీ రఫీ గుండెపోటుతో మృతి చెందడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. చివరికి అసలైన కార్మికులకు అన్యాయం జరగవద్దని సీఎండీ డి.ప్రభాకర్ రావు కీలక నిర్ణయం తీసుకుని రెండో లిస్ట్ విడుదల చేసి మరికొంత మందికి విలీనంలో చోటు కల్పించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. అయితే డ్రైవర్ల విభాగం, అక్కడక్కడ మరికొన్ని విభాగాల్లో అర్హులైన 300 మంది ఇంకా మిగిలి ఉండటం గమనార్హం. వీరికి విలీనంలో చోటు లభించడక పోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కార్మికుల జీవితాల్లో వెలుగులు: వజీర్

యాజమాన్యం రెండో లిస్ట్ విడుదల చేసి కార్మికుల జీవితాల్లో వెలుగు నింపిందని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్(1535) రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎ.వజీర్ అన్నారు. బుధవారం సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కార్మికుల విలీన ప్రక్రియలో మరికొంత మందికి అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్, సీఎండీ డి.ప్రభాకర్ రావు, డైరెక్టర్లు సి.రాధకృష్ణ, సచ్చిదానందం, ఈడీ లక్ష్మయ్య, సిఈ సమ్మయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నాయకులు పి.వి.వెంకటేశ్వర రెడ్డి, టి.రాములు, ఎండి.బషీర్, జి.వీరస్వామి, యుగంధర్, రహ్మతుల్లా, నర్సిరెడ్డి, రామకృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

టీఆర్‌వీకేఎస్ సంబరాలు..

టీఆర్‌వీకేఎస్ ఆధ్వర్యంలో స్థానిక కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. రంగులు చల్లుకుని సంబరాలు జరిపారు. కార్యక్రమంలో నాయకులు డోలి శ్రీనివాస్, చారుగుండ్ల రమేష్, కృష్ణమూర్తి, ఎం.రమేష్, కిరణ్, శేషు, రంగారెడ్డి, సూర్యా రావు, ఉపేందర్, ఎస్.రమేష్ పాల్గొన్నారు.

నేడు లచ్చగూడేనికి మంత్రుల రాక

మొక్కలు నాటనున్న తుమ్మల, జోగు రామన్న



లచ్చగూడెంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లెందు:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం మూడో విడతలో భాగంగా నేడు మండలంలోని చల్లసముద్రం గ్రామపంచాయతీలోని లచ్చగూడెంలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించడానికి రాష్ట్ర ఆర్అండ్‌బీ, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి జోగు రామన్న విచ్చేయనున్నారు. లచ్చగూడెం గ్రామస్తులు స్వచ్ఛందంగా గ్రామంలో మొక్కలు నాటేందుకు ముందుకు రావటం విశేషం. మంత్రులు రాక సందర్భంగా గ్రామంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీఓ కనకదుర్గ బుధవారం ఇల్లెందులో విలేకర్లకు తెలిపారు. మంత్రుల పర్యటనలో మండలస్థాయి అధికారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణకు హరితహారంలో భాగంగా భారీస్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేసిన లచ్చగూడెం గ్రామస్తులను ఈ సందర్భంగా అభినందించారు. మండలంలోని ఇతర గ్రామాలు లచ్చగూడెంను ఆదర్శంగా తీసుకోవా లన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం ఉదయం గ్రామాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్ల ను పరిశీలించారు. అధికారులకు సూచనలు ఇచ్చారు. సాయంత్రం ఎఫ్‌డీఓ అశోక్ కుమార్, రెంజర్ వెంకన్నలు గ్రామాన్ని సందర్శించి మొక్కలు నాటే ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలకు ఒకే రోజు లక్ష మొక్కలు నాటేం దుకు అవసరమైన మొక్కలను అందుబాటులో ఉంచినట్లు వారు తెలిపారు. అంతకు ముందు మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీఆర్ఎస్ నేతలు, ముఖ్య నాయకులతో ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కనగాల పేర య్య, గడ్డం వెంకటేశ్వర్లు, అక్కిరాజు గణేష్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సిలి వేరు సత్యనారాయణ, గందె సదా నందం పాల్గొన్నారు.



అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామంలో నెల రోజులుగా వర్షపునీరు నిలిచిపోయి ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతోంది. పంచాయతీ అధికారులు, పాలకులు పట్టించుకోవడంలేదు.



– పరికెల శ్రీహరిగౌడ్, పెంట్లం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9848264234

న్యూస్‌బాక్స్

భూసేకరణపై గ్రామసభ

చంద్రుగొండ: మండలంలోని గుర్రాయిగూడెం గ్రామంలో సీతారామ కాలువ నిర్మాణం కోసం భూసేకరణపై బుధవారం తహసీల్దార్ కనకదుర్గ గ్రామసభ నిర్వహించారు. ఫారెస్టు భూముల్లో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు జారీ చేశారా అనే అంశంపై చర్చించారు. 41 ఎకరాల ఫారెస్టు భూమి కాలువ నిర్మాణంలో ముంపుకు గురవుతుందని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో రామకృష్ణ, ఇంజినీరింగ్, ఫారెస్టుశాఖల అధికారులు పాల్గొన్నారు.

వారసత్వ పట్టాలు పంపిణీ

ములకలపల్లి: మండల పరిధిలోని జగన్నాథపురంలో తహసీల్దార్ రామ్‌నరేష్ వారసత్వ భూముల సాగుచేసుకుంటున్న వారికి పట్టాలు పంపిణీ చేశారు. బుధవారం జగన్నాథపురంలో రెవెన్యూ గ్రామసభ ఏర్పాటు చేసి 100 మందికి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్నాథపురం రెవెన్యూ పరిధిలో సుమారు 275 మంది చనిపోయిన రైతులను గుర్తించి, వారసులకు 13బీ, 1బీ ఈ–పాహణీలను అందజేశామని అన్నారు. గురువారం తిమ్మంపేట, పొగ్గళ్లపల్లి పరిధిలో గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జగన్నాథపురం సర్పంచ్ సోయం కృష్ణ, వీఆర్వో రాంబాబు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల ప్రదర్శన

అశ్వారావుపేట: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అశ్వారావుపేటలో ఉద్యోగ సంఘాల నాయకులు ప్రదర్శన నిర్వహించి మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

మలేరియా కిట్లు అందజేత

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని గుమ్మడవల్లి పీహెచ్‌సీలో బుధవారం వైస్ ఎంపీపీ మందపాటి రాజామోహన్‌రెడ్డి, సర్పంచ్ మడకం మంగరాజు ఆశ కార్యకర్తలకు మలేరియా కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆశ కార్యకర్తలు క్షేత్రస్థాయిలోనే జ్వర పీడితులకు మలేరియా పరీక్షలు నిర్వహించాలన్నారు. ఇళ్ల వద్దే మలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం వల్ల ఎంతో ప్రయోజకరంగా ఉంటుందన్నారు. కిట్లను మూలనపడేయకుండా వాటిని వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు హరీష్, పీవీ రమణారావు ఉన్నారు.

సాదాబైనామా..

తిరస్కరణకు చిరునామా!

సాదాబైనామా ఉచిత పట్టాల పంపిణీ నత్తనడకన సాగుతోంది.. భూములు కొని తెల్ల కాగితాలపై రాసుకున్న వారికి ప్రయోజనం కలిగించేలా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమానికి రైతుల నుంచి మంచి స్పందన వచ్చినా.. పట్టాల జారీలో తీవ్ర జాప్యం కనిపిస్తోంది. దరఖాస్తుదారుల్లో అత్యధికంగా తిరస్కరించిన రెవెన్యూ యంత్రాంగం అర్హులకు పట్టాలివ్వకపోవడంతో ఏడాదిగా వారికి ఎదురుచూపులు తప్పడం లేదు.

- దరఖాస్తులు 5, 671
- తిరస్కరణ 4,702, అర్హులు 968
- నియోజకవర్గంలోని పరిస్థితి ఇదీ

దమ్మపేట:

గతంలో తెల్లకాగితాలపై క్రయవిక్రయాలు జరిపిన భూములకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం 2016 జూన్‌లో సాదాబైనామా ఉచిత రిజిస్ట్రేషన్‌తో పాటు పట్టా పాస్‌పుస్తకాల జారీకి ప్రభుత్వం సంకల్పించింది. అప్పట్లో దాదాపు వారం రోజుల పాటు మీ సేవా కేంద్రాల ద్వారా రైతుల నుంచి దరఖాస్తులను ప్రభుత్వం స్వీకరించింది. ఆ తర్వాత దరఖాస్తులు స్వీకరించే గడువును మరో వారం రోజులు పొడగించింది. దీనిపై ప్రచారం కొరవడంతో ముందు సంబంధిత రైతులు దరఖాస్తుకు ముందుకు రాకపోయినా.. గడువు పొడగింపుతో దరఖాస్తుల సంఖ్య రెట్టింపైంది. నియోజకవర్గ పరిధిలోని అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో 5,671 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో 4,702 దరఖాస్తులను తిరస్కరించారు. ఇక 968 మందిని అర్హులుగా తేల్చి పట్టాలకు సిద్ధం చేశారు. అయినా పట్టాలు మాత్రం ఇవ్వలేదు. జిల్లాల విభజన, సాంకేతిక సమస్యలతో ఈ కార్యక్రమం ప్రారంభంలోనే హంసనడకను తలపించింది. ఈ ఏడాది జనవరిలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో సాదాబైనామా పట్టాల కార్యక్రమంలో కొంత కదలిక వచ్చినా.. సాంకేతికంగా ఎదురైన ఇబ్బందులు కారణంగా పట్టాల పంపిణీలో తీవ్రజాప్యానికి కారణమైందని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఏడాదిగా బాధితులు పట్టాల కోసం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ వేచి చూడాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. పట్టాలిస్తే వాటి ద్వారా బ్యాంకు రుణాలు పొందుదామనే రైతుల ఆశలు నెరవేరడం లేదు. సాదాబైనామాలకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తుల్లో అత్యధికంగా తిరస్కరించినవే ఉన్నాయి. ఇందులో చెరువు శిఖం భూములతో పాటు, ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూములు, ఏజెన్సీలో 1970 తర్వాత కొన్న దరఖాస్తులున్నాయి. రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూములకు సంబంధించి సర్వే నంబర్లు ఉండడంతో ఆయా సర్వే నంబర్లతో వచ్చిన దరఖాస్తులను ఎలాంటి విచారణ లేకుండానే మొదటి దశలోనే తిరస్కరించారు.

మండల వారీగా వివరాలు

మండలం	దరఖాస్తులు	తిరస్కరణ	పట్టాలకు సిద్ధం
అశ్వారావుపేట	892	629	263
దమ్మపేట	2429	1973	457
ములకలపల్లి	2350	2100	248
చంద్రుగొండ	--	--	--
అన్నపురెడ్డిపల్లి	--	--	--

సాదాబైనామాల ప్రక్రియను మరింత వేగం చేస్తాం. అర్హులుగా గుర్తించిన 457 మందిలో ఇప్పటికే 50 మందికి పట్టాలు జారీ చేశాం. అర్హులైన ప్రతిఒక్కరికి తప్పకుండా వాటిని అందజేస్తాం. సాంకేతిక సమస్యతో కొంత ఆలస్యమైంది. ఇకపై ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తాం.**– భద్రకాళి, తహసీల్దార్, దమ్మపేట**



సాదాబైనామా పట్టాకోసం దరఖాస్తు చేసుకుని ఏడాది గడిచింది. నేటికి నాకు రిజిస్ట్రేషన్ పట్టా ఇవ్వలేదు. ఎప్పుడు అడిగినా అంతారెడి అయింది ఇవ్వటమే లేట్ అని అంటున్నారు. ఎంఆర్‌ఓ కార్యాలయానికి వెళ్లనిరోజు లేదు.

– కల్లూరు ప్రసాద్, రైతు కొత్తగంగారం, ములకలపల్లి



జోనల్ క్రీడలకు 104మంది ఎంపిక

అశ్వారావుపేట: అశ్వారావుపేట మండల స్థాయి క్రీడా పోటీల ఎంపికల్లో 104 మంది బాలురును జోనల్‌స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్టు అశ్వారావుపేట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల పీడీ జ్యోతి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు వెంకటేశ్వరరావు, రవి, కుమారి, భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపికయిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పాత విధానాన్నే కొనసాగించాలి

దమ్మపేట: కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత విధానాన్నే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలానికి చెందిన పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు బుధవారం సాయంత్రం తహసీల్దార్ భద్రకాళిని కలిసి విన్నవించారు. 2004 తర్వాత నియామకం పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు కొత్త పెన్షన్ విధానం వల్ల తీరని నష్టం జరుగుతుందని తెలిపారు. ఈ విధానం కారణంగా పదవీ విరమణ పొందిన తరువాత ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉపయోగాలుండవని తెలిపారు. ఈ విధానాన్ని రద్దుచేసి, పాత విధానాన్ని కొనసాగించాలని ఆ వినతిలో పేర్కొన్నారు. పీఆర్‌టీయూ, టీటీఎఫ్, ఎస్టీయూ, యూటీఎఫ్, ఏటీఏ, ఏటీఎఫ్ సంఘాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

న్యాయం చేయాలి



ప్రభుత్వం చేపట్టిన సీతారామ ప్రాజెక్ట్ కాలువ పనులకు ఎంతో మంది రైతులు భూములు కోల్పోతున్నారు. మాధారం, కమలాపురం, సత్యంపేట, రామాంజనేయపురం గ్రామాల్లో రైతులందరూ తమకున్న ఎకరా, రెండెకరాలు పొలం కాలువ కింద పోతే జీవితాంతం ఎలా బతకాలని ఆందోళన చెందుతున్నారు. భూములు కోల్పోతున్న రైతులందరికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారంగా ఎకరానికి రూ.12 లక్షలు ఇవ్వాలి. కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలి.

వెండితెర



తెలుగు

జయజానకినాయక: వెంకటదుర్గ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30; శ్రీనివాస (సత్తుపల్లి) 11.15, 2.30, 6.30, 9.30. **అర్జున్‌రెడ్డి:** శ్రీబాలాజీ (సత్తుపల్లి), 11.30, 2.30, 6.30, 9.30. **నేనేరాజు నేనేమంత్రి:** సాయిసుమన్ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30, బాలాజీ (దమ్మపేట) 11.30, 2.30, 6.30, 9.30; శ్రీసాయి బాలాజీ (సత్తుపల్లి), 11.30, 2.30, 6.30, 9.30, **వివేకం:** కృష్ణా(సత్తుపల్లి) 11.15, 2.30, 6.30, 9.30,

నిమజ్జనం షురూ..

పోటాపోటీగా లడ్డూ వేలంపాట

వినాయక చవితి వేడుకలను అశ్వారావుపేట నియోజక వర్గ ప్రజలు ఘనంగా జరుపుతున్నారు.. వేడుకల్లో భాగంగా పలు చోట్ల అన్నదానం, లడ్డూ వేలంపాట నిర్వహించారు.. అనంతరం డప్పు వాయిద్యాలు, తీన్‌మార్ నృత్యాల నడుమ ఊరేగింపుగా వెళ్లి విగ్రహాలను నిమజ్జనం చేశారు.

– అశ్వారావుపేట



దమ్మపేట: కొత్తూరులో ఊరేగింపులో యువకులు





అశ్వారావుపేటరూరల్: ఊరేగింపు దృశ్యం, లడ్డూ దక్కించుకున్న భక్తులు



చంద్రుగొండలో ఊరేగింపు..



అశ్వారావుపేటరూరల్: ఊరేగింపులో మహిళలు, యువతులు



జమ్మిగూడెంలో భక్తులకు అన్నదానం

చంద్రుగొండలో భారీ వర్షం



నిండిన గంటే వీరయ్యకుంట

చంద్రుగొండ/అన్నపురెడ్డిపల్లి: మండలంలో మంగళవారం రాత్రి భారీ వర్షం పడింది. చెరువులు నిండి అలుగులు పారుతున్నాయి. వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. సీతాయిగూడెంలోని వెంగళరాయ సాగర్, మద్దుకూరు గ్రామంలోని మద్దుకూరు ప్రాజెక్ట్, అన్నపురెడ్డిపల్లిలోని అన్నదైవం, నామవరంలోని రాముడు చెరువు ఇలా అనేక గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండాయి. ఎగువ భాగంలో కురిసిన వర్షాలకు సీతాయిగూడెం వాగు, రావికంపాడు ఏడుమెలికలవాగు, చంద్రుగొండలోని లంకలవాగు పొంగి ప్రవహించాయి.

బహుమతులు అందజేత



ములకలపల్లి: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బుధవారం స్థానిక జెడ్పీటీసీ బత్తుల అంజి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎసెంసీ చైర్మన్ ముదిగొండ రాంబాబు, ఉపాధ్యాయ సిబ్బంది, పీటీలు పాల్గొన్నారు.

ఆంధ్రాబ్యాంకు ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

దమ్మపేట: రోజు రోజుకు వ్యాపార, వాణిజ్య, వ్యవసాయపరంగా అభివృద్ధి చెందుతున్న దమ్మపేటలో ఆంధ్రాబ్యాంకు ఏర్పాటు చర్యలు తీసుకోవాలని పామాయిల్ రైతు సంఘం మండల అధ్యక్షుడు దారా తాతారావు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలసి విన్నవించినట్లు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో ఉన్న మంత్రి తుమ్మలను సంఘ ప్రతినిధులు దారా మల్లికార్జునరావు (ఉపసర్పంచ్), ఏఎంసీ మాజీ చైర్మన్ పసుమర్తి ముక్తేశ్వరరావుతో కలసి ఈ మేరకు విన్నవించారు. పామాయిల్ ఫ్యాక్టరీకి పంట రవాణాకు సంబంధించి ఆయిల్‌ఫెడ్ చెల్లించే చార్జీలను 2012లో పెంచారని తెలిపారు. తిరిగి రవాణా చార్జీలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగా తెలంగాణాలో కూడా ఐదేళ్లలోపు చనిపోయిన పామాయిల్ మొక్కలను రైతులకు ఉచితంగా అందజేసేలా చర్యలు తీసుకోవాలని కోరామని, వీటికి మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఏకపక్షంగా లబ్ధిదారుల ఎంపిక

పలువురి ఆరోపణ

దమ్మపేట: మండల పరిధిలోని అంకంపాలెంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక అంతా ఏకపక్షంగా జరిగిందని కాంగ్రెస్‌కు చెందిన వాడే వెంకటరావు, కాకా ప్రసాద్, గిరిజన సంఘం నేత పెనుబల్లి సర్వయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అంకంపాలెంలో బుధవారం లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపుకు సంబంధించి లాటరీ నిర్వహించేందుకు సభ నిర్వహించారు. ఈ సభకు ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తున్న సమయంలో వారు అడ్డు తగిలారు. ఏజెన్సీ చట్టానికి విరుద్ధంగా లబ్ధిదారుల ఎంపిక చేశారని ఆరోపించారు. గ్రామసభ నిర్వహించకుండా ఎంపిక చేసి, ఇప్పుడు పేర్లు చదవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో టీఆర్ఎస్ నాయకులకు, వారికి మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. నిబంధనల ప్రకారమే ఎంపిక జరిగిందని సర్పంచ్ మోకాళ్ల గురుమూర్తి చెప్పడంతో సర్దుమణిగింది.



వాగ్వాదానికి దిగుతున్న లబ్ధిదారులు

Zone Guide

ముగ్గురి బైండోవర్

చంద్రుగొండ: మండలంలోని శ్రీపురం గ్రామానికి చెందిన ముగ్గురు కాపుసార తయారిదారులను బుధవారం తహసీల్దార్ కనకదుర్గ ఎదుట బైండోవర్ చేశారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై ఈడీఎస్ స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని బండారుగుంపు, నారంగుంపు గ్రామాల్లో బుధవారం వినాయకపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో దోమల మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ సున్నం రామలక్ష్మయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు ప్రసాద్, సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

లక్కినేనికి సన్మానం



రమణను సన్మానిస్తున్న తాటి వెంకటేశ్వర్లు

అశ్వారావుపేట: అశ్వారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన లక్కినేని వెంకటరమణను ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. లక్కినేని వెంకటరమణ సేవలను పలువురు కొనియాడారు.

వెంకటియాతండాలో వైద్యశిబిరం

చంద్రుగొండ: మండలంలోని పోకలగూడెం పంచాయతీ వెంకటియతండాలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. రోగులను పరీక్షించి మందులు ఇచ్చారు. ముందు జాగ్రత్తగా రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో చంద్రుగొండ పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: సాదాబైనామాలు

ఎం.భద్రకాళి

తహసీల్దార్, దమ్మపేట



ప్రశ్న: మండలంలో సాదాబైనామాలకు సంబంధించి ఎన్ని దరఖాస్తులు అందాయి?

జవాబు: మండలం మొత్తం మీద 2429 దరఖాస్తులు తమకు అందాయి.

ప్రశ్న: వీటిలో ఎన్ని దరఖాస్తులు తిరస్కరణకు గురైయ్యాయి.?

జవాబు: వచ్చిన 2429 దరఖాస్తుల్లో 1973 దరఖాస్తులను వివిధ కారణాలచేత తిరస్కరణకు గురైయ్యాయి.

ప్రశ్న: మరి ఎన్ని దరఖాస్తులకు ఆమోదం తెలిపారు.?

జవాబు: వాటిలో 457 దరఖాస్తులకు ఆమోదం అయ్యాయి.

ప్రశ్న: ఎంతమందికి సాదాబైనామాల పట్టాలిచ్చారు.?

జవాబు: ఇప్పటి వరకు 50 మంది వరకు వాటికి సంబంధించి పట్టాలందజేశాం. మొత్తం ఆన్‌లైన్ ప్రక్రియ నడుస్తోంది.

– దమ్మపేట



పర్ణశాల: మండలంలోని చిన్న బండిరేవు గ్రామంలో ప్రధాన రహదారిపై నీరు నిలిచి బురద కావడంతో ద్విచక్ర వాహనదారులు జారిపడి గాయాల పాలవుతున్నారు. రోడ్డు పక్కన మిషన్ భగీరథ పైపులైన్ కోసం గుంతను తవ్వి ఆ మట్టిని రోడ్డు పక్కన పోశారు. దీంతో అది వర్షాలకు రోడ్డు మీదకు వచ్చి బురదగా తయ్యారైంది. వెంటనే అధికారులు స్పందించి గుంతను పూడ్చి రోడ్డుపై నీరు నిలవ్వకుండా చర్యలు తీసుకోవాలి.

పంపిన వారు: సత్యప్రసాద్, చిన్నబండిరేవు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 99080 81167

అంతా మీ ఇష్టమేనా.!

- నిధుల వ్యయంపై ఎంపీటీసీ సభ్యుల అభ్యంతరాలు
- ఎంపీడీఓతో ఎంపీపీ శాంతమ్మ వాగ్వాదం
- వివాదాన్ని పట్టించుకోని ఉన్నతాధికారులు

భద్రాచలం: మండల పరిషత్‌లో ఎంపీడీఓ, ప్రజా ప్రతినిధుల మధ్య వివాదం జఠిలమవుతుంది. నిధుల వ్యయంపై ఎంపీడీఓ ఇచ్చిన నివేదిక అంతా తప్పుల తడకగా ఉందని ఎంపీటీసీ సభ్యులు తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఎంపీడీఓ తీరుకు వ్యతిరేకంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ సభ్యులంతా ఎంపీపీ శాంతమ్మ చాంబర్‌లో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఇదే సమయంలో ఎంపీడీఓ రమాదేవి రావటంతో నిధుల ఖర్చు వ్యవహారంపై సుధీర్ఘంగా చర్చ జరిగింది. నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ, అధికారుల వ్యవహార శైలితో పనుల్లో పురోగతి కనిపించటం లేదని ఎంపీటీసీ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల పరిషత్ పాలక మండలి తీర్మాణాలు లేకుండా, ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారంటూ ఎంపీడీఓ తీరును తప్పుపట్టారు. అంతా మీ ఇష్టమైతే, ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులుగా ఇక మేమెందుకంటూ ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అనుమానాలను నివృత్తి చేయాల్సిందే...

అభివృద్ధి పనులు చేపట్టేందుకని తాము చేసిన తీర్మాణాలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరించారని ఎంపీటీసీ సభ్యులు అంటున్నారు. ఎంపీడీఓ ఇచ్చిన నివేదికల్లో పారదర్శకత లోపించిందని, దీనిపై నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిందేనని వారు పట్టుబట్టారు. ట్రేజరరీ బిల్లుల ప్రకారం రూపొందించిన పనులు చెల్లింపుల లెక్కల ప్రకారం రూ.86,39,451లు ఇంకా నిల్వ ఉందని ఎంపీడీఓ రమాదేవి ఎంపీటీసీలకు అందజేసిన నివేదికలో తెలిపారు. మొదటి దపాగా చేసిన 27 పనులకు ఇప్పటి వరకూ రూ.65.31 లక్షలు, రెండో దపాగా చేస్తున్న పనులకు రూ.77.49 లక్షలు చెల్లించినట్లుగా నివేదికల ద్వారా వెల్లడించారు. అంటే ఈ రెండు కలిపితే రూ.1,43,80,000 లక్షల ఖర్చు కనిపిస్తోంది. ఈ లెక్కన ఇంకా రూ.76.31,585లు మిగిలి ఉంటాయి. దీని ప్రకారమే పనుల చెల్లింపులకు మిగిలిన నిల్వకు సుమారుగా రూ.10 లక్షలు తేడా కనిపిస్తోంది. ఇంకా అనేక పనులు పరోగతిలో ఉండగా, వాటికి చెల్లింపులు చేయాల్సి ఉంది.

ఇంతకీ దోషులెవరు...

తీర్మాణాలు లేకుండా ఎందుకు పనులు చేశారని ఎంపీటీసీలు నిలదీసిన సమయంలో ఎంపీపీ చెబితేనే ఆలా చేశామని, ఇందుకు ఆమె సంతకాలు కూడా ఉన్నాయని ఎంపీడీఓ రమాదేవి చెప్పారు. దీనిపై ఎంపీపీ శాంతమ్మ తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. పాలక మండలి ఏర్పాటైన నాటి నుంచి అసలు దేనికి ఎంత ఖర్చు చేశారో లెక్క చెప్పాలంటూ నిలదీశారు. తక్షణమే రికార్డులు తీసుకొచ్చి తన ముందు ఉంచాలని, ఎంపీటీసీ సభ్యులందరీ సమక్షంలోనే లెక్క చెప్పాలని పట్టుబట్టారు. సమగ్ర నివేదికలు తయారు చేసేందుకు రెండు రోజులు గడువు కావాలని ఎంపీడీఓ కారారు. ఆదివారం లోపు తమకు పక్కా లెక్క చెప్పకపోతే ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగుతామని సభ్యులు తెలిపారు. ఇంత జరుగుతున్నా దీనిపై ఉన్నతాధికారులు పట్టించుకోకపోవటం అనేక అనుమానాలకు తావిస్తోంది.



సమావేశమైన ఎంపీపీ శాంతమ్మ, ఎంపీటీసీ సభ్యులు

న్యూస్‌బాక్స్

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

భద్రాచలంటౌన్:

కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం కొనసాగించాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు ఉద్యోగ, ఉపాధ్యాయ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ చల్లగుళ్ల నాగేశ్వరరావు లేఖ రాసి, దాని ప్రతులను ఆర్డీఓ కార్యాలయంలోని అధికారులకు అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆగష్టు 1, 2004న ప్రవేశపెట్టిన కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల తెలంగాణలో 1,20,571 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు వారి కుటుంబాలకు సామాజిక భద్రత లోపించిందన్నారు. పాత పెన్షన్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నంద్రు గోపీ, ఎస్టీఓ సైదులు, డెక్కా నర్సింహారావు, బీ రామకృష్ణ పాల్గొన్నారు.

జీఓ నం.54 రాజ్యాంగ విరుద్ధం

భద్రాచలంటౌన్: జీఓ నం 54 రాజ్యాంగ విరుద్ధమని గోండ్వానా విద్యార్థి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు సోడి చలపతి అన్నారు. జీఓ నం 54ను రద్దు చేయాలని కోరుతూ ఐటీడీఏ ఎదుట కొనసాగుతున్న దీక్షలు బుధవారం నాటికి 10వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన దీక్షా శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ఆశ్రమాలు, ఎస్ఎంహెచ్‌లు గ్రామ సభ పర్యవేక్షణలో కొనసాగాలని డిమాండ్ చేశారు. జీఓ నం 54 రద్దుకు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. దీక్షల్లో పూనెం రమణబాబు, గడ్డం వెంకన్న బాబు, సతీష్, వినోద్‌కుమార్, శ్రీను, మహేష్, అశోక్, వినిత, సౌజన్య, దుర్గ, పావని ఇర్పా పావని పాల్గొన్నారు.

చట్ట సవరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టొద్దు

భద్రాచలంఅర్బన్: లా కమీషన్ ఇచ్చిన 266వ రిపోర్టు ప్రకారం అడ్వకేట్స్ చట్టం 1961 సవరణలు తెస్తూ కేంద్ర ప్రభుత్వ 2017 న్యాయవాదుల చట్ట సవరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం న్యాయవాదుల మెడపై కత్తి పెట్టనట్లు ఉందని దీనిని ప్రతి ఒక్క న్యాయవాద మిత్రులు వ్యతిరేకించాలని టీఆర్ఎస్ లీగల్ సెల్ డివిజన్ అధ్యక్షుడు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పడిసిరి శ్రీనివాస రావు పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ లీగల్ సెల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయవాదులు పల్లపు మస్తాన్‌బాబు, పర్శిక సోమరాజు, కొలిచలం నవీన్‌కుమార్, ఉప్పు గౌతంకుమార్, రమణ పాల్గొన్నారు.

కేజీబీవీ ఏర్పాటుపై ఆందోళన

- బాలికల పాఠశాలలో వద్దంటూ అధికారులకు విన్నపం
- డీఈఓ హయగ్రీవాచార్య హామీతో సద్దుమణిగిన వివాదం

భద్రాచలం: భద్రాచలంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీఏ) ఏర్పాటుపై అధికారుల తొందరపాటు నిర్ణయాలు విద్యార్థుల తల్లిదండ్రుల్లో అనుమానాలను రేకెత్తిస్తుంది. భద్రాచలానికి మంజూరైన కేజీబీవీని తాత్కాలికంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రారంభించేందుకు సంబంధిత అధికారులు సిద్ధమయ్యారు.అంతటితో ఆగకుండా బాలికల పాఠశాల నుంచి కొంతమంది విద్యార్థులను కూడా కేజీబీవీకి కేటాయించాలని సదరు అధికారులు అనటంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం పాఠశాలకు వెళ్లి, దీనిపై హెచ్‌ఎం కె.పద్మను వివరణ కోరారు. పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ గంటా దేవి ఆధ్వర్యంలో ఎస్ఎంసీ సభ్యులంతా సమావేశమై దీనిపై చర్చించారు. అయితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేజీబీవీ ఏర్పాటుకు అనుమతించటం జరిగిందని, దీనిలో తమ ప్రమేయమేమీ లేదని హెచ్‌ఎం పద్మ చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న కేజీబీవీ లైజనింగ్ అధికారి రాజా శ్రీనివాస్ ఎస్ఎంసీ సభ్యులతో చర్చించారు. తమ అనుమతి లేకుండా పాఠశాల ప్రాంగణంలో కేజీబీవీ ఏర్పాటు తగదని వారు చెప్పటంతో ఈ విషయాన్ని రాజా శ్రీనివాస్, ఎంఈఓ వెంకటేశ్వరరావు జిల్లా విద్యాశాఖాధికారి హయగ్రీవాచార్యతో ఫోన్‌లో మాట్లాడించారు. అయితే మూడు నాలుగు నెలల్లో ఇక్కడి నుంచి వేరే చోటకు వెళ్లిపోతామని రాత పూర్వకంగా హామీ ఇవ్వాలని ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ జీ దేవి, డీఈఓను కోరారు. దీనిపై హామీ ఇవ్వటంతో వివాదం సమసినట్లెంది.

డ్రాపవుట్ లేకున్నా...

భద్రాచలం పట్టణంలో డ్రాపవుట్ లేరని విద్యాశాఖ అధికారులు గతంలో నివేదిక ఇచ్చారు. ఇటువంటి పరిణామంలో కేజీబీవీ ఏర్పాటు చేయగా, విద్యార్థినిలు ఎక్కడ నుంచి తీసుకొస్తారనేది ప్రశ్నార్థకమైంది.



ఎస్ఎంసీ సభ్యులతో చర్చిస్తున్న ఎంఈఓ, లైజనింగ్ అధికారి

ప్రభుత్వం తీరు మార్చుకోవాలి

చర్ల: తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల పట్ల వ్యవహరిస్తున్న తీరును మార్చుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చర్లలో ఐసీడీఎస్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. అరవై ఏళ్లు నిండిన అంగన్‌వాడీ కార్యకర్తలకు వన్‌టైం సెటిల్‌మెంట్ తరహాలో రూ.60 వేలు, ఆయాలకు రూ.30 వేలు చెల్లించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీఐటీయూ నాయకులు నరేష్, వెంకట్, అంగన్‌వాడీ కార్యకర్తలు రాధా, కృష్ణవేణి పాల్గొన్నారు.



వెండితెర



ఫిదా
ఏషియన్ ఉదయభాస్కర్
11.00, 2.30, 6.00, 9.00.
అర్జున్‌రెడ్డి
విజయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.
జయ జానకీ నాయక
గోపాలకృష్ణ
11.00, 2.00, 6.00, 9.00.



గిరిజన సహకార సంస్థ (జీసీసీ) కార్యాలయం (ఇన్‌సెట్) ఖమ్మం జిల్లా అని రాసి ఉన్న దృశ్యం

ఇంకా ఖమ్మం జిల్లాయేనా..!

భద్రాచలం: పట్టణంలోని గిరిజన సహకార సంస్థ (జీసీసీ) కార్యాలయంపై ఇంకా ఖమ్మం జిల్లా పేరే కనిపిస్తుంది. జిల్లాల విభజన జరిగి ఏడాది కావస్తున్నప్పటకీ, ఇక్కడి అధికారులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అని గుర్తుకు రాకపోవటం గమనార్హం. ఇదిగో ఈ దృశ్యాలే ఇందుకు నిదర్శనం.

ఐద్వా మండల కమిటీ ఎన్నిక



అధ్యక్షు, కార్యదర్శులు

దుమ్ముగూడెం: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలో ములకపాడు సీపీఎం కార్యాలయంలో బుధవారం ఆ సంఘం సమావేశం జరిగింది. మండల అధ్యక్షురాలిగా మర్మం సుజాత, కార్యదర్శిగా సరియం రాజమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు పాల్గొన్నారు.

గణనాథుల నిమజ్జనం

భద్రాచలంటౌన్: గోదావరి నదిలో గణనాథుల విగ్రహాలు నిమజ్జనానికి తరలివస్తున్నాయి. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన గణనాథునికి శోభాయాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్‌ఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్‌ఐ అబ్బయ్యలు, పోలీసులు పాల్గొన్నారు.

మైనార్టీ అనుబంధ సంఘం అధ్యక్షుడిగా రహీమ్



మాట్లాడుతున్న తోటమళ్ల సుధాకర్

దుమ్ముగూడెం: మండల మైనార్టీ అనుబంధ సంఘం అధ్యక్షుడిగా ఎస్డీ రహీమ్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మండలంలోని లక్ష్మీనగరం టీఆర్‌ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తోటమళ్ల సుధాకర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ ముస్లిం సోదరులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి కణితి లక్ష్మణ్, రైతు సంఘం అధ్యక్షుడు బత్తుల శోభన్, సర్పంచ్‌లు కణితి రాముడు, సమ్మయ్య, నాయకులు కెల్లా.శేఖర్, జీరి సత్యనారాయణరెడ్డి, అల్లాడి.పాపారాజు, వెంకటేష్, నాగేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

భద్రాచలంఅర్బన్: భద్రాచలం ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలోని నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ ఎల్ జయశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కే లక్ష్మీపురం, చిననల్లబెల్లి, బండిరేవు, పర్ణశాల, దుమ్ముగూడెం, లక్ష్మీ నగరం, నర్సాపురం, సీతారాంపురం, తూరుబాక గ్రామాల్లో దాడులు నిర్వహించి నాటుసారాను అమ్ముతున్న ఇరువురిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుంచి 6 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపినట్లు ఆమె తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్‌ఐ పీ శైలజ, హెడ్ కానిస్టేబుల్స్ వీరబాబు, ఎస్‌డీ అలీం, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సైంజ్ శాఖ దాడులు

పర్ణశాల: మండలంలోని కె.లక్ష్మీపురంలో బుధవారం ఎక్సైంజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. పక్కా సమాచారంతో నిర్వహించిన ఈ దాడుల్లో గుడుంబా కాస్తున్న అర్జున్, లక్ష్మయ్య అనే వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 6 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో భద్రాచలం ఎక్సైంజ్ ఎస్‌ఐ. శైలజ, సిబ్బంది వసంత, హాలీమ్, రామారావు పాల్గొన్నారు.

అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి



మాట్లాడుతున్న కొమరం దామోదర్

దుమ్ముగూడెం: మండలంలో మారుమూల గ్రామాల అంతర్గత రహదారులు మరమ్మతులకు గురై వర్షాకాల సీజన్‌లో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని టీడీపీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్ డిమాండ్ చేశారు. మండలంలో లక్ష్మీనగరంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలంలో గౌరారం చప్టాపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, కొత్తమారేడుబాక వద్ద ఉన్న ముట్ల వాగుకు బ్రిడ్జి లేక గిరిజనులు నానా ఇబ్బందులు పడుతున్నారని, అదే విధంగా రామకృష్ణాపురం నుంచి వైట్‌నాగారానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైయిందని, కొమ్మనాపల్లి నూతి కాల్వకు బ్రిడ్జి సౌకర్యం లేక 30 వేల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మారాయిగూడెం గ్రామంలో పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు కల్లూరి రవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జెట్టి.శ్రీనివాస్, వర్సా.చింతయ్య, కణితి.సత్యనారాయణ, రామకృష్ణ, వెంకటేష్, పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవుడికి భవిష్యత్తు

భద్రాచలంటౌన్: మొక్కలతోనే మానవుని భవిష్యత్తు ముడిపడి ఉందని భద్రాచలం సర్పంచ్ భూక్యా శ్వేత అన్నారు. బుధవారం గ్రీన్ భద్రాద్రి, సెయింట్ ఫాల్స్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో బ్రిడ్జి పాయింట్ వద్దనున్న పార్క్ నందు నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మొక్కల వల్ల పర్యావరణ సమతుల్యం ఏర్పడుతుందన్నారు. చెట్లు లేక పోవడం వలన సహజంగా వర్షాలు కురవడం లేదన్నారు. వర్షాలు పడకపోవడం వలన వ్యవసాయం దెబ్బతింటుందన్నారు. ప్రతి ఒక్కరూ హరితహారంలో పాల్గొని మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ జీఎస్ శంకరరావు, కడాలి నాగరాజు, భూపతిరావు, కామిశెట్టి కృష్ణ, కామిశెట్టి రాము, బెల్లంకొండ రాంబాబు, చారుగుళ్ల వెంకట నాగభూషణం, సెయింట్ ఫాల్స్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కల్వకూరి అబ్రహాం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తేగడలో వైద్య శిబిరం

చర్ల: మండలంలోని సత్యనారాయణపురం ప్రభుత్వ వైద్యశాల పరిధిలో గల తేగడలో బుధవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో మొబైల్ వైద్యాధికారి డాక్టర్ పర్శియానాయక్ 55 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా ఐదుగురికి జ్వరాలు ఉండడంతో వారి నుంచి రక్త నమూనాలు తీసుకున్నారు.ఈ శిబిరంలో వైద్యాధికారి పర్శియానాయక్‌తో పాటు ఏపీఎంఓ ముత్యాలరావు, హెచ్ఈఓ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ వరప్రసాద్, ఎన్‌ఎన్‌ఎం రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

సుందరయ్య కాలనీలో వైద్యశిబిరం

మండలంలోని చర్ల ప్రభుత్వ వైద్యశాల పరిధిలో గల సుందరయ్య కాలనీలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో చర్ల ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ జానకిరాం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో హెచ్ఈఓ బాబూరావు, హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేధింపుల భర్తకు జైలుశిక్ష

భద్రాచలం: అదనపు కట్నం కోసమని కట్టుకున్న భార్యను తరచూ వేధింపులకు గురిచేస్తున్న భర్తకు ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ భద్రాచలం ఫస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కేకేవీ బులికృష్ణ బుధవారం తీర్పు ఇచ్చారు. భద్రాచలం పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీకి చెందిన రణం శ్రీనివాస్, నాగమణికి పదేళ్ల క్రితం వివాహమైంది. కొంతకాలం వారి సంసారం సాఫీగానే సాగింది. అయితే ఆ తరువాత తనకు అదనపు కట్నం కావాలని శ్రీనివాస్ తన భార్యను తరచూ వేధింపులకు గురి చేసేవాడు. దీనిపై 2011లో పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి, కోర్టుకు రిమాండ్ చేశారు. ఈ కేసులో వాదోపవాదాలు విన్న మేజిస్ట్రేట్ బులికృష్ణ నింధితుడు శ్రీనివాస్‌పై నేరం రుజువైనందున అతనికి ఆరు నెలలు జైలుతో పాటు, రూ.2 వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది.

ఏబీవైఎంఎస్ జిల్లా మహిళా కార్యదర్శిగా వెంకటరమణ



సాయల వెంకటరమణ

చర్ల: అఖిల భారత యాదవ మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కార్యదర్శిగా చర్లకు చెందిన సాయల వెంకటరమణ ఎంపికయ్యారు. పాల్వంచలోని పెద్దమ్మతల్లి ఆలయం వద్ద జరిగిన జిల్లా మహాసభలో వెంకటరమణను జిల్లా మహిళా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా గురువారం చర్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తనపై నమ్మకంతో జిల్లా కమిటీలో స్థానం కల్పించిన జిల్లా అధ్యక్షుడు పరమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి యాకయ్య యాదవ్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

దేవస్థానం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరణ



మురళీ కృష్ణారెడ్డి

దుమ్ముగూడెం: మండల ఆత్మా రామచంద్ర స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్‌గా తేతలి మురళీకృష్ణారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ ఏడాది జూన్ 5న ఎండోమెంట్ నుంచి కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదే రోజు ఆయన ఆత్మారామాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటమళ్ల సుధాకర్, మండల కార్యదర్శి కణితి లక్ష్మణ్, రైతు సంఘం అధ్యక్షుడు బత్తుల శోభన్ బాబు, కమిటీ సభ్యులు శ్రీరామ్మూర్తి, శివశంకర్‌రెడ్డి, నాయకులు పాపారాజు, సత్యనారాయణరెడ్డి, సింగరయ్యరెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేస్తున్న డీఐఈఓకు సన్మానం



సన్మానం చేస్తున్న కళాశాల అధ్యాపకులు

భద్రాచలంటౌన్: పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖమ్మం, భద్రాద్రి జిల్లాల ఇంటర్మీడియట్ ఎడ్యూకేషన్ ఆఫీసర్ డీ ఆండ్రూస్‌ను ఘనంగా సన్మానించారు. గురువారం ఉద్యోగ విరమణ చేయనున్న సందర్భంగా ఆయనకు కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి అధ్యక్షతన విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి మాట్లాడుతూ.. ఇంటర్ విద్యలో ఆంగ్ల అధ్యాపకుడిగా పనిచేసి ఉన్నత పదువులు నిర్వహించి ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత ఆండ్రూస్‌దే నన్నారు. భద్రాచలం కళాశాలలో 14సంవత్సరాలు ఇంగ్లిష్ అధ్యాపకునిగా పని చేసి ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగటానికి దోహద పడ్డారన్నారు. కార్యక్రమంలో బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జహీర్ అహ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సన్మాన కార్యక్రమంలో జీజెఎల్‌ఏ భద్రాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు జే రమేష్‌బాబు, లైబ్రేరియన్ కె.పోచాలరావు, అధ్యాపకులు కె.పవన్‌కుమార్, ఎస్‌డీ ఖుర్షీద్ అహ్మద్, పి.ఆనందబాబు, టి.సురేందర్, ఎస్.పద్మజ, సుధాకర్‌రెడ్డి, జి.బాలకృష్ణ, పి.బాబు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గణేష్‌కు వీడ్కోలు

వినాయక నిమజ్జనంలో ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు



పీవీకాలనీలో గణేష్ ఉత్సవాల్లో మహిళా భక్తులు

మణుగూరుటౌన్: మండలంలోని పలు వినాయక మండపాల వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనంతరం ఐదు రోజులు పూజలందుకున్న విజయవిఘ్నేశ్వర స్వామిని ఘనంగా నిమజ్జనం చేశారు. అంబేడ్కర్ సెంటర్, ఆంధ్రా బ్యాంక్ ఎదురుగా, మెకానిక్‌షాపుల ఆధ్వర్యంలో, బాపనకుంట, పలు ప్రాంతాల్లోని గణనాథులను ఊరేగిస్తూ మేళతాళాలతో గోదావరి తీరానికి తీసుకెళ్లారు.



అంబేడ్కర్ సెంటర్‌లో అన్నదానం

సింగరేణి ఆధ్వర్యంలో...

మణుగూరు: సింగరేణి కార్మికులు నివాసముండే పీవీకాలనీలోని స్పెషల్‌డీ ఏరియాలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనోత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మహిళలు, సింగరేణి కుటుంబాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. దీంతో కాలనీలో పండగ వాతావరణం నెలకొంది.

పినపాక: తోగ్గూడెం గ్రామంలో ఆదర్శయూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరస్వామిని బుధవారం పలురకాల కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు వినాయకునికి ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గత 10సంవత్సరాలుగా విజయవిఘ్నేశ్వరస్వామి నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

కరకగూడెం: సీతారాంపురం గ్రామంలో నిమజ్జన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. యువకులు ఉట్టికొట్టేందుకు పోటీ పడ్డారు. అనంతరం గణనాథున్ని గ్రామంలో ఊరేగింపుగా నృత్యాల నడుమ నిమజ్జనానికి తీసుకెళ్లారు.

గుండాల: బొజ్జ గణపయ్యను స్థానికులు అత్యంత భక్తి శ్రద్ధలతో బుధవారం నిమజ్జనం చేశారు. ఐదు రోజుల పాటు పూజారి ఎస్. వెంకన్న ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో విగ్రహంతో భారీ ఊరేగింపు చేశారు. డోలీల చప్పుళ్లతో నృత్యాలు చేశారు. రంగులు చల్లుకుంటూ, టపాసులు కాల్చారు. ఆదినారాయణ, ప్రభాకర్, శ్రావణ్, రమేష్, సంతోష్, వెంకన్న, రాంబాబు, ఓదన్న, సాగర్ పాల్గొన్నారు.

సీఐ ప్రత్యేక పూజలు

అశ్వాపురం: గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఐదు రోజులు పూర్తి కావడంతో మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఆరవ రోజు బుధవారం వినాయక నిమజ్జనం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలో ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట వర్తక సంఘం ఆధ్వర్యంలో.. అన్నదానం పెద్ద ఎత్తున నిర్వహించారు.

సీఐ అల్లం నరేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వర్తక సంఘం నిర్వాహకులు దోసపాటి వెంకటేశ్వర్‌రావు, పిచ్చేశ్వరరావు, ధర్మారావు, ప్రసన్నరెడ్డి, కొండలరావు, రాము తదితరులు పాల్గొన్నారు.



నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న సీఐ నరేందర్, వర్తక సంఘం నాయకులు

క్రీడలు పోటీతత్వాన్ని పెంచుతాయి

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

మణుగూరు: విద్యార్థి దశలో క్రీడలు పోటీతత్వాన్ని పెంచుతాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడలను ఎమ్మెల్యే పాయం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. క్రీడలు స్నేహభావాన్ని పెంచుతాయని, పోటీదారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. అనంతరం క్రీడల పతాకాన్ని ఆవిష్కరించారు. కాగా మొదటి రోజు 18 పాఠశాలలకు చెందిన క్రీడాకారులు జూనియర్, విభాగంలో ఖోఖో, కబడ్డీ క్రీడల్లో పాల్గొన్నారు. ఎంపీపీ చిడెం అంజమ్మ, జెడ్పీటీసీ దుర్గ, సమితిసింగారం సర్పంచ్ భారతి, ఎంఈఓ డోలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రీడల వల్ల స్నేహసంబంధాలు మెరుగుపడతాయి

అశ్వాపురం: క్రీడల వల్ల విద్యార్థుల మధ్య స్నేహసంబంధాలు మెరుగుపడతాయని ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి అన్నారు. మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ జీవీ.రమణ, ఎంపీడీఓ జీ.శ్రీదేవి, మల్లెలమడుగు సర్పంచ్ బేతం మల్లీశ్వరి, ఎంపీటీసీ బండారు బలరాం, ఎస్ఎంసీ చైర్మన్లు ఆవుల రవి, ఏడెల్లి శ్రీను, ప్రధానోపాధ్యాయులు కె.భూలక్ష్మి, శ్రీనివాసరావు, పీఈటీలు ఆరోగ్యం, బీ.వీరన్న, భద్రు, ఇందుమతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెంట్రల్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు విక్కీయాదవ్

మణుగూరుటౌన్: సెంట్రల్‌మెరిట్ స్కాలర్‌షిప్‌కు మణుగూరు శ్రీవిద్య జూనియర్ కళాశాలకు చెందిన విక్కీ యాదవ్ ఎంపికైనట్లు కరస్పాండెంట్ శంకర్ బుధవారం తెలిపారు. డిగ్రీ మూడు సంవత్సరాలు, పీజీ రెండు సంవత్సరాలకు సంవత్సరానికి రూ.80వేల చొప్పున మొత్తం రూ.4లక్షలు ప్రభుత్వం స్కాలర్‌షిప్ కింద అందజేస్తుందన్నారు. విద్యార్థికి కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

కల్యాణం అయింది.. 'లక్ష్మి' రాలేదు



మాట్లాడుతున్న బాధితులు

అశ్వాపురం: కల్యాణలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకొని సంవత్సరం గడిచినా డబ్బులు రావడం లేదని అధికారులు స్పందించి డబ్బులు వెంటనే మంజూరు చేయాలని చింతిర్యాల కాలనీకి చెందిన పలువురు బాధితులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం బాధితులు విలేకరులతో మాట్లాడారు. నిరుపేద కుటుంబాల వారమైన మేము కల్యాణలక్ష్మి డబ్బులు వస్తాయని అప్పులుచేసి కూతుళ్లకు పెళ్లిళ్లు చేసినట్లు చెప్పారు. సంవత్సరం గడిచింది... తహసీల్ చుట్టూ తిరుగుతున్నాం. నేటికి డబ్బులు మంజూరు కాలేదు. మా కంటె వెనక దరఖాస్తు చేసుకున్న వారికి చెక్కులు వచ్చాయి కానీ మాకు రావడం లేదు. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాలు మావి. అధికారులు ఇప్పటికైనా స్పందించి కల్యాణలక్ష్మి డబ్బులు మంజూరు చేసి మా కుటుంబాలను ఆదుకోవాలనా వాపోయారు. సమావేశంలో బాధితులు ఏడెల్లి సుశీల, మోతుకూరి శ్రీను, రెడ్డి శాంత, జక్కుల శాంతమ్మ పాల్గొన్నారు.



మన పినపాక

సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం । ఆగస్టు । 31 । 2017

వెండితెర



అర్జున్ రెడ్డి : శ్రీసత్యభాస్కర పిక్చర్ ప్యాలెస్ (బండారుగూడెం), శివం (సారపాక) బూర్గంపాడు,

లై: సీతారామ థియేటర్

వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించాలి

పినపాక: దివంగత మాజీ సీఎం వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని సెప్టెంబర్ 2న పినపాక, మణుగూరు మండలాల్లో నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. పార్టీ మణుగూరు, పినపాక మండలాల అధ్యక్షులు పసునూరి ఉప్పల్‌రెడ్డి, అహ్మద్ హుస్సేన్, రమేష్‌రెడ్డిలు బుధవారం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లో విలేకర్లతో మాట్లాడారు. నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

గొర్రెల పంపిణీపై దృష్టి సారించాలి

అశ్వాపురం: గొర్రెల, మేకల పెంపకందారుల సహకార సంఘాలకు ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న గొర్రెల పంపిణీ పథకంపై అధికారులు దృష్టి సారించి అక్రమాలు జరగకుండా చూడాలని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వేములపల్లి రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. సబ్సిడీపై అందజేసిన గొర్రెలు, మేకలను లబ్ధిదారులు ఇతరులకు అమ్ముకుంటున్నట్లు చెప్పారు. అధికారుల పర్యవేక్షణ లేక ప్రభుత్వం లక్ష్యం నీరు గారుతోందన్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

బేతేలు ప్రార్థన మందిరంలో ఆరాధనలు

బూర్గంపాడు: స్థానిక బేతేల్ ప్రార్థన మందిరంలో బుధవారం తైలాభిషేక ఆరాధన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవ సంజీవరాజు మాట్లాడుతూ.. యేసు చూపిన ప్రేమాభిమానాలను ప్రజలందరికీ పంచాలన్నారు. శాంతి, ప్రేమలతోనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రత్యేక గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో దైవజనులు జీ రూప, జీ విశ్వాసరావు, కే రాములు పాల్గొన్నారు.

జ్వరంతో యువకుడి మృతి

ఆళ్లపల్లి: జ్వరంతో బాధ పడుతున్న ఓ యువకుడు బుధవారం మృతి చెందాడు. వివరాలు... బోడాయికుంట గ్రామానికి చెందిన పాయం పవన్‌కళ్యాణ్(15) అనేక యువకుడు వారం రోజులుగా తీవ్ర జ్వరంతో బాధ పడుతుండగా కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై ప్రచారం



పోస్టర్లను వాహనాలకు అంటిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

మణుగూరుటౌన్: రాష్ట్ర ప్రభుత్వం మీజిల్స్, రుబెల్లా నివారణ కోసం చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిన్‌పై మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బుధవారం పట్టణంలోని పలు వాహనాలకు, ఆటోలకు ప్రచార పోస్టర్లను అంటించారు. తొలుత మణుగూరు సీఐ మొగిలి చేతుల మీదుగా పోస్టర్లను ఆవిష్కరించారు. లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ నల్గొండ, ఖమ్మం, సూర్యపేట, యాదాద్రి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఆధ్వర్యంలో ఈ పోస్టర్ల ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.

ప్రజావేదికలో

'ఉపాధి' అవకతవకలు

మణుగూరుటౌన్: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ ఆహార పథకం 11వ విడత సామాజిక తనిఖీలో భాగంగా బుధవారం ఈజీఎస్ కార్యాలయంలో ప్రజావేదిక కార్యక్రమాన్ని ఈజీఎస్ ఏపీఓ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. 1జూన్ 2016 నుంచి 30 జూన్ 2017 వరకు రూ.5 కోట్ల 50లక్షల పనులకు సంబంధించిన వివరాలను ఆడిట్ చేయబడుతుందన్నారు. ఈ ప్రజావేదికకు అదనపు డీఆర్‌డీఓ విజయ్‌చందర్, రాష్ట్ర టెక్నికల్ మానిటరింగ్ అధికారి రజిత, క్వాలిటీ కంట్రోలర్ పాండురంగాచారి, ఏపీడీ బలరాం హాజరయ్యారు. ప్రజావేదికలో పలు ప్రాంతాలకు చెందిన కూలీలు పనులు చేయకుండానే కొంతమందికి సిబ్బంది బిల్లులు చెల్లించారన్నారు. మేట్లు, సిబ్బంది తమ ఇష్టం వచ్చినట్లుగా మస్టర్లు వేసి బిల్లులు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా గ్రూపుల్లో పేర్లు లేకుండానే, ఆధార్ అనుసంధానం లేకుండానే, మస్టర్ రోల్ పూర్తయిన తర్వాత కూడా కూలీలకు హాజరు వేసి తమ ఇష్టం వచ్చినట్లుగా సిబ్బంది బిల్లులు చెల్లించారని వాపోయారు. దీనిపై ఆడిట్ అధికారులు సమగ్ర విచారణ జరిపి జాతీయ పనికి ఆహార పథకంలో పని చేసిన వారందరికీ బిల్లులు అందేలా చూస్తామన్నారు. సమావేశంలో ఎంపీడీఓ డి.పురుషోత్తం, జెడ్పీటీసీ పాల్వంచదుర్గ, ఎంపీపీ చిడెం అంజెమ్మ, సర్పంచ్‌లు బచ్చల భారతి, తాటి పూర్ణచందర్‌రావు, తాటి భిక్షం, వైస్‌ఎంపీపీ ఎడారి రమేష్, ఎస్ఆర్‌పీ సురేష్‌లతోపాటు, ఈజీఎస్ సిబ్బంది, మేట్లు, ఫీల్డ్ అసిటెంట్లు పాల్గొన్నారు.



ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి

కరకగూడెం: పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని పలు ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం చిరుమళ్ల ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం జగన్‌కు సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెడుతున్నట్లు ఉపాధ్యాయులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్య, ఉద్యోగ సంఘాల నాయకులు ఎస్.భాస్కర్, కుమారస్వామి, సీతారాములు, రామచంద్రు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ

గుండాల: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు జోగ రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యా వనరుల కేంద్రం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నూతన సీపీఎస్ విధానంతో వేల మంది ఉపాధ్యాయ, ఉద్యోగుల భద్రత ఆగమ్యగోచరంగా ఉందన్నారు. సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు పెట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంఈఓ జగన్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కల్తి భాస్కర్, సరియా, దస్తగిరి, శ్రీకాంత్, శ్రీనివాస్, నారాయణమ్మ, రాంబాబు, సత్యం, రాజు, బాలు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: సెప్టెంబర్ 1న టీఎస్‌సీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు విజయవంతం చేయాలని ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రవికుమార్ పిలుపునిచ్చారు. బుధవారం మణుగూరు మండలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులతో కలిసి దీక్షా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీపీఎస్ పరిధిలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న జరిగే దీక్షల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తమకు మద్దతు ఉద్యోగ ఉపాధ్యాయులు సైతం సామూహిక సెలవులు పెట్టాలని కోరారు. కలెక్టరేట్‌లో జరిగే ధర్నా దీక్షల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా మణుగూరు మున్సిపాలిటీ ఉద్యోగుల సైతం సామూహిక సెలవు పెట్టి తమ మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మాలోత్ భద్రు, పాండురాజు, బాబులాల్, అంబాజీరావు, శారద, కాళి, జ్యోతి, శివ, కల్పన, సుజాత, శ్రీనివాస్, కిరణ్, సాయిలు పాల్గొన్నారు.



గుండాల మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మణుగూరు: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మణుగూరు పట్టణంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అదే విధంగా మణుగూరు మండలంలో టీబీజీకేఎస్ నాయకులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించేందుకు కష్టపడి పని చేయాలన్నారు. సమావేశంలో బూర్గంపాడు ఏఎంసీ చైర్మన్ సూరపాక విజయనిర్మల, డైరెక్టర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఆత్మ చైర్మన్, డైరెక్టర్లు, సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్లు, టీఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గంలో గల మండలాల, టౌన్ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, టీబీజీకేఎస్ నాయకులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

'గాలి తీసిన' పోలీసులు



పోలీసులు గాలి తీసిన లారీలు

బూర్గంపాడు: లక్ష్మీపురం వద్ద జాతీయ రహదారి పక్కన పార్కింగ్ చేసిన లారీలకు పోలీసులు టైర్లలో గాలి తీశారు. రహదారికి ఇరువైపులా లారీలను పార్కింగ్ చేసివుండటంతో ట్రాఫిక్‌కు ఇబ్బందికరంగా మారుతోందని పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఎస్ఐ ఉదయ్‌కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు లారీల టైర్లకు గాలితీయటంతో పాటు కొన్ని లారీల లైట్లను పగలగొట్టారు. పోలీసు చర్యలను లారీ డ్రైవర్లు తీవ్రంగా ఖండించారు. లోడింగ్‌తో ఉన్నలారీల టైర్లకు గాలితీస్తే వాటిని అక్కడ్నుంచి ఎలా తీయాలని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. లారీలను నిలిపేందుకు సరిపడా యార్డు లేకపోవటంతోనే తప్పనిసరి పరిస్థితుల్లో రోడ్డుపక్కన నిలిపామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎస్ఐ ఉదయ్‌కిరణ్‌ను వివరణ కోరగా... తరచు ప్రమాదాలు జరుగుతున్నా... అక్కడ లారీలు నిలుపుతున్నారని... ఎన్నిమార్లు చెప్పిన పట్టించుకోవటం లేదన్నారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తురాలికి ఆర్థిక సాయం

అశ్వాపురం: మొండికుంట గ్రామానికి చెందిన కిడ్నీ వ్యాధిగ్రస్తురాలు జ్యోతి పద్మకు భారజల కర్మాగార గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.8000 ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం గౌతమీనగర్ కాలనీలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో ఆమె అల్లుడు జంగిలి వీరయ్యకు ఫౌండేషన్ సభ్యులు ఆ డబ్బును అందజేశారు.

30ఎఎన్‌జి27 ఆర్థిక సాయం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు



హలో సాక్షి..

ఇల్లెందు	9705348031
ఇల్లెందు అర్బన్	9848914357
ఇల్లెందు రూరల్	9848834400
టేకులపల్లి	9849246913
కామేపల్లి	9705444250



పట్టణంలోని ప్రధాన రహదారిలో పశువులు అడ్డంగా సంచరిస్తున్నాయి. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది.

పంపినవారు: హరీష్, ఇల్లెందు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705348031

పేరు కొత్త.. ఊరు చెత్త



కొత్తూరు పాఠశాల



నిరుపయోగంగా మారిన వాటర్ ట్యాంక్



అధ్వానంగా మారిన అంతర్గత రోడ్డు



ఇంటి నుంచి తెచ్చుకున్న నీటిని వాడుకుంటున్న విద్యార్థులు

ఇల్లెందు:

అది కొత్తూరు గ్రామం. పేరు కొత్త.. ఊరు చెత్త. రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు గడుస్తూనే ఉంటాయి. అక్కడి సమస్యలు అలాగే ఉంటాయి. ఆ ఊరంతా చెత్త చెత్తగా ఉంటుంది. ఇల్లెందుకు కూతవేటు దూరంలోగల సుదిమళ్ల పంచాయతీలోని కొత్తూరు వాసులు అనేకానేక సమస్యలతో సత మతమవుతున్నారు. 120 కుటుంబాలు నివసిస్తున్న ఇక్కడ మూడు గుంపులు (కొత్తూరు, కొత్తగుంపు, వజ్జవారి గుంపు) ఉన్నాయి. మొత్తం జనాభా సుమారు 600.

ఇవీ సమస్యలు

- ఈ పల్లెలో అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయి. కొన్ని వీధులకు అసలు రోడ్లే లేవు. మరికొన్ని వీధులకు రోడ్లు ఉన్నాయి. ఏం లాభం..? కంకర తేలడంతో గుంతలు ఏర్పడ్డాయి. వీటిలో వర్షపు నీరు చేరింది. నడవడం కూడా కష్టంగా ఉంది. రాత్రి వేళ మరీ దారుణం.
- 50లక్షల రూపాయల అంచనా వ్యయంతో రోడ్డు పనులకు ఇటీవల శంకుస్థాపన జరిగింది. పనులు మొదలవలేదు.
- డ్రెయినేజీల్లో పూడిక తీయటం లేదు. ఈ కారణంగా అవి పూడుకుపోయాయి. కొన్నిచోట్ల మురుగు నీటి నిల్వతో భరించలేని దుర్వాసన వస్తోంది. ఈ వర్షా కాలంలో ఇప్పటివరకు బ్లీచింగ్ పౌడర్ చల్లిన దాఖలాల్లేవు.
- ఈ గ్రామంలో ఇటీవలే మంచినీటి ట్యాంకు ప్రారంభమైంది. దీని నుంచి సగం గ్రామానికే నీరు అందుతోంది.
- ఇక్కడున్న రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఒకదానికి ప్రహరీ లేదు. మరుగుదొడ్లు, మూత్రశాలలు నిరుపయోగంగా మారాయి. పిల్లలు ఆటలాడుకునేందుకు ఆట వస్తువుల్లేవు.
- 2012–13లో రూ.23.75 లక్షల వ్యయంతో పాఠశాల ఆవరణలో వాటర్ ట్యాంక్ నిర్మించారు. ఇది మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. 40వేల లీటర్ల నిల్వ సామర్థ్యమున్న ఈ వాటర్ ట్యాంకు మోటార్ చెడిపోయి నెలలవుతోంది. విద్యార్థులు ఇళ్ల నుంచి బాటిళ్లతో నీటిని తెచ్చుకుంటున్నారు. పాఠశాల ఆవరణలోగల బోరు కూడా చెడిపోయింది.
- ''మా ఊరి పరిస్థితి.. 'పేరు గొప్ప–ఊరు దిబ్బ' సామెత మాదిరిగా తయారైంది. పేరుకేమో కొత్తూరు. ఊరు ఊరంతా సమస్యలే. ఈ కొత్తూరు ఎప్పటికి బాగుపడుతుందో.. మా బాధలు ఎన్నటికి తీరతాయో..'' అని ఈ గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

న్యూస్‌బాక్స్

సమస్యలపై మంత్రులకు నేడు వినతిపత్రం



సమావేశంలో పాల్గొన్న చంద్ర అరుణ తదితరులు

ఇల్లెందురూరల్: మండలంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రులకు ప్రజాప్రతినిధులు నేడు వినతి పత్రం ఇవ్వనున్నారు. మండల ప్రజాప్రతినిధులతో బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యురాలు చంద్ర అరుణ సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ... మండల పర్యటనకు వస్తున్న మంత్రులకు ఇక్కడి సమస్యలతో స్వాగతం పలుకుదామన్నారు. ఏజన్సీ మండలమైన ఇల్లెందు.. అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. బస్ డిపో ఏర్పాటు, సింగరేణి ప్యాసింజర్ రైలు పునరుద్ధరణ, గ్రామాల్లో లింక్ రోడ్ల నిర్మాణం, పోడు భూములకు పట్టాలు, రొంపేడులో బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటు, సుదిమళ్లలో మహిళ డిగ్రీ కళాశాల ఏర్పాటు, ఇందిరమ్మ బిల్లుల మంజూరు, ఉపాధి కూలీల వేతనాల విడుదల, ఇల్లెందు ఏరియా వైద్యశాలలో పోస్టుల ఖాళీలు తదితరాంశాలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లనున్నట్టు చెప్పారు. సమావేశంలో సర్పంచులు వాంకుడోత్ భీంజీ, మోకాళ్ల కృష్ణ, జోగ కాంతారావు, కల్తీ సుభద్ర, వాంకుడోత్ సరోజని, పీఏసీఎస్ చైర్మన్ ఆవుల కిరణ్, డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, కొమరారం ఉప సర్పంచ్ ఉపేంద్ర పాల్గొన్నారు.

ప్రొటోకాల్ రగడ

కొందరు అధికారులు ప్రొటోకాల్ ఉల్లంఘిస్తున్నారని జెడ్పీటీసీ సభ్యురాలు చంద్ర అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు. నాటుసారా అమ్మకాలు నిలిపివేసిన కొందరికి పునరావాసం కింద మేకలను ఎక్సైజ్ అధికారులు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంపిణీ చేశారు. అక్కడున్న జెడ్పీటీసీ సభ్యురాలిని అధికారులు పిలవలేదు. దీనిపై ఆమె అసహనం వ్యక్తం చేశారు.

సీహెచ్‌ఓ ఆశాలత సేవలు చిరస్మరణీయం



ఆశాలత దంపతులతో డీఎంహెచ్‌ఓ, వైద్యులు, సిబ్బంది

టేకులపల్లి: వైద్య శాఖలో 35 సంవత్సరాలపాటు సీహెచ్ ఓ ఆశాలత అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌ఓ) డాక్టర్ దయానంద స్వామి అన్నారు. ఆశాలత ఉద్యోగ విరమణ, వీడ్కోలు సభ బుధవారం సులానగర్ పీహెచ్ సీ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ దయానంద స్వామి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ... 1984 నుంచి 2017 వరకు ఏడు అవార్డులు పొందడం ఆమె సేవాదృక్పథానికి నిదర్శ మని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది ఆమెను ఘనంగా శాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. సులానగర్, రొంపేడు, కొమరారం, ఆళ్ళపల్లి వైద్యులు శ్రీను, అనిత, సంధ్య, స్వాతి, నాగమణి, సిబ్బంది తెరోజా, హరికృష్ణ, రాజు, శ్రీను, రమేష్, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల చర్యలను నిరసిస్తూ ఎన్డీ ప్రదర్శన

ఇల్లెందుఅర్బన్: గ్రామాల్లోని గిరిజన ప్రజలు, ఎన్డీ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల నిర్బంధం, దాడులను నిరసిస్తూ బుధవారం ఇల్లెందులో ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రదర్శన జరిగింది. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, జడ్పీటీసీ సభ్యురాలు చంద్ర అరుణ. నాయకులు నాయిని రాజు, తుపాకుల నాగేశ్వరరావు, యాకుబ్‌షావళి, కొండపల్లి శ్రీనివాస్, సావిత్రి, కిరణ్, ప్రసాద్, బోసు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ఉద్యోగులకు లోన్ ఇవ్వాలి



ఈటల రాజేందర్‌కు వినతిపత్రమిస్తున్న నాయకులు

టేకులపల్లి: ఏజెన్సీలోని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి లోన్ ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో పీఆర్‌టీయూ నాయకులు బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌కు వినతిపత్రమిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా ఏజెన్సీలో ఉండటంతో ఇంటి స్థలం కొనుగోలుకు, నిర్మాణాలకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా నాయకుడు తేజావత్ రవీందర్, మండల అధ్యక్షుడు జి.మోతీలాల్, నాయకుడు మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.



వెండితెర



తెలుగు

అర్జున్ రెడ్డి : శ్రీ సీతారామ 70 ఎంఎం ఏ/సీ (ఇల్లెందు 90596 02828), 11.00, 2.00, 6.00, 9.00.

ఆనందోబ్రహ్మ : కళాంజలి 70 ఎంఎం ఏ/సీ (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00, 9.00.

జయ జానకి నాయక : లలిత్ కళామందిర్ 70 ఎంఎం (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00. 9.00.



చెంతనే గుంత.. చిన్నారులకు చింత

ఇల్లెందుఅర్బన్: మండలంలోని పాతపూసపల్లి గ్రామంలోగల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అతి సమీపంలో మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మాణం కోసం ఈ గుంత తీశారు. దీని చుట్టూ ఫెన్సింగ్ లేదు. చిన్నారులు ఏమాత్రం ఆదమరుపుగానో, అజాగ్రత్తగానో ఉంటే... జరగరానిది జరిగితే..?

చింతల్లంక



చింతల్లంక గ్రామం

టేకులపల్లి:

చింతల్లంక..! టేకులపల్లి మండలం సులానగర్ పంచాయతీలోగల ఈ గ్రామం.. పేరుకు తగ్గట్టుగానే.. అనేకానేక చింతల(సమస్యల)తో సతమతమవుతోంది. 80 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఈ గ్రామంలో 70 ఇళ్లు ఉన్నాయి. ఇక్కడి ఆదివాసీ జనాభా 200. ఈ గ్రామస్తులంతా కూలీనాలీ చేసుకుంటున్న నిరుపేదలు, కొద్దిపాటి వ్యవసాయం చేసుకుంటున్న బడుగు రైతులు.

ఇవీ సమస్యలు

- ఇక్కడ అంగన్‌వాడీ కేంద్రం ఉంది, టీచర్ లేరు. ఆయానే అన్నీ. అంగన్‌వాడీ భవనానికి ప్రహరీ లేదు.
- ప్రాథమిక పాఠశాలకు కూడా ప్రహరీ లేదు.
- మొత్తం ఏడు వీధుల్లో ఒక్క దానికి మాత్రమే సీసీ రోడ్డు ఉంది. మురుగు కాలువల్లేవు.
- మొత్తం ఐదు బోర్లలో మూడు పనిచేయడం లేదు. నీటికి ఇబ్బందిగా ఉంది.
- వర్షమొస్తే వీధులన్నీ బురదమయంగా మారుతున్నాయి. బ్లీచింగ్ పౌడర్ చల్లిన జాడే లేదు.
- 104 వైద్య సేవలు అందడం లేదు.
- వీధి లైట్లు అంతంత మాత్రంగా వెలుగుతున్నాయి.
- జంగ్ సిపాయి భూములనే ఎక్కువమంది సాగు చేస్తున్నారు. వీరికి పట్టాలు ఇవ్వలేదు.
- ఈదురు గాలులు, భారీ వర్షాలప్పుడు విద్యుత్ సరఫరా నిలిచిపోతే విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించడం లేదు.
- వ్యక్తిగత మరుగుదొడ్లు లేవు.
- చింతల్లంక నుంచి కొండంగులబోడు రహదారి, బ్రిడ్జి లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు.
- ఇవన్నీ పరిష్కారమయ్యేదెన్నడు..?

ఈ చింతలు తొలగేదెన్నడు..?!





బురదమయంగా మారిన రోడ్లు





పనిచేయని బోర్లు

రోడ్డెక్కిన కారేపల్లి



రోడ్డుపై బైఠాయింపు



అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే

ఇల్లెందుఅర్బన్:

ఇల్లెందు–కారేపల్లి మధ్యన సింగరేణి యాజమాన్యం నిర్మించిన మట్టి రోడ్డు ఇటీవలి వర్షాలతో బురదమయంగా మారింది. దీనిపై రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. ఈ మార్గంలో సీసీ రోడ్డు నిర్మించాలన్న డిమాండుతో కారేపల్లి మండల ప్రజలు బుధవారం ఇల్లెందు ఏరియా సింగరేణి బైపాస్ రోడ్డుపై గంటపాటు బైఠాయించారు. సింగరేణి ఇల్లెందు ఏరియా ఏజెంట్ వెంకటేశ్వర్లు, ఓసీ మేనేజర్ మల్లయ్య, ఎన్విరాన్‌మెంట్ అధికారి శ్రీనివాస్ కలిసి ఆందోళనకారుల వద్దకు వచ్చారు. రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపడతామని వారు నచ్చచెప్పేందుకు ప్రయత్నించారు. ఆందోళనకారులు వినలేదు. ఆందోళన ఉధృతమవుతున్న దశలో ఎమ్మెల్యే కోరం కనకయ్య వచ్చారు. ఆందోళనకారులకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్సా పట్టాభిరామారావుతో చర్చించారు. యాజమాన్యంతో చర్చించి, రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు శాంతించారు.

గుడుంబా విక్రేతలకు పునరావాస యూనిట్లు

ఇల్లెందు: గుడుంబా వ్యాపారం మానేసిన వారికి పునరావాసం ఒక్కోటి రెండులక్షల రూపాయల విలువైన మేకల యూనిట్లను ఇద్దరికి బుధవారం ఇక్కడ ఎక్సైజ్ సీఐ రాజశేఖర్‌రావు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 273 యూనిట్లల్లో రెండులక్షల రూపాయల చొప్పున కేటాయించినట్టు చెప్పారు. 92 యూనిట్లు ఎస్టీలకు, 112 యూనిట్లు ఎస్సీలకు, 61 యూనిట్లు బీసీలకు, ఎనిమిది యూనిట్లు మైనార్టీలకు కెటాయించినట్టు వివరించారు. ఇల్లెందు సర్కిల్ కార్యాలయం పరిధిలో 38మందికి పునరావాసం అందించామన్నారు. ఇల్లెందు, టేకులపల్లి, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో ఒక్కరికి అందిస్తున్నామన్నారు. ఈ యూనిట్లలో గొర్రెలు–మేకలు, కిరాణా షాపులు, లేడీస్ ఎంపోరియం, ఆటోలు, టాటా మ్యాజిక్‌లు, వ్యవసాయ పనిముట్లు, చికెన్ సెంటర్లు, ఫ్లోర్‌మిల్, కూరగాయల దుకాణాలు వంటివి ఉన్నాయన్నారు.

కార్యక్రమంలో ఎంపీడీఓ కనకదుర్గ, సుదిమళ్ల సర్పంచ్ చీమల నాగరత్నం, కార్యదర్శి షర్మిల, ఎస్‌ఐ రాజేందర్, కొముురారం వెటర్నరీ డాక్టర్ కార్తీక తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

ఇల్లెందురూరల్: సీపీఎస్ రద్దు చేయాలన్న డిమాండుతో మండల పరిషత్ ఉద్యోగులు కార్యాలయం ముందు బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేశారు. ఇదే డిమాండుతో 1వ తేదీన సామూహిక సెలవు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యాలయ సిబ్బంది ఖాజా, లలిత, రవళి, రమేష్, పంచాయతీ కార్యదర్శి షర్మిల, ఏపీఎం కె.దుర్గారావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ, పింఛన్ ఇవ్వాలి

టేకులపల్లి: అంగన్‌వాడీ మెయిన్, మినీ టీచర్లు, ఆయాలకు గ్రాట్యుటీ, పింఛన్, పీఎఫ్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఇక్కడ సమావేశంలో ఆయన మాటాడుతూ. అంగన్‌వాడీలకే ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. ఆరోగ్య లక్ష్మి బిల్లులు నేటికీ చెల్లించకపోవడం బాధాకరమన్నారు. ఇంటి అద్దెలు చెల్లించకపోవడంతోటీచర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వీటి పరిష్కారానికి సీఐటీయూ పోరాడుతుందన్నారు. మండల కార్యదర్శి కడుదుల వీరన్న, నాయకులు శకుంతల, పద్మ, ఇందిర, విజయ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

గెలుపునకు కృషి చేయాలి

ఇల్లెందుఅర్బన్: సింగరేణి ఇల్లెందు ఏరియా గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘాన్ని గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. బుధవారం సింగరేణి గెస్ట్‌హౌస్‌లో టీబీజీకెఎస్ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వర్గ విభేదాలకు దూరంగా ఉంటూ, యూనియన్‌ను గెలిపించే లక్ష్యంతో సమష్టిగా కృషి చేయాలని కోరారు. నాయకులు లింగాల జగన్నాథం, గడ్డం వెంకటేశ్వర్లు, సుదర్శన్ రంగనాథ్, పేరయ్య, సిలివేరి సత్యనారాయణ, ఆరుట్ల మాధవరెడ్డి పాల్గొన్నారు.